RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

## గౌరవెల్లి ప్రాజెక్ట్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష

**తెలంగాణ పత్రిక ప్రతినిధి**

అనేక చట్టపరమైన చిక్కులు వల్ల గౌరవెల్లి ప్రాజెక్టు ఆలస్యం అవుతోంది: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గౌరవెల్లి ప్రాజెక్ట్ అన్ని విధాలుగా పూర్తి చేయడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయడం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ తో నిరంతర సంప్రదింపులు జరుపుతున్నారు. సుప్రీం కోర్టులో ఎన్విరాన్ మెంట్ కేసు గెలుస్తామని నమ్మకం, విశ్వాసం ఉంది. భూసేకరణకు వెంటనే నిధులు విడుదల చేస్తాం

– మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :299 మంగళవారం ఫిబ్రవరి 24, 2026, పేజీలు -20 వెల :5/-

# రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు సిద్ధం కండి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఈ దేశంలోనే రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధానమంత్రిగా చేసే వరకు రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెండు రాష్ట్రాల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎంఅన్నారు. వికారాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో సోమవారం ఆయన మాట్లాడారు. కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలన్న అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారని తెలిపారు. - మిగతా2లో

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

## అంతర్జాతీయ పరిణామాలే కారణమన్న నిర్మలా సీతారామన్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దేశీయ మార్కెట్లో విలువైన లోహాల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. సోమవారం ట్రేడింగ్‌లో వెండి ధర ఏకంగా కిలోకు రూ.15,000 పైగా పెరగగా, బంగారం ధర 10 గ్రాములకు రూ.3,000 పైగా ఎగబాకింది. ఈ అసాధారణ పెరుగుదలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పెట్టుబడిదారులకు మరియు వినియోగదారులకు కీలక విషయాలు వెల్లడించారు - మిగతా2లో

# వైభవంగా సాగుతున్న యాదాద్రి బ్రహ్మోత్సవాలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్స వాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం యాదగిరీశుడిని 'గోవర్ధ నగిరిధారి' అలంకరణలో భక్తులు సేవించారు. - మిగతా2లో

# జాతరలో అమానుష ఘటన

## చర్యలు తీసుకోవాలని డిజిపికి ఫిర్యాదు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కుమ్మేరా జాతరలో అమానుష ఘటనపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డీజీపీకి ఫిర్యాదు చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలోకి వెళ్లి డీజీపీ శివధర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ అగ్రకులానికి చెందిన నాయకుడు రజక కులానికి చెందిన రెండు నెలల పసికందును తన్ని చంపిన వ్యక్తులపై కఠినమైన చర్యలు - మిగతా2లో

# జిల్లాలా జైలులో బాల్క సుమన్‌కు పరామర్శ




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్ సోమవారం పరామ ర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని, - మిగతా2లో

# నా పేరుతో ఎలాంటి సంస్థలు లేవు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తన పేరుతో ఎలాంటి సంస్థలు లేవని, అలా సంస్థలు స్థాపించి కార్యకలాపాలు నిర్వహించేందుకు ఎలాంటి అనుమతులు లేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. - మిగతా2లో

# దిగుమతుల పై సుంకాల విధింపు నిలిపివేత



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దిగుమతుల పై సుంకాల విధింపును మంగళవారం నుంచీ నిలిపి వేయనున్నామని అమెరికా కస్టమ్స్ శాఖ తాజాగా ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్థిక ఎమర్జెన్సీ పేరిట ట్రంప్ ప్రభుత్వం విధిస్తున్న సుంకాలు చెల్లవంటూ అమెరికా సుప్రీం కోర్టు ఇటీవల తీర్పునిచ్చిన నేపథ్యంలో - మిగతా2లో

# రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్

## మున్సిపల్ ఎన్నికలల్లో డ్రామా నడిపించారు

## డ్రామాలతో కాలం గడుపుతున్న సిఎం రేవంత్

## మండిపడ్డ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు మొత్తాన్ని ఒక డ్రామా నడిపించారని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మెతుకు ఆనంద్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క రోజూ మున్సిపాలిటీల అభివృద్ధి గురించి - మిగతా2లో

# కామారెడ్డిలో తగ్గని ఉద్రిక్తత

## ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డికి అస్వస్థత



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఓవైపు కామారెడ్డిలో ఉద్రిక్తత కొనసాగుతున్న వేళ,కామారెడ్డి ఎమ్మెల్యే కె.వెంకట రమణారెడ్డి సోమవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గత రెండు మూడు రోజులుగా కామారెడ్డి లో కొనసాగుతున్న రాజకీయ పరిణామాల ఒత్తిడి నేపథ్యంలో ఆయన జ్వరంతో - మిగతాు12లో

# గౌరవెల్లి ప్రాజెక్ట్‌కు లీగల్ సమస్యలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** అనేక కారణాలు, లీగల్ సమస్యల వల్ల గౌరవెల్లి ప్రాజెక్టు..ఆలస్యం అవుతుందని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, - మిగతా2లో

# తెలంగాణ టిజి ఎడ్‌సెట్ నోటిఫకేషన్ విడుదల

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలోని బీఈడీ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రతిష్టాత్మక టిజి ఎడ్‌సెట్-2026 నోటిఫికేషన్‌ను వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ అధికారులు విడుదల చేశారు. ఈ ఏడాది పరీక్ష నిర్వహణ బాధ్యతలను స్వీకరించిన కేయూ, దరఖాస్తుల ప్రక్రియ నుంచి ఫలితాల విడుదల వరకు పూర్తి షెడ్యూల్‌ను ఖరారు చేసింది. దీని ప్రకారం ఫిబ్రవరి 23వ - మిగతా2లో

## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

-మొదటిపేజీ తరువాయి

ఆర్బీఐ బోర్డు సమావేశం అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. బంగారం, వెండి ధరల పెరుగుదల వెనుక ఉన్న అంతర్జాతీయ పరిణామాలను వివరించారు.. కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు.. గతంలో కేవలం భారత్, చైనా డిమాండ్ వల్లే ధరలు పెరిగేవి. కానీ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నాయి. ఇదే ప్రస్తుత పెరుగుదలకు ప్రధాన కారణం అని వెల్లడించారు. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు మరియు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న కొత్త సుంకాల హెచ్చరికల వల్ల స్టాక్ మార్కెట్లు అస్థిరంగా ఉన్నాయి. దీంతో సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపుతున్నారని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. భారత్ తన బంగారం అవసరాల కోసం పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడుతోంది.. దేశీయంగా తగినంత వెలికితీత వనరులు లేకపోవడం కూడా ధరలపై ప్రభావం చూపుతోందని వెల్లడించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. తాజా ధరల వివారల్లోకి వెళ్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.3,724 పెరిగి.. రూ.1,60,600కి చేరింఇ.. ఇదే సమయంలో కిలో వెండి ధర రూ.15,931 పెరిగి రూ.2,68,875కు ఎగబాకింది.. అయితే, బంగారం, వెండి ధరల పెరుగుదలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఆర్బీఐ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. కొనుగోళ్లు ఇంకా పరిమితి దాటలేదు' అని పేర్కొన్నారు ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్..

## వైభవంగా సాగుతున్న యాదాద్రి బ్రహ్మోత్సవాలు

-మొదటిపేజీ తరువాయి

భక్తజన రక్షణెళి ధ్యేయంగా అవతారాలు దాల్చిన స్వామివారు ప్రకృతి బీభత్సం నుంచి కాపాడే భక్తజన బాంధవుడిగా శ్రీకృష్ణుడి లీలలను ప్రతిబింభించే అలంకరణలో దివ్య మనోహరంగా భక్తజనులకు దర్శనమిచ్చారు. తన చిటికెన వేలుతో గోవర్ధన పర్వతాన్ని ఎత్తిపట్టి గోపాలులను రక్షించిన మహిమలను అర్చకులు అలంకార విశిష్టతను భక్తులకు వివరించారు.భక్తుల గోవిందనామ స్మరణల మధ్య వైభవంగా ఊరేగించారు. ఉత్సవాలను ప్రధానార్చకులు కాందూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, అర్చక బృందం, వేదపడింతులు, రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారు సింహ వాహనం పై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నర్సింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో దోర్భల భాస్కరశర్మ, ఏఈవోలు, పర్యవేక్షకులు, ఉద్యోగ, సిబ్బంది, భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## జాతరలో అమానుష ఘటన

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అగ్రకులానికి చెందిన నాయకుడు రజక కులానికి చెందిన రెండు నెలల పసికందును తన్ని చంపిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి నిజాలు వెలికితీయాలని , బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిషోర్ గౌడ్, ఉపేందర్ చారి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ బాలరాజు యాదవ్, నేతలు స్వామి యాదవ్ ,రాజు తదితరులున్నారు.

## నా పేరుతో ఎలాంటి సంస్థలు లేవు: కెటిఆర్

-మొదటిపేజీ తరువాయి

కొంతమంది 'కేటీఆర్ సేవా సమితి', 'కేటీఆర్ సేన' లాంటి పేర్లతో సంస్థలను ఏర్పాటు చేసి కార్యకలాపాలు చేపడుతున్నట్లు తెలిసిన నేపథ్యంలో ఆయన పైవిధంగా స్పందించారు. 'నా పేరుతో ఎలాంటి సంస్థలకు అనుమతి లేదు. అలాంటి ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించబోం' అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎవరైనా సేవా దృక్పథంతో పనిచేయాలనుకుంటే కచ్చితంగా భారత రాష్ట్ర సమితి పరిధిలోనే పనిచేయాల్సి ఉంటుందని స్పష్టంచేశారు.

## తెలంగాణ టిజి ఎడ్‌సెట్ నోటిఫకేషన్ విడుదల

-మొదటిపేజీ తరువాయి

దీని ప్రకారం ఫిబ్రవరి 23వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుండగా, అభ్యర్థులు ఏప్రిల్ 15వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుము చెల్లించకుండా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. గడువు ముగిసిన తర్వాత కూడా అభ్యర్థుల సౌకర్యార్థం అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకునే వెసులుబాటును అధికారులు కల్పించారు. రూ. 250 ఫైన్‌తో ఏప్రిల్ 23 వరకు, రూ. 500 ఫైన్‌తో ఏప్రిల్ 27 వరకు, రూ.1000 అపరాధ రుసుముతో ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తులను అనుమతించనున్నారు. ఇక పరీక్షా నిర్వహణ విషయానికి వస్తే, మే 12వ తేదీన తెలంగాణ వ్యాప్తంగా టీజీ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. అభ్యర్థుల సంఖ్యను బట్టి ఉదయం , సాయంత్రం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరుగుతాయి. పరీక్ష పూర్తయిన మూడు రోజుల్లోనే అంటే మే 15న అధికారులు ప్రాథమిక కీని విడుదల చేస్తారు. దీని పై అభ్యంతరాలు ఉంటే స్వీకరించిన అనంతరం, మే 30వ తేదీన తుది ఫలితాలను వెల్లడించనున్నారు. బీఈడీ కోర్సుల్లో చేరాలనుకునే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించాలని యూనివర్సిటీ వర్గాలు వెల్లడించాయి.

## గౌరవెల్లి ప్రాజెక్ట్‌కు లీగల్ సమస్యలు

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ ప్రాజెక్టు కాలువల భూసేకరణ పూర్తి చేసి పనులు వేగవంతం చేసేలా సమీక్షా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్టు కోసం తమ మీద ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ మూడు జిల్లాల కలెక్టర్‌లు, రాష్ట్ర అడ్వకేట్ జనరల్, ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించామని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టులో లీగల్ ఇబ్బందులు ఎలా క్లియర్ చేయాలో చర్చించామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు భూసేకరణ, పనుల వేగవంతంపై ఎలా ముందుకు వెళ్లాలో చర్చించామన్నారు. భూసేకరణ విషయంలో హామీ ఇచ్చామని తెలిపారు. సంబంధిత నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చామని అన్నారు. ఈ మేరకు బుధవారం నాడు సుప్రీంకోర్టులో ఈ ప్రాజెక్టు కేసు విచారణ ఉందని ప్రస్తావించారు. సర్వోన్నత న్యాయస్థానంలో ఎన్వీరాన్‌మెంట్ కేసు గెలుస్తామనే విశ్వాసం తమకుందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును అన్ని విధాలుగా పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టు నీళ్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి రావడానికి కావల్సిన పెండింగ్ పనులు పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారులు, ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు సిద్ధం కండి

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే రాహుల్ గాంధీ నేరుగా యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో చర్చించి పోరాట విధానాన్ని ఖరారు చేశారని తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఎవరిని కూడా యూనివర్సిటీలోకి రానివ్వలేదు అంటరానితనం సమస్యను సమస్యగా చూడాలి తప్ప రాజకీయ జోక్యం ఉండకూడదన్నది ఆయన ఆలోచన అని వివరించారు. ఆయన ఆలోచన మేరకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో రోహిత్ వేముల చట్టం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం రాగానే వనరులు సంపద సమానంగా పంచుతామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రకటించారు ఆయన ప్రకటించినట్టుగా అధికారంలోకి రాగానే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం ఎక్కడా జరగని కుల గణనను ప్రజా ప్రభుత్వం 50 రోజుల్లో పూర్తి చేసి శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందాలని వివరించారు.దేశానికి స్వాతంత్రం సాధించడంతోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించేందుకు అనేక విప్లవాత్మక చట్టాలు చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని తెలిపారు. స్వాతంత్రం ముందు నుంచి దేశంలోని రుగ్మతల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా చేసేందుకు బీజేపీ కాంగ్రెస్ ముక్తభారత్ చేస్తాం, రాజ్యాంగాన్ని మారుస్తాం అంటుంది అన్నారు. ఈ సమాజం సామాజికంగా, ఆర్థికంగా విభజన జరిగి ఇలాగే ఉండాలని కొన్ని రాజకీయ పార్టీలు కోరుకుంటు న్నాయని తెలిపారు.కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవం,తాను కుల వివక్షణ ఎదుర్కొన్నానని వివరించారు. ఈ సమాజంలో కుల వివక్ష ఉంటుంది అన్న వాస్తవాన్ని మదిలో పెట్టుకుని బలమైన సంకల్పంతో అనుకున్న లక్ష్య సాధనకు ముందుకు పోతున్న క్రమం లో వివక్ష ఎదురైన అది మన లక్ష్యాలను దెబ్బతీయలేదని వివరించారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఒక రాజకీయ పార్టీగా మాత్రమే కాదు దేశంలో అంటరానితనం, బాల్య వివాహం, వితంతు వివాహం వంటి అనేక రుగ్మతలపై దశాబ్దాలుగా ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు. దేశ స్వాతంత్ర సంగ్రామం ఒకవైపు, సామాజిక అంశాలపై ఆందోళనలో మరోవైపు ఈ దేశంలో రెండు అంశాలను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమాంతరంగా ముందుకు తీసుకువెళ్లిందని వివరించారు. కాకినాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో అంటరానితనం పూర్తిగా నిర్మూలి ంచాలని, దేవాలయాల్లో అందరికీ ప్రవేశం కల్పించాలని ÷ఐ మాధవన్ తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేరళలో వైకాం సత్యాగ్రహ, మహారాష్ట్రలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో చౌదర్ సత్యాగ్రహం వంటి కార్యక్రమాలను అఖిలభారత కాంగ్రెస్ కమిటీ చేపట్టింది అన్నారు. గాంధీజీ ఆధ్వర్యంలో హరిజనోద్ధరణ పేరిట పెద్ద యాత్ర చేపట్టారని దళితుల దేవాలయల ప్రవేశం, దళిత వాడల్లో పారిశుద్ధ్యం వంటి కార్యక్రమాలు ఈ దేశంలో అంటరానితనాన్ని తొలగిస్తారని గాంధీ ఓ నమ్మకాన్ని ఏర్పరిచారని తెలిపారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రధాని నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో దేశంలో అంటరాని తనం నిర్మూలనకు 1049లో ఆర్టికల్ 17 ద్వారా అవకాశం కల్పించారని తెలిపారు.

# జిల్లాలా జైలులో బాల్క సుమన్‌కు పరామర్శ

-మొదటిపేజీ తరువాయి

అనంతరం జైలు బయట వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు 14 మంది గెలిచినా మంత్రి వివేక్ అధికార దౌర్జన్యంతో ఎన్నికలను నిలిపివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడి చేసి బీఆర్ఎస్ నాయకులపైనే కేసులు నమోదు చేశారని దుయ్యబట్టారు. సుమన్ పై ఉన్న పాత కేసులు తోడి బెయిల్ రాకుండా ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. దౌర్జన్యంగా క్యాతనపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని మంత్రి వివేక్ ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. అధికార పార్టీ దౌర్జన్యాలను అడ్డుకుంటామని అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఏనాడు ఇలాంటి చర్యలకు పాల్పడలేదని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ దురాగతాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. జైలులో అధికారులు సుమన్‌ను మానసిక శోభకు గురి చేస్తున్నారని, దోమలు బాగా ఉన్న పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి తెలిపారు. కొంత అనారోగ్యానికి గురైన వైద్యం అందించడం లేదని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఇదిలావుంటే రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బెయిల్ పిటిషన్ పై వాదనలను కోర్టు నేటికి వాయిదా వేసింది. జిల్లా జైలులో ఉన్న బాల్కసుమన్‌కు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణకు రాగా కోర్టు పరిశీలించింది.కౌంటర్ పిటిషన్ పై గడువు కావాలని పోలీసులు కోరగా బెయిలు పిటిషన్ పై వాదనలను రేపటికి వాయిదా వేసింది. జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో విజయం సాధించగా చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ అడ్డంకులు సృష్టించింది. పోలీసులను, ప్రభుత్వాన్ని నిలదీసిన బాల్కసుమన్‌పై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించింది . గత వారం రోజులకు పైగా సుమన్ మంచిర్యాల జిల్లా జైలులో ఉన్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు బంద్ నిర్వహించాయి .

# దిగుమతుల పై సుంకాల విధింపు నిలిపివేత

-మొదటిపేజీ తరువాయి

ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనమిక్ పవర్స్ చట్టం కింద సుంకాల వసూళ్లను నిలిపివేస్తున్నట్టు తెలిపింది. అమెరికా కాలమానం ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి 12.01 నుంచి ఇది అమల్లోకి వస్తుందని పేర్కొంది.సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన మూడు రోజులకు కస్టమ్స్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. వెంటనే సుంకాల వసూలును ఎందుకు నిలిపివేయలేదో చెప్పలేదు. ఇప్పటివరకూ వసూలు చేసిన సుంకాల డబ్బును రీఫండ్ చేయడంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై కొత్తగా 10 శాతం కనీస సుంకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దాన్ని 15 శాతానికి పెంచారు. ఐఈఈపీఏ చట్టానికి బదులు వాణిజ్య చట్టం-1974లోని సెక్షన్ 122 కింద సర్‌చార్జ్ పేరిట ఈ సుంకాలకు తెరతీశారు. అయితే, అమెరికా చట్టసభల అనుమతి లేనిదే వీటిని కూడా 150 రోజులకు మించి పొడిగించే అవకాశం లేదు. ఇక జాతీయ భద్రత పేరిట స్టీల్, అల్యూమినియం, సెమీకండక్టర్స్, ఆటో రంగాలపై గతంలో విధించిన సుంకాలనూ ట్రంప్ కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన సుంకాలు విధించేందుకు మార్గాలను అన్వేషించాలని వాణిజ్య విభాగానికి ఆయన సూచించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇకపోతే సుంకాల విధింపు చెల్లదంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వానికి కొత్త చిక్కులు మొదలయ్యాయి. సుంకాల వల్ల ఇప్పటివరకూ అధిక ధరలు చెల్లించిన అమెరికన్ కస్టమర్లు తమకు రీఫండ్స్ కావాలని పట్టుబడుతున్నారు. ఈ జాబితాలో ట్రంప్ రాజకీయ ప్రత్యర్థులతో పాటు కార్పొరేట్ కంపెనీలు కూడా ఉన్నాయి. అయితే, ఈ పక్రియ అంత సులభం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు.తాను విధించిన సుంకాల భారం విదేశీ ఎగుమతిదారులపై తప్ప సామాన్య అమెరికన్లు, అమెరికా దిగుమతి దారులపై లేదని ట్రంప్ ఇప్పటివరకూ చెబుతూ వచ్చారు. అయితే, ఆయన రాజకీయ ప్రత్యర్థులు మాత్రం ఈ వాదనతో మొదటి నుంచీ విభేదిస్తున్నారు. అధిక సుంకాల భారాన్ని సామాన్య అమెరికన్లే భరించాల్సి వచ్చిందని మండిపడేవారు. ఇక సుప్రీం తీర్పు తరువాత ఇల్లినాయ్ రాష్ట్ర గవర్నర్ సుంకాల రీఫండ్స్ కోరుతూ ట్రంప్‌నకు బిల్లులు పంపించారు. సుంకాల కారణంగా తమ రాష్ట్రం 9 బిలియన్ డాలర్లు అధికంగా చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. తమ రాష్ట్రంలోని ఒక్కో కుటుంబంపై సగటున 1,700 డాలర్ల అదనపు భారం పడిందని అన్నారు. ఇక కార్పొరేట్ కంపెనీలు కూడా రీఫండ్స్‌కు సిద్ధమవుతున్నాయి. కాస్ట్‌కో, రెవ్లాన్ వంటి పలు సంస్థలు ఇప్పటికే కేసులు దాఖలు చేశాయి. ఇప్పటివరకూ ట్రంప్ ప్రభుత్వం సుంకాల పేరిట 133 బిలియన్‌ల నుంచి 175 బిలియన్ డాలర్ల మేర వసూలు చేసి ఉంటుందని అమెరికా వర్గాలు భావిస్తున్నాయి. సుంకాల డబ్బులో ఎంతో కొంత తిరిగిస్తామని ట్రంప్ వర్గం ఇప్పటికే పలుమార్లు తెలిపింది. అయితే, ఇది అంత ఆషామాషీ వ్యవహారం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు. సామాన్య ప్రజలకు నేరుగా రీఫండ్స్ అందే అవకాశాలు తక్కువని ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ కూడా పేర్కొన్నారు. రీఫండ్స్‌లో అధికభాగం దిగుమతిదారులు, అమెరికన్ కంపెనీలకే వెళుతుందని చెబుతున్నారు. విదేశీ ఉత్పత్తుల దిగుమతి సమయంలో వీరే కస్టమ్స్ శాఖకు నేరుగా సుంకాల రూపంలో అధిక ధరలను చెల్లించారని వివరిస్తున్నారు. రీఫండ్స్ పక్రియ కూడా సంక్లిష్టంగా ఉంటుందని ఇప్పటికే జస్టిస్ ఏమీ కోనీ బేరెట్, జస్టిస్ బ్రెట్ కేవనా హెచ్చరించారు. ఈ విషయంలో కోర్టు కేసులు కొలిక్కి వచ్చేసరికి రెండు నుంచి నాలుగేళ్ల సమయం పడుతుందని ట్రంప్ కూడా ఇటీవల ఓ సందర్భంలో స్వయంగా అంగీకరించారు. వేల కొద్ది దిగుమతిదారుల రిఫండ్స్ అభ్యర్థనలను పరిశీలించడం కస్టమ్స్ శాఖకూ భారంగా మారుతుందని అంటున్నారు. ఇక అంతర్జాతీయ స్థాయిలో కూడా ట్రంప్ సర్కారు పలు కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాణిజ్య నిపుణులు చెబుతున్నారు. న్యూయార్క్ ఫెడ్, జేపీ మోర్గన్, కీల్ ఇన్‌స్టిట్యూట్ అంచనా ప్రకారం, కస్టమ్స్ శాఖ వసూలు చేసిన సుంకాల్లో 90 నుంచి 96 శాతం అమెరికన్ల జేబుల్లోంచే వెళ్లాయి. భారత్, చైనా, మెక్సికో లాంటి దేశాలు తమ ఉత్పత్తుల ధరల తగ్గింపు రూపంలో 4-10 శాతం మాత్రమే సుంకాల భారాన్ని భరించాయి.

# రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్

-మొదటిపేజీ తరువాయి

ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్న వ్యక్తిగా, ఒక డాక్టర్‌గా, రాజ్యాంగాన్ని నమ్ముకున్న వ్యక్తిగా అన్ని వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్నానని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ముందు మా నాయకుడు హరీశ్‌రావు సిట్ పేరుతో నోటీసులు ఇచ్చి మొదటి డ్రామాకు తెరలేపారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమైనా ఉందా అంటే మన్ను లేదు మశానం లేదని అన్నారు. దావోస్ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విహార యాత్రకు చేశాడని.. మొత్తం 12 రోజుల పాటు వెళ్లిన ముఖ్యమంత్రి , దావోసు నుండి తెలంగాణకు వచ్చిన పెట్టుబడులు గురించి చెప్పలేదని పేర్కొన్నారు. పెట్టుబడులపై మంత్రి శ్రీధర్ బాబు అయినా మాట్లాడతాడని అనుకుంటే ఆయన కూడా మాట్లాడలేదని చెప్పారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనను విహార యాత్ర అంటున్నామని విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా తెలంగాణ జాతిపిత అయిన కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులిచ్చి రెండో డ్రామాకు తెరలేపారని సంజయ్ మండిపడ్డారు. ప్రజల దృష్టి మరల్చడంలో రేవంత్ రెడ్డి ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉన్నప్పుడు మున్సిపాలిటీల్లో సభలు నిర్వహిస్తాడని.. మున్సిపల్ ఎన్నికలు ఉన్నప్పుడు గ్రామ పంచాయతీలో సభలు నిర్వహిస్తాడని చెప్పారు. ఏదో ఒక రకంగా ప్రజలను రేవంత్ రెడ్డి మభ్య పెడుతున్నాడని మండిపడ్డారు. ఇతర పార్టీలతో అంటకాగేది రేవంత్ రెడ్డి అని.. కానీ బీఆర్ఎస్‌కు బీజేపీకి లింక్ పెడుతున్నారని విమర్శించారు. వీణా వాణి గురించి నీచంగా మాట్లాడిన వ్యక్తి రేవంత్ రెడ్డి అంటూ ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రానికి ముమ్మాటికి జాతిపిత కేసీఆరే అని స్పష్టం చేశారు. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని.. తగిన సమయంలో రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమని సంజయ్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసే వరకు కేసీఆర్‌ను తిట్టడం తప్పా, అభివృద్ధి గురించి మాట్లాడడం లేదని తెలిపారు. తప్పులు చేస్తే చెప్పండి అని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, ప్రతిరోజు తప్పులు చేస్తూనే ఉన్నాడని పేర్కొన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి సమస్యలపై మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ బ్జడెట్ సమావేశాల్లో నిజాయితీగా ప్రజల సమస్యల పై చర్చ చేయాలన్నారు. ఈ బ్జడెట్ లో మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు ఇస్తామని చెప్పిన హామీలకు నిధులు కేటాయించకపోతే వారందరూ కలిసి కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ బ్జడెట్ సమావేశాల్లో రేవంత్ రెడ్డికి ఫేవరేట్ స్జబెక్ట్ అయిన రియల్ ఎస్టేట్ గురించి మాట్లాడుదామని తెలిపారు. సమావేశాలకు వచ్చే ముందు దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలుసుంటే బావుంటుందని రేవంత్ రెడ్డిపై సెటైర్లు వేశారు. ఎట్టకేలకు దేవాదుల ప్రాజెక్టు దగ్గరకు వెళ్లినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు శ్రీరామ రక్ష అని రేవంత్ రెడ్డికి తెలుసు అని సంజయ్ అన్నారు. అందుకే కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ చేయాల్సిందేనని తెలిపారు. బ్జడెట్ సమావేశాల్లో మాకు మైక్ ఇవ్వమని చెప్పండి, జలాల పై చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజిని లాంటి వాడు, ఆయన చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని విమర్శించారు. ఈసారి అయిన అసెంబ్లీనీ గౌరవించి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి మాట్లాడే అవకాశం ఇవ్వాలని సూచించారు. పార్టీ మారారని ఆసిఫాబాద్ మున్సిపల్ కౌన్సిలర్‌పై అనర్హత వేటు వేశారని సంజయ్ తెలిపారు. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినా స్పీకర్ వారిపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు.జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

సంగారెడ్డి ఫిబ్రవరి 23(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

జిల్లాలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్‌లో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పరీక్షల నిర్వహణపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 14 నుండి ఏప్రిల్ 15 వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 24,657 మంది విద్యార్థులు ఎస్సెస్సీ పరీక్షలకు హాజరుకానున్నారని, వీరి కోసం 123 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు నిర్ణీత సమయానికి ముందుగానే చేరుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేసి, తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని స్పష్టం చేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, పరిశుభ్రమైన వాతావరణం, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స సదుపాయం తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ప్రతి కేంద్రంలో ఫుల్ టైమ్ స్కావెంజర్‌ను నియమించి మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపాలని ఆర్టీసీ అధికారులకు



సూచించారు. ఎంఈఓలు పరీక్షా కేంద్రాలను ముందస్తుగా తనిఖీ చేసి అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలన్నారు. ప్రశ్నాపత్రాలు, ఆన్సర్ షీట్లను కట్టుదిట్టమైన భద్రత మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లను అనుమతించరాదని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ పరీక్షలను అత్యంత బాధ్యతతో నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవిందు రామ్, డీఎంఅండ్‌హెచ్‌ఓ డా. వసంత్ రావు, పోలీస్, ఆర్‌టీసీ, పోస్టల్, విద్యుత్, ట్రాన్స్‌పోర్ట్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు ఇచ్చిన ఈ విజయం విశ్వాసానికి ప్రతీక

- గెలుపొందిన పద్మశాలి కౌన్సిలర్లకు ఘన సన్మానం
- పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్ (జి ఆర్)

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 23, (తెలంగాణ పత్రిక ):

పద్మశాలి సేవా సంఘం ప్రజలు ఇచ్చిన ఈ విజయం విశ్వాసానికి ప్రతీక అని అధ్యక్షులు భోగ గంగాధర్ (జి ఆర్ ) పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన జగిత్యాల పద్మశాలి కౌన్సిలర్లను పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ గుడి ప్రాంగణంలో పద్మశాలి సేవ సంఘం కార్యవర్గం ఘనంగా సన్మానించారు. పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ.. గెలిచిన ప్రతి వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం కావాలని సూచించారు. ముఖ్యంగా వీధి దీపాలు, రోడ్ల మెరుగుదల, పరిశుభ్రత నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలంలో చేరేలా కృషి చేయాలని కోరారు. ప్రజలు సమస్యతో వచ్చేటప్పుడు వెంటనే స్పందించి వార్డు అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు.పదవి గెలవడం మొదటి అడుగు మాత్రమేనని, సేవాభావంతో పని చేస్తేనే ప్రజల్లో శాశ్వత నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు. మంచి పనితీరుతో ప్రజల ఆదరణను పొందుతూ, భవిష్యత్తులో పద్మశాలి కౌన్సిలర్లు మరింత ఉన్నత స్థానాలకు



ఎదగాలని ఆకాంక్షించారు.మార్కండేయ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, మాజీ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, సత్సంగ్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అఖిలపక్ష కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఐజకు ఫైర్ స్టేషన్ మంజూరు కొరకు జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేత

- కలెక్టర్ గారు సానుకూల స్పందన

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)23/02/26

జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో నిన్న జరిగిన అగ్ని ప్రమాదం 5 కోట్ల రూపాయలు కంటే ఎక్కువ నష్టానికి దారితీసింది. అయితే ఇలాంటి సంఘటనలు ఐజ మండలం మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో చాలా అగ్ని ప్రమాదాలు జరిగాయి. కానీ ఆస్తి నష్టం జరగకుండా కాపాడలేకపోయాం. దీనికి కారణం ఐజ పట్టణంలో ఫైర్ స్టేషన్ లేకపోవడమే. ఈ ఫైర్ స్టేషన్ కోరిక లేక డిమాండ్ ఇప్పటిది కాదు కొన్ని సంవత్సరంల దగ్గర నుంచి ఐజ మండలంలోని ప్రజా సంఘాలు, అఖిలపక్ష కమిటీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కుల సంఘాలు ఆవేదనతో కూడిన అభ్యర్థనలు ముఖాముఖి, వ్రాతపూర్వకంగా చాలా సార్లు కలెక్టర్ గారికి స్థానిక పాలకులకు తెలిపారు. ఐజ మండలం గద్వాల తాలూకాలో ఉన్నప్పటి నుండి ఐజ మండలము అలంపూర్ నియోజకవర్గంలో కలిసి ఎస్సి నియోజకవర్గం అయిన దగ్గర నుండి కూడా ప్రజలు ఈ డిమాండ్ ని కోరుతూనే ఉన్నారు. ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఎన్నికలలో నిలబడిన అభ్యర్థులు తప్పకుండా ఫైర్ స్టేషన్ మంజూరు చేస్తామని చెప్పి ప్రజల



ఓట్లు వేయించుకున్నారే తప్ప నేటి వరకు వాటిని అమలుపరిచే విషయంలో వెనుకబాటు ఉందని మేము ఆవేదన పడుతున్నాం. ఐజ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఉండడం వల్ల ఐజ మండలమే కాక చుట్టూ ఉన్న మండలాలు మల్దకల్, గట్టు, వడ్డేపల్లి, రాజోలి మండలాలకు అనువుగా ఉంటుందని అధికారులు గుర్తించాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రజా సంఘ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, అఖిలపక్ష కమిటీ నాయకులు వివిధ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి





- ప్రజావాణికి 51 ఫిర్యాదులు.
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం, ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 51 దరఖాస్తులు రాగా వాటిలో భూ సమస్యలు 15, ఇందిరమ్మ ఇళ్లు 07, ఉపాధి కల్పనకు 06, పెన్షన్ 07, ఇతర శాఖలకు సంబంధించినవి 16 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను స్వయంగా కలెక్టర్ తో విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, ఆర్డీఓ వెంకటేష్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా శిబిరం ధ్వంసం



ఇల్లంతకుంట, ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలోని 11/6 కాలువ అసంపూర్తి పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ గత 14 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు.అర్ధరాత్రి సమయంలో శిబిరం వద్దకు చేరుకున్న కొందరు వ్యక్తులు టెంట్‌ను కూల్చివేసి, అక్కడి సామగ్రిని చెల్లాచెదురుగా విసిరేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శాంతియుతంగా సాగుతున్న ప్రజా పోరాటాన్ని అడ్డుకునే ఉద్దేశంతోనే ఈ చర్యకు పాల్పడినట్లు వారు ఆరోపించారు. మూడు రోజుల క్రితం కూడా ఇదే విధంగా టెంట్‌కు సంబంధించిన రెండు కట్టలు పడగొట్టిన ఘటన చోటుచేసుకుందని, అప్పట్లో పరిమిత నష్టం జరిగినప్పటికీ ఈసారి పూర్తిగా శిబిరాన్ని నేలమట్టం చేసినట్లు తెలిపారు.ఈ ఘటనపై పోలీసు శాఖ అధికారులు దర్యాప్తు జరిపి, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని దీక్షాదారులు, గ్రామస్థులు డిమాండ్ చేశారు.

## పత్తి కొనుగోళ్ల గడువును ఈనెల 27 పెంచడం జరిగింది

- కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , ఫిబ్రవరి 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో పత్తి సాగు చేసిన రైతుల సౌకర్యార్థం, సీసీఐ ద్వారా నిర్వహిస్తున్న పత్తి కొనుగోలు ప్రక్రియకు గడువు పొడిగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. రైతులు తమ పత్తిని ఈ నెల ఫిబ్రవరి 27లోపు సమీప కొనుగోలు కేంద్రాలలో విక్రయించవలసిందిగా కోరడమైనది. ఈ గడువు తర్వాత పత్తి కొనుగోళ్లకు మరే విధమైన పొడిగింపు ఉండదని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ పత్తిని నిర్ణీత గడువు లోపు విక్రయించగలరని కలెక్టర్ తెలిపారు.

## నిజం తేల్చేందుకు సిద్ధం అక్రమాలను వదిలే ప్రసక్తే లేదు!

- కాంగ్రెస్ విద్యార్థి విభాగం నాయకులు




కామారెడ్డి ,ఫిబ్రవరి 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి డిగ్రీ కాలేజ్ భూముల ఇష్యూపై ఎమ్మెల్యే సవాల్‌ను స్వీకరించిన కాంగ్రెస్ విద్యార్థి విభాగం. ఈరోజు ఉదయం కలెక్టరేట్‌కు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. శాంతిభద్రతల దృష్ట్యా డీఎస్పీ ఆఫీసుకు రావాలని పోలీసులు కోరడంతో ప్రస్తుతం నాయకులందరూ డీఎస్పీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. పోలీసుల పర్యవేక్షణలో చర్చకు వెళ్లేందుకు మేము సిద్ధం. భూకబ్జాల వెనుక ఉన్న వాస్తవాలు బయటపడాల్సిందే! నని వారు అన్నారు.

## బోధన్ మున్సిల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి కీ. సన్మానం చేసిన రాష్ట్ర కమ్యూనిటీ స్టేట్ చైర్మన్ శివ సాయి పటేల్..

తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం. ఫిబ్రవరి.. 23.



నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ పద్మశరత్ రెడ్డికి కమ్యూనిటీ రాష్ట్ర స్టేట్ చైర్మన్ శివ సాయి పటేల్ బోధన్ మున్సిపల్ చైర్మన్ పద్మజా శరత్ రెడ్డి నివాసంలో ఆయనను కలిసి ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు కమ్యూనిటీ స్టేట్ చైర్మన్ శివ సాయి పటేల్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ మిచ్చి శాలువాతో సన్మానం చేశారు.

తెలంగాణ పత్రిక



## సర్పంచ్ టు ప్రభుత్వ మీసేవ

- పల్లె సమగ్ర సేవ కేంద్రం



చర్ల 23ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక.

చర్ల సత్యనారాయణపురం గ్రామం సర్పంచ్ గా పోటీ చేసిన చిక్కాల గౌతమి ప్రభుత్వ మీసేవ విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ ప్రయోజనాలు లబ్ధి పొందుతూ రాజీనామా చేయకుండా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్ గెలిచినా కూడా ప్రభుత్వ మీసేవ దగ్గర విధులు నిర్వహిస్తున్నారని ఇది పంచాయతీరాజ్ చట్టానికి వ్యతిరేకమని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం నరేష్ అన్నారు అనంతరం ఎండిఓ ఈదయ్య కు వినతిపత్రం అందజెశారు అధికార బలం తోనే పంచాయతీ రాజ్ రూల్స్ కు విరుద్ధంగా నిర్వహిస్తూ అది కారుల లెక్కచేయకుండాతప్పుదోవ పట్టించి మీసేవ మరియు సర్పంచ్ గా రెండు కూడా నాకే కావాలనే ఆకాంక్ష తో నిర్వహిస్తున్నారని దీని పై జిల్లా కలెక్టర్ పంచాయతీరాజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకుని తక్షణమే సర్పంచ్ విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

## పల్లె నుండి పట్నం వరకు ఎక్స్ప్రెస్ బస్ సౌకర్యం ఏర్పాట్లు



భిక్కనూరు ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామం నుండి సికింద్రాబాద్ వరకు ఎక్స్ప్రెస్ బస్సు సౌకర్యం సోమవారం ఉదయం 6 గంటలకు గ్రామ సర్పంచ్ కోడూరి సాయగౌడ్ గ్రామస్తులతో కలసి ప్రారంభించారు,ఈ సందర్భంగా బస్సు డ్రైవర్,కండక్టర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు,సర్పంచ్ మాట్లాడుతూ పల్లె నుండి పట్నం వరకు ప్రజల సౌకర్యం కోసం ఎక్స్ప్రెస్ బస్ సౌకర్యం కల్పించిన కామారెడ్డి డిఎం గారికి గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఈ బస్సు ప్రతిరోజు ఉదయం 6;10 నిలకు పెద్దమల్లారెడ్డి నుండి బయలుదేరి రామాయంపేట మీదుగా సికింద్రాబాద్ కు ఉదయం 8; 30 నిలకు చేరును ఈ సౌకర్యం వలన వ్యాపారులకు, ఉద్యోగస్తులకు వెళ్లేవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు,ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పట్లూరి చైతన్య కొండల్ రెడ్డి,వార్డు సభ్యులు ఎల్లమ్మ రాజ, అనిల్,నర్సింలు,పిల్లి బాబు, రామస్వామి,కంతి నర్సింలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూంలలో మౌలిక సదుపాయాల కోసం కలెక్టర్ కి వినతి పత్రం

- వినతి పత్రం అందజేసిన హనుమండ్ల జయశ్రీ.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 23



డబుల్ బెడ్రూం ఇళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ కు వినతి పత్రం అందించిన హనుమండ్ల జయశ్రీ. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల పట్టణం నుండి నూక పెల్లికి ఐదు కిలోమీటర్ల దూరం ఉండడం వల్ల కాలనీలో నివసించే వారికి రవాణా సౌకర్యం ఇబ్బందిగా ఉందని, జగిత్యాల నుండి నూకపల్లి అర్బన్ కాలనీకి బస్సు సౌకర్యం కల్పించాలని,కాలనీలో కనీస సదుపాయాలైన రోడ్లు, వీధి దీపాలు, పాఠశాల, పోలీస్ స్టేషన్, డ్రైనేజీ మొదలగు సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.సాయంత్రం సమయంలో దొంగల బెడద అధికంగా ఉన్నందువల్ల పోలీస్ వారిని గస్తీ తిరిగేలా చూడాలని, రాబోయేది వేసవికాలం కావున నీటి కొరత లేకుండా తాగునీటి సౌకర్యం కల్పించాలని కాలనీవాసుల తరపున జయశ్రీ కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.

## బాల్క సుమన్ ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23



అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జైల్లో ఇటీవల అరెస్ట్ అయిన బి ఆర్ఎస్ పార్టీ మాజీ శాసన సభ్యులు బాల్క సుమన్ ని పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్ , మాజీ శాసన సభ్యులు కోరుకుంటి చందర్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి , జగిత్యాల జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్ కథలాపూర్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్ రావు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

# డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయం ముందు ధర్నా

- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో...

కోటగిరి తెలంగాణ పత్రిక పిబ్రవరి 23.




ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిజామాబాద్ నగరంలోని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏ ఎల్ ఓ నవీన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నా సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దుబాస్ రాములు లో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు తమ కష్టార్జితం ద్వారా భవన నిర్మాణాలు జరుపుతున్న భవనాల నుండి ఒక శాతం లేబర్ సెస్ రూపంలో కోట్లాది రూపాయలు జమ చేసుకుంటే, ఆ డబ్బులను కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాల్సింది పోయి ప్రభుత్వం ఆజమాయిషి చెలాయిస్తూ ప్రైవేటు కంపెనీలకు అప్పనంగా దోచిపెడుతుందని ఈ విధానాన్ని మానుకోవాలని హితవు పలికారు. కార్మికుల సహజ మరణానికి 5 లక్షల రూపాయలు పెంచాలని డెలివరీకి లక్ష రూపాయలు పెంచాలని, వివాహానికి లక్ష రూపాయలు పెంచాలని వారు డిమాండ్ చేశారు, ప్రమాదం జరిగినప్పుడు 12 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మికులలో 99% నిరక్షరాస్యులు ఉన్నందున ఎవరైనా రెన్యువల్ తేదీని మరిచిపోతే ఎన్ని రోజులైనా ఎటువంటి నిబంధనలు లేకుండా వారి లేబర్ కార్డును యధాతథంగా రెన్యువల్ చేయాలని, పెండింగ్ లో ఉన్న క్లైమ్లను ఎలాంటి షరతులు లేకుండా వెంటనే క్లియర్ చేయాలని వారు డిమాండ్ చేశారు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న లేబర్ కార్డులకు వెంటనే అప్రూవల్ ఇవ్వాలి. రెన్యువల్ అప్డేట్ వెంటనే చేయాలి. పెండింగ్లో ఉన్న డెలివరీ మ్యారేజ్ డెత్ సంబంధిత క్లెయిమ్లను వెంటనే క్లియర్ చేయగలరు, చిన్న చిన్న కారణాలతో సంబంధిత క్లెయిమ్ లను సెండ్ బ్యాక్ చేయడం వలన కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. అలాగే లేబర్ సెస్సు 2 శాతానికి పెంచాలి. కార్మిక శాఖలో బిఓసికి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి . సంక్షేమ బోర్డును కార్మిక సంఘాల సభ్యులతో పాలక మండలి ఏర్పాటు చేయలన్నారు. సి ఎస్ సి టెస్టులను రద్దు చేయాలని, కార్మిక శాఖలో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లు పరిష్కరించాలని లేనియెడల కమిషనర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పి. హనుమాన్లు కార్యదర్శి రాజన్న నాయకులు ఫెరోజ్ అలీ, నల్ల గంగాధర్, బుడాల రాములు, నీలి శంకర్,తోట శ్రీనివాస్, అబ్రహం, నారాయణ, సఖి సురేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

- మొత్తం 154 దరఖాస్తుల రాక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23, తెలంగాణ పత్రిక



ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 154 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు పంపారు. ముందుగా గత ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ, పంచాయతీ రాజ్ శాఖా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అర్జీని పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 72, గృహ నిర్మాణ శాఖకు 17, జిల్లా పంచాయతీ అధికారికి 15, డీఆర్డీఓకు 8, జిల్లా సంక్షేమ శాఖకు 7, ఎండీ సెస్ కు 6, ఎస్డీసీకి 5, జిల్లా విద్యాధికారి, ఉపాధి కల్పన అధికారికి 4 చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా వైద్యాధికారికి మూడు చొప్పున, ఎస్పీ కార్యాలయానికి 2, జిల్లా అటవీశాఖ అధికారి, జిల్లా ఎక్సైజ్ శాఖ, జిల్లా ట్రెజరీ శాఖ, పశు సంవర్ధక శాఖ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, సిరిసిల్ల, ఎంపీడీఓ ఎల్లారెడ్డిపేట, డీఎం ఆర్టీసీ సిరిసిల్లకు ఒకటి చొప్పున వచ్చాయి.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల కుంట పాఠశాలకు స్వచ్ఛమైన తాగునీరు

- వాటర్ ప్యూరిఫైయర్ అందజేసిన గ్రామ నాయకులు

అశ్వరావుపేట ఆర్ సి , ఫిబ్రవరి23, తెలంగాణ పత్రిక.



అశ్వరావుపేట నియోజకవర్గం, తిరుమలకుంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కలిసి పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత అత్యంత ముఖ్యమని, స్వచ్ఛమైన తాగునీరు అందించడం ప్రతి గ్రామ సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు ఆరోగ్యకరమైన నీరు అందుబాటులో ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పానుగంటి నాగ సత్య శ్రీనివాసరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు గడ్డం యేసు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జుజ్జురి దుర్గారావు, పల్లెల రామలక్ష్మయ్య, జుజ్జురి రాంబాబు, పల్లెల తరుణ్, వార్డు సభ్యులు మచ్చ జగదా, చిప్పల రమణ, మడకం ఈశ్వరమ్మ పాల్గొన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ గారు మరియు పాఠశాల బృందం పాల్గొని గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరమని వారు పేర్కొన్నారు.

# బిజెపి మండల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23



రైతు సమస్యల కై భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్‌రెడ్డి గారు మాట్లాడుతూ రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి, మొక్కజొన్న వానాకాలం లో కొనుగోలు చేసిన మొక్క జొన్న డబ్బులు వెంటనే ఇవ్వాలి మరియు వేసవి లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తెరిపించాలి, వరద కాలువకు నీటిని వెంటనే విడుదల చేయాలి మరియు రైతులకు పూర్తి స్థాయిలో రెండు లక్షల రుణాన్ని మాఫీ చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుల ప్రక్షాన ఆందోళన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కీ హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు, మాజీ మండల్ అధ్యక్షులు కంటే సత్యనారాయణ,నరెడ్ల రవి,కథలాపూర్ మహేష్, కాసోజీ ప్రతాప్, పిడుగు ప్రతాప్,ఆరే శివ, బొమ్మ మధు,కంటే రాజం, లింగ మూర్తి, సాయిరెడ్డి, అశోక్, కిషోర్, మహేష్, రాంసింగ్,ప్రవీణ్,శేఖర్,సురేష్, అనుదీప్, గణేష్,సురేష్,సాయి పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ పనులు ప్రారంభించిన నవనీత విష్ణువర్ధన్ రెడ్డి

సంగారెడ్డి ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ..



సంగారెడ్డి జిల్లా రైకోడు మండలం పరిధిలోని నాగనపల్లి గ్రామంలో సోమవారం గ్రామీణ ఉపాధి హామీ పనులను నవనీత విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కృష్ణ వర్ధన్ రెడ్డి, బిజీయే సిబ్బంది, గ్రామ ప్రజలు, కూలీలు తదితరులు పాల్గొన్నారు. అందరికీ ఉపాధి హామీ పథకం ద్వారా ఇబ్బంది లేకుండా ఉందని వందరోజుల పని దినాలు కల్పించడంలో మనము ముందంజలో ఉండాలని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

# అఖిల భారత యాదవ సోదరులకు స్వాగతం పలుకుదాం

**- అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకాని శ్రీనివాస్ యాదవ్..**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) ఫిబ్రవరి 23

కల్వకుర్తి పట్టణంలోని రోడ్ల మరియు భవనాల అతిథి గృహంలో అఖిలభారత యాదవ సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా అఖిలభారత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. ఈ నెల 26వ తేదీన గురువారం రోజు అచ్చంపేట నియోజక వర్గంలోని పదర మండల మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ భగవాన్ గురుత్వంత విగ్రహ ధ్వజస్తంభ మరియు శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమానికి అఖిలభారత యాదవ సంఘం నాయకులు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ కుమార్ యాదవ్, అఖిలభారత సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, అంజన్ కుమార్ యాదవ్ ,అంజయ్య యాదవ్ తదితరులు హాజరవుతున్నారు కాబట్టి కల్వకుర్తి ప్రాంతంలో ఉండే నాగర్ కర్నూల్



జిల్లా వ్యాప్తంగా యాదవ సోదరులు 26వ తేదీ నాడు ముఖ్య అతిథులకు కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని కోట్ర చౌరస్తాలో స్వాగతం పలకాలని, దాదాపుగా రెండు వందల బైకులతో ర్యాలీగా వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ సంఘం నాయకులు లాలు యాదవ్, తిరుపతయ్య యాదవ్, రవీందర్ యాదవ్,శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడిని అధిగమించి,అద్భుత విజయాలను సాధించండి

**- యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి**

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 23 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల పరిసర గ్రామాలకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులకు 25-2-2026 రోజు నుండి మార్చి 18 వరకు ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ నిర్వహించడం జరుగుతున్నాయని, ఇంటర్ విద్యార్థులకు తెలియజేస్తూ, యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షల గురించి ఆందోళన చెందకండి, విద్యార్థులు జీవితంలో ఇలాంటి ఎన్నో బోర్డు పరీక్షలు వస్తాయి, మీరు హాజరవుతారని, కావున ఒత్తిడిని విద్యార్థులు అధిగమించాలి. ఈ కీలక సమయంలో విద్యార్థులు ఆందోళన చెందకుండా ఉండలని, ముఖ్యం హాల్ టికెట్, పెన్నులు సిద్ధం చేసుకుని పరీక్ష కేంద్రానికి ముందుగానే చేరుకోవలని, పరీక్ష హాల్లో ప్రశ్నాపత్రం ఇచ్చే ముందు కొంతమంది విపరీతమైన టెన్షన్ కు గురికావద్దని, దీని వల్ల ఎంతో చదివిన వారు కూడా తప్పులు చేసే అవకాశం ఉంది. పరీక్షల్లో ముఖ్యంగా ప్రశ్న పత్రం చదువుతున్నప్పుడు, ప్రశాంతంగా ఉండాలి. టెన్షన్‌తో చదవకూడదు. ప్రశ్నపత్రం చేతికి అందగానే పూర్తిగా చదవండి తెలిసిన సమాధానాలు ఫస్ట్ రాయండి నీట్ గా ప్రజెంటేషన్ చేస్తే ఎక్కువ మార్కులు సాధించవచ్చు కానీ ఆ సమయంలో మీరు ఆందోళన చెందకూడదు. ఆందోళన చెందితే టెన్షన్ వస్తే కన్ఫ్యూజన్ రావచ్చు దాని వలన పరిశీలన అవగాహన మారుతుంది. అందుకే టెన్షన్ రాకుండా చూసుకోండి. అయినా కూడా విద్యార్థులు ఎవరైనా మానసిక ఒత్తిడికి గురి అయితే ఈ టోల్ ఫ్రీ 14416 నెంబర్ కి ఫోన్ చేయండి. 24 గంటలు మీకు అందుబాటులో ఉంటుంది. వారు మీకు నూతన ఉత్తేజాన్ని పొందడానికి సలహాలు సూచనలు చేస్తారు కావున ఒత్తిడి తగ్గుతుంది. విద్యార్థులు సంవత్సరం పాటు ఎదురుచూస్తున్న పరీక్షలు వచ్చేసాయి ఇదంతా సంతోషంగా జరుపుకునే పండుగ లాంటిది అని మీరు భావించాలి. ఈ పరీక్షల్లో గొప్ప మార్కులు సాధించాలి ఇది మీ పరీక్షల సమయాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఆత్మవిశ్వాసం పెంచుకోండి, వ్యూహాత్మక ప్రణాళికను అనుసరించి పేపర్ మీద మీ యొక్క అందమైన చేతి రాత తో సంవత్సరం మొత్తం మీరు చదివిన అన్ని సబ్జెక్ట్ మీద మీరు పొందిన విజ్ఞానాన్ని మంచి ప్రజెంటేషన్ ఇవ్వండి. మంచి దయాగ్రమ్స్ ప్రశ్నకు సంబంధించిన సైడ్ హెడ్డింగ్స్ పేపర్ కి నాలుగు సైడ్లు మార్జిన్స్ గీసేలా చూసుకోండి. పేపర్ మీద కొట్టివేతలు దిద్దడం లాంటివి చేయకండి మార్కులు తగ్గే అవకాశం ఉంటుంది. మీ పరీక్ష పేపర్ కఠినంగా వచ్చినప్పుడు భయపడి ఒత్తిడికి లోనైతే విలువైన సమయాన్ని కోల్పోయే పొరపాటు చేయకండి. ప్రశ్నాపత్రం చదివాక, బాగా వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు, చక్కని హ్యాండ్ రైటింగ్ తో రాయండి. ఫస్ట్ ఇంప్రెషన్ ఐస్ ది బెస్ట్ ఇంప్రెషన్ కావున అంటే ముందు రాసిన సమాధానాలు బట్టి దిద్దేవారు మీ తెలివితేటలు అంచనా వేస్తారు. కావున మీకు మొదట గా మీకు వచ్చిన ప్రశ్నలకు సమాధానం రాయండి. అది పరీక్షల్లో ముఖ్యంగా ప్రశ్న చదువుతున్నప్పుడు ప్రశాంతంగా ఉండండి. మీ లోని భయం అంతా అర్థం లేనిది ఈ భయం పోవాలంటే ఆత్మవిశ్వాసం అవసరం నేను పరీక్షలు బాగా రాయగలుగుతాను తప్పకుండా నేను అనుకున్న ర్యాంకు నాకు వచ్చి



తీరుతుంది. దానికి కావలసిన ధైర్యం నాకుంది అనే పదే పదే మీకు మీరే సెల్ఫ్ హిప్నాటిజం చేసుకోవాలి. విలువైన సమయాన్ని సమర్థవంతంగా ఎలా పరీక్ష సమయంలో ఎలా రాయడానికి ఉపయోగించుకోవాలి. తెలుసుకొని మీకు మీరే ప్రేరణ పొందండి. నేను బాగా చదువుతాను నాకు మంచి ర్యాంకు వస్తుంది నేను ఇంటిలిజెంట్ స్టూడెంట్ ని లాంటి సజెషన్స్ పదే పదే విద్యార్థులు అనుకోవాలి అలా అనుకోవడం వల్ల మీలో ఉన్న ప్రతికూల దృక్పథం నెగటివ్ ఆటిట్యూడ్ క్రమంగా తగ్గి అనుకూల దృక్పథం పాజిటివ్ ఆటిట్యూడ్ పెరుగుతుంది అది పెరిగితే మీకు అంతా విజయమే, పరీక్షల్లో మంచి ఫలితాలు పొందండి. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో పై చదువులు కోసం వెళ్లడానికి మంచి అవకాశం ఉంటుందన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి ఫిబ్రవరి 23(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం సోమవారం నుండి యథావిధిగా పునఃప్రారంభమై, జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో నిర్వహించ బడింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి, డిప్యూటీ కలెక్టర్ ఉమా హారతి, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, ఆర్డీఓలు రాజేందర్, దేవుజ తదితరులతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 38 వినతులు అందగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా, ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ప్రజావాణిలో విద్య, వైద్య, రెవెన్యూ, మహిళా శిశు, దివ్యాంగుల సంక్షేమం, గృహ నిర్మాణ, డీఆర్‌డీఓ, డీటీఓ,



నీటిపారుదల, సర్వే & ల్యాండ్ రికార్డ్స్, బీసీ సంక్షేమం, పంచాయతీ రాజ్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని మంత్రి వివేక్ ఖూనీ చేస్తున్నారు

**- అంగబలం,అర్థబలం,అధికార మదంతో దౌర్జన్యంచేస్తున్నా మంత్రి వివేక్ ఖబర్దార్**

**- మంత్రి వివేక్ బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉంది ములుగు జిల్లా బిఆర్ఎస్ దళిత నాయకులు**

మంగపేట,ఫిబ్రవరి 23(తెలంగాణ పత్రిక)

చెన్నూరు మున్సి పాలిటీలో ప్రజలు తీర్పు ఇచ్చి కార్పొరే టర్లను గెలిపిస్తే ఆ తీర్పును గౌరవించాల్సింది పోయి పోలీసుల అండతో అధికార మదంతో ప్రతిపక్ష నాయకులు చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్ చేపించ డం అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వా మ్యానికే గొడ్డలి పెట్టని ములుగు జిల్లా బిఆ ర్ఎస్ దళిత నాయ కులు చీట్టిమల్ల సమ్మయ్య అన్నారు. ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు మంగపేట మండల రాజుపేటలో ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ దళిత నాయకుల సమావేశం



అయన మాట్లాడుతూ తెలంగాణ రాజకీ యాల్లో ఇప్పుడు కనిపిస్తున్న దృశ్యం ప్రజాస్వామ్యమా?లేక ధనస్వామ్యమా? అనే అనుమానం కలగక మానదు అధికారం.. అహంకారం అక్రమ నిర్బంధంతో ఉద్యమ నాయకుడు బాల్క సుమన్‌పై జరుగుతున్న దాడులు ఆయనను అక్రమంగా జైల్లో పెట్టడం కేవలం భయాం దోళనలను సృష్టించే పిరికిపంద చర్య మంత్రి వివేక్ తనకున్న వేల కోట్ల ఆస్తుల అహంకా రంతో పోలీసులను పావులుగా వాడు కుంటూ సామాన్య లపై, ప్రజాప్రతి నిధుల పై అక్రమ కేసులు బనా యించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను తుంగలో తొక్కి,ఆర్థిక బలంతో రాజకీయం చేయాలని చూడటం సిగ్గుచేటు పదవుల కోసం పాకులాట విలువలు లేని రాజకీయం పూటకో పార్టీ మారి పదవుల కోసం ఎవరి కాళ్ళకైనా మొక్కే సంస్కృతి మంత్రి వివేక్ ది అని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ప్రజా సంక్షేమాన్ని వదిలేసి కేవలం రాజ కీయ కక్ష సాధింపులే ధ్యేయంగా పని చేస్తు న్న ఈ కాంగ్రెస్ ప్రభు త్వానికి కాలం దగ్గరపడింది అర్థబ లంతో అధికారాన్ని కొనాలని చూస్తే,అదే ప్రజలు రేపు మిమ్మల్ని కాలగర్భంలో కలిపే యడం ఖాయం అని హెచ్చరిం చారు.ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ దళిత నాయకులు బియ్యం శ్రీను,నిమ్మగడ్డ ప్రవీణ్,కర్రీ శ్రీను, బోడ ప్రసాద్,నిట్ట శ్యాం ప్రసాద్, పతేమ్ సందీప్, పాల్గొన్నారు.

# స్టార్ ఈఎంటి అవార్డు అందుకున్న అంబులెన్స్ టెక్నీషియన్.



ఏటూరునాగారం, ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం కార్యాలయంలో 108 ఆఫీసులో ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితి వెంటనే గుర్తొచ్చేది 108 అంబులెన్స్ అలా ఒక కేసు రాగానే 30 సెకండ్లలో బయలుదేరి 10 నిమిషాలలో ఘటన స్థలానికి చేరుకొని మెరుగైన వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడడంలో ఆపద్బాంధవులుగా నిలుస్తున్న 108 సిబ్బంది. ప్రమాద ఘడియల్లో ఎంతో మందికి ఊపిరి పోసి ప్రాణ దాతలుగా నిలిచి ఉత్తమ సేవలకుగాను ఉత్తమ అవార్డు అందుకున్న ములుగు జిల్లాకు చెందిన 108 కనుకుంట్ల రాజేష్. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా 18 సంవత్సరాల నుండి 108 సంస్థలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తూ అత్యుత్తమ సేవలు అందిస్తూ క్షతగాత్రులకు అంబులెన్స్ లో ట్రీట్మెంట్ చేస్తూ కొన్ని వేల మంది ప్రాణాలు కాపాడారు దానికి గుర్తింపుగా స్టార్ ఈఎంటి అవార్డు వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్, ములుగు జిల్లా మేనేజర్ రాజ్ కుమార్ చేతులమీదుగా ఈ అవార్డులు జరిగింది. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు నియమాలు పాటిస్తే.. సురక్షితమైన ప్రయాణం

**- ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్**



ముధోల్:23ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

రోడ్డు నియమాలు వాహనదారులు పాటిస్తే సురక్షితమైన ప్రయాణం చేయవచ్చని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ -అలైవ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రమాద రహితంగా డ్రైవింగ్ చేయకూడదన్నారు. రోడ్డుపై డ్రైవింగ్ చేసేటప్పుడు రాంగ్ రూట్, ఇతర వాహనాలకు ఓవర్ టెక్ చేయడం, ఎడమచేతి వైపు నుండి డ్రైవింగ్ చేయాలని సూచించారు. జిబ్రా క్రాసింగ్, డెవరేషన్, డబులు లైన్ పై వివరించారు. మద్యం తాగి వాహనాలను నడిపి ప్రమాదాల బారిన పడకూడదని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సూచనల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవింగ్, రోడ్డు నియమాల పై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం ఘన సన్మానం.

**- మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు,వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, స్థానిక కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి లకు ఘన సన్మానం శుభాకాంక్షలు**



కోదాడ : ఫిబ్రవరి 23(తెలంగాణ పత్రిక)

ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ సహకారంతో విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం లో మునిసిపల్ చైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్, స్థానిక వార్డు కౌన్సిలర్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. విశ్రాంత ఉద్యోగులు పట్టణ అభివృద్ధి లో భాగ స్వాములు కావాలన్నారు. పట్టణ అభివృద్ధికి కి సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి సంఘానికి పేరు తేవాలన్నారు. విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, జిల్లా అధ్యక్షుడు బొల్లు రాంబాబు లు మాట్లాడుతూ. మున్సిపల్ పాలక వర్గం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ దేవర పల్లి మల్లేశ్వరి, కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి యూనిట్ అధ్యక్షుడు వెనేపల్లి శ్రీనివాస్, రఘు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా సంతు గాడ్గే బాబా 152 వ జయంతి వేడుకలు



సంగారెడ్డి ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఐలమ్మ చౌకు వద్ద రజక సంఘాల సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ పితామహుడు, సంఘసంస్కర్త. వాగ్గేయ కారుడు శ్రీ సంత్ గాడ్గే బాబా 152వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీవో జిల్లా అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్, ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, రజక సంఘాల సమితి అధ్యక్షులు నామాల నగేష్ తదితరులు మాట్లాడుతూ, శ్రీ సంత్ గాడ్గే బాబా పరిసరాల శుభ్రత కోసం, పేద వర్గాల కోసం ఆశ్రమాలు, విద్యా సంస్థలు ఏర్పాటు చేసి సామాజిక సంస్కర్తగా ప్రఖ్యాతి గాంచిన మహనీయులని కొనియాడారు.

## హద్నూర్ ఈస్టర్ గుట్ట వద్ద క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతర




తెలంగాణ పత్రిక రైకోడ్ మండల్ : ఫిబ్రవరి23

న్యాల్కల్ మండలం, హద్నూర్ గ్రామంలోని ఈస్టర్ గుట్ట వద్ద మార్చి 6, 7, 8 తేదీలలో నిర్వహించనున్న క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతరకు సంబంధించిన గోడ పత్రికను ఈ రోజు హద్నూర్ క్రైస్తవ సంఘ పెద్దలు మరియు యువకులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ, వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఈ ఉజ్జీవ కూటముల్లో పాల్గొని ఆత్మీయంగా బలపడాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా విశ్వాసం, ఐక్యత, ప్రేమ మరింత బలపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హద్నూర్ మెథడిస్ట్ సంఘ కాపరి (సర్కిల్ ఇంచార్జ్) Rev. B. George Abrahamతో పాటు సంఘ పెద్దలు, యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతరలో ప్రతి ఒక్కరూ పాల్గొని దేవుని ఆశీర్వాదాలు పొందాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు.

## శ్రీవనదుర్గ(పేద్దమ్మ) ఉత్సవాలకు ప్రత్యేక సమావేశం

- 27వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు

భిక్కనూరు ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీవనదుర్గ (పేద్దమ్మ) దేవాలయం ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు,ఈ క్రమంలో ముదిరాజ్ సదర్ సంఘం అధ్యక్షులు బండి రాములు మాట్లాడుతూ ప్రతి ఏటా ఉగాది పండగ తర్వాత నిర్వహించే ఉత్సవాలలో భాగంగా పేద్దమ్మతల్లి ఉత్సవాలకు కావలసిన ఏర్పట్లపై గ్రామంలోని ముదిరాజ్ పాండిల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గుడికమిటీ సభ్యులతో పాటు కుల సంఘం ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు,ఈ క్రమంలో ఈ సంవత్సరం ఉగాది తర్వాత శుక్రవారం తేది:27;03;2026 (శ్రీరామనవమి) రోజున"పేద్దమ్మ" కళ్యాణం జాతరకు కావలసిన ఏర్పట్ల గురించి చర్చించారు,ఈఉత్సవాలకు గ్రామంతో పాటు వివిధ మండలాల నుండి జిల్లాల నుండి పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు కావలసిన సౌకర్యాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముదిరాజ్ సంఘం తరఫున అన్ని ఏర్పాట్లు చేయుటకు నిర్ణయించారు,ఈ క్రమంలో కుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఊర్కొండపేటలో నూతన సీసీ రోడ్ కు శ్రీకారం

ఊర్కొండ ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊరుకొండపేటలో నూతన సీసీ రోడ్‌కు కొలతలు సోమవారం తీసు కోవడం జరిగింది. గ్రామంలో కుమ్మరాన్ గడ్డ నుండి హోటల్ చాన్ పాషా ఇంటివరకు మెయిన్ బజార్ గుండా కొత్త సీసీ రోడ్ వేయుటకు కొలతలు పిఆర్ ఏఈ మహేందర్ తీసుకోవడం జరిగింది.కాంగ్రెస్ నాయకులు వహీదోద్దీన్ మాట్లాడుతూ గ్రామ అభివృద్దే లక్ష్యగా తాము పనిచేస్తామని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో ఈ నూతన సీసీ రోడ్డు తమ గ్రామానికి రావడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ మహేందర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు మనోహర్ రెడ్డి, వహిదోద్దీన్ మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మూడు మున్సిపాలిటీల తొలి పాలకవర్గ సమావేశాలు





- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కీలక సూచనలు

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల, గడ్డపోతారం, జిన్నారం మున్సిపాలిటీల తొలి మున్సిపల్ పాలకవర్గ సమావేశాలకు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాలకవర్గాలకు దిశానిర్దేశం చేశారు. ఆయా మున్సిపాలిటీలకు చేరుకున్న సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఐదేళ్లపాటు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు పరిమితం చేసి అనంతరం ప్రజాసేవకే ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. అధికారులుప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే మున్సిపాలిటీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దవచ్చున్నారు. నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.15 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేసిందని, త్వరలోనే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. జిన్నారం మండల పరిషత్ నుంచి మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన నేపథ్యంలో ప్రతి వార్డు అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తామని చెప్పారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా 12 ఎకరాల్లో హెట్రో పరిశ్రమ నిర్మాణాలు చేపడుతున్న విషయంపై కౌన్సిల్‌లో చర్చించి వెంటనే తొలగించేలా ఏకగ్రీవ తీర్మానం చేయాలని ఎమ్మెల్యే సూచించగా, కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశాల్లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, కమిషనర్ దశరథ్, గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ గద్దె సుష్మా, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, కమిషనర్ వెంకటరామయ్య, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. అనంతరం పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.

# ప్రజా సంక్షేమమే మా లక్ష్యం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





- 54 మంది లబ్ధిదారులకు 24 లక్షల 43 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక

నియోజకవర్గ ప్రజల సంక్షేమం.. ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్లకు సంబంధించిన సంబంధించిన 54 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 24 లక్షల 43 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వైద్య చికిత్సల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తుందని తెలిపారు. దీని ద్వారా ప్రతి నెల లక్షలాది రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసిలు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి. అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, సీనియర్ నాయకులు సత్యనారాయణ, వెంకటేష్, ఐలేష్, రామచంద్రా రెడ్డి, శివరాజ్, శివా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దూర భారాన్ని సమయాన్ని తగ్గించడమే మండలాలలో ప్రజావాణి కార్యక్రమం లక్ష్యం





- మండల ప్రజావాణి బలోపేతానికి నోడల్ అధికారి
- ప్రజలకు చేరువగా మండలంలో ప్రజావాణి కార్యక్రమం
- నిజాంపేట్ మండల కేంద్రంలో దరఖాస్తులు స్వీకరణ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 23 ఫిబ్రవరి

ప్రజల దూర భారాన్ని, ప్రజల సమయాన్ని తగ్గించడం కోసమే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం నిజాంపేట్ మండలంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మండల కేంద్రాల్లో ప్రజావాణిని మరింత బలోపేతం చేస్తామని, ప్రజలదూర భారాన్ని, ప్రయాణ బత్యాల్ని, సమయాభావాన్ని తగ్గించడం కోసమే ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల ప్రజావాణి బలోపేతానికి నోడల్ అధికారి నీ నియమిస్తాం అన్నారు. నిజాంపేట ప్రజావాణిలో ప్రజల నుండి వివిధ సమస్యలపై దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని సమస్యలు పరిష్కరించి, పరిష్కారం కాని వాటిని రాతపూర్వకంగా ఫిర్యాదుదారులకు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. భూ సమస్యలన్నీ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కోర్టు పరిధిలో, పోలీసు పరిధిలో ఉన్న వాటిని సంబంధిత శాఖలకు పంపించాలన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ చేసి, వారం రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలు జిల్లా కార్యాలయాల చుట్టూ తీరవలసిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే వారి సమస్యలకు పరిష్కారం దొరికేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. నేటి నిజాంపేట్ ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య అధికంగా ఉన్నందువల్ల వాటిని పరిష్కరిస్తామని పరిష్కరించని వాటిని రాతపూర్వక సమాధానం అందిస్తారని పేర్కొన్నారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో ఉన్న అధికారులందరూ అది తూచా తప్పకుండా ప్రజావాణి కార్యక్రమంలో హాజర అవ్వాలని ఆదేశించారు. అనంతరము తహసిల్దార్ కార్యాలయానికి స్థల పరిశీలన చేశారు. స్థలంలో తహసిల్దార్ కార్యాలయం అని బోర్డు ఏర్పాటు చేయాలని, స్థలాన్ని ఆక్రమణకు గురి కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో రాజా రెడ్డి మండల స్థాయి అధికారులు, రెవిన్యూ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఐఎల్పీఏ మహిళా న్యాయవాదుల మహాసభ ఫిబ్రవరి 28న నిర్వహణ

భద్రాద్రి కొత్తగూడెం క్రైం ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక:

ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా న్యాయవాదుల సాధికారత లక్ష్యంగా "ఐఎల్పీఏ ఉమెన్ అడ్వకేట్స్ కన్వెన్షన్ 2026" ఈ నెల 28న హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ సమీపంలోని ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా), విశ్వేశ్వరయ్య భవన్‌లో కార్యక్రమం జరుగుతుంది. జెండా ఆవిష్కరణతో ప్రారంభం ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ఐఎల్పీఏ జెండా ఆవిష్కరణ జరుగుతుంది. అనంతరం ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 10 నుంచి 12.30 వరకు ప్రారంభ సమావేశం జరుగుతుంది. ముఖ్య అతిథులు ఈ మహాసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క హాజరవుతారు. గౌరవ అతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తిరుమలాదేవి ఈడ, విశిష్ట అతిథిగా వీరనారి చాకలి ఇలమ్మ మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. విజయలక్ష్మి పాల్గొంటారు. పలువురు న్యాయవాదులు, న్యాయ నిపుణులు ప్రసంగించనున్నారు.




**మూడు ముఖ్య సెషన్లు**

మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు జరిగే మొదటి సెషన్‌లో భారత న్యాయవ్యవస్థలో పితృస్వామ్య స్వభావం మహిళా న్యాయమూర్తులు, అడ్వకేట్లు, ప్రజా అభియోగాధికారులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు పరిష్కారాలు అనే అంశంపై చర్చ ఉంటుంది. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు రెండో సెషన్‌లో అడ్వకేట్ల రక్షణ చట్టం అవసరం మహిళా న్యాయవాదుల ప్రత్యేక సమస్యలు అనే అంశంపై చర్చించనున్నారు. సాయంత్రం 4.30 నుంచి 6 గంటల వరకు మూడో సెషన్‌లో మహిళా న్యాయమూర్తులు, ప్రజా అభియోగాధికారులకు అనుపాతిక రిజర్వేషన్లు, కోటాలో కోటా అమలు అవసరం వంటి అంశాలపై చర్చ జరగనుంది.

పుస్తకావిష్కరణ కార్యక్రమంలో "ది ప్రాక్టికల్ అడ్వకేట్ సివిల్ ప్లీడింగ్స్, డ్రాఫ్టింగ్ అండ్ కోర్ట్‌రూమ్ ప్రాక్టీస్ గైడ్" పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు.

**మహిళా సాధికారత లక్ష్యం**

సమాజంలో మహిళల ప్రాతినిధ్యం పెంపు, న్యాయరంగంలో లింగ సమానత్వం సాధన, మహిళా న్యాయవాదుల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఈ మహాసభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళల ఐక్యత, న్యాయ అవగాహన, హక్కుల సాధన దిశగా ఈ సదస్సు కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐఎల్పీఏ పిలుపునిచ్చింది.

# ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలి

- సమస్యల పై నిర్భయంగా ఫిర్యాదు చేయండి
- ప్రజావాణి కార్యక్రమంలో పిర్యాదులను స్వీకరించిన
- అదనపు జిల్లా ఎస్పీ ఎస్. మహేందర్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 23 ఫిబ్రవరి

మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు జిల్లా ఎస్పీ ఎస్. మహేందర్ ప్రజల నుండి పిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని పలు గ్రామాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలు, వివాదాలు, పోలీసు సంబంధిత ఇబ్బందులను అదనపు ఎస్పీకి నేరుగా వివరించారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారునితో అదనపు ఎస్పీ గారు వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. అందిన పిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని కేసుల విషయంలో సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని, పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై, ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరుగుతోందని అదనపు ఎస్పీ గారు పేర్కొన్నారు.




# రజక కుటుంబం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- రజక సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య డిమాండ్

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర మల్లన్న జాతరలో రజక కుటుంబం పై అమానుషంగా దాడి చేసి, రెండు నెలల పసికందు మృతికి కారణమైన అగ్రకుల అహంకారులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రజక సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య డిమాండ్ చేశారు.

**అమానుష దాడిని ఖండిస్తూ..**

ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ...మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకోవడం సభ్య సమాజం తలదించుకోవాల్సిన విషయమని మండిపడ్డారు. కులం పేరుతో దూషిస్తూ, ఆలయంలోకి ప్రవేశం లేకుండా అడ్డుకోవడమే కాకుండా, ఎదురు తిరిగినందుకు కుటుంబ సభ్యులపై విచక్షణారహితంగా దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ దాడిలోనే రెండు నెలల పసికందు మరణించడం అత్యంత విషాదకరమని, దీనికి బాధ్యులైన వారిపై హత్య కేసు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి హోదాతో విద్యాభివృద్ధికి మైలురాయి

- ఆటోనమస్ హోదా జిల్లాకే గర్వకారణం
- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్.

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 23 ఫిబ్రవరి

మెదక్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నుంచి స్వయంప్రతిపత్తి (ఆటోనమస్) హోదా మంజూరుకావడం పట్ల జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ శుభసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్ గారి నాయకత్వంలో కళాశాల అధ్యాపక బృందం అదనపు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ స్వయంప్రతిపత్తి హోదా సాధించడం జిల్లాలో ఉన్నత విద్యాభివృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. యూజీసీ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా కళాశాల విద్యా నాణ్యత, పరిశోధన రంగాల్లో సాధించిన పురోగతికి ఈ హోదా నిదర్శనమని పేర్కొన్నారు. ఆటోనమస్ హోదా ద్వారా విద్యార్థులకు కాలానుగుణంగా పాఠ్యాంశాల రూపకల్పన, నూతన కోర్సుల ప్రవేశం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి అంశాల్లో కళాశాలకు మరింత స్వేచ్ఛ లభిస్తుందని తెలిపారు. విద్యా ప్రమాణాల పెంపు, పరిశోధన అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు కోసం కళాశాల అధ్యాపక బృందం నిరంతరం చేసిన కృషి అభినందనీయమని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్ గారితో పాటు ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ తిరుమలరెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ శరత్ రెడ్డి, సిఎస్ఆర్ ఫండ్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగేందర్ రావు, గణిత శాస్త్ర విభాగాధిపతి పి. వెంకటేశ్వర్లు సహా అధ్యాపకులను అదనపు ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.




# పదవీలో ఉన్నా లేకున్నా ప్రజలకోసం పని చేస్తా

- బీజేపీ కిసాన్ సెల్ అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్

పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి23:(తెలంగాణ పత్రిక)

తాను పదవిలో ఉన్నా,లేకున్నా ప్రజల కోసం పని చేస్తానని బీజేపీ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ స్పష్టం చేశారు.సోమవారం రోజు పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోనీ 7వ వార్డు ప్రజలు త్రాగు నీటి కోసం అల్లాడుతున్నారని తమ దృష్టికి తీసుకు రాగా అందుకు స్పందించి వార్డులో నూతన మోటార్ బిగించి వార్డు ప్రజల దాహార్తిని తీర్చినట్టు తెలిపారు.గ్రామంలో నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని అక్కడక్కడ బోర్లు వేయించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా నీటి సమస్యను తీర్చినందుకు వార్డు ప్రజలు,గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో బైండ్ల ముత్యం,బైండ్ల కుమార్, గడ్డింగారి సత్యనారాయణ,బైండ్ల రాజు,బైండ్ల రాము,బండల కాడి కృష్ణ,మోయారాజు,బైండ్ల అంతయ్య,భీమరి రమేష్, బోయిని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఉమ్మడి వరంగల్ జిల్లా 108,102, అత్యవసర సేవల ప్రోగ్రామ్ మేనేజర్ జన్మదిన వేడుకలు.

- శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు.



ఏటూరునాగారం, ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

హనుమకొండ జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం నందు హనుమకొండ జిల్లా 108,102 ఉద్యోగులతో 108ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో రాబోయే కాలం వేసవికాలం కావున ప్రజలకు వేసవికాలంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి మరియు చితగాత్రులను అత్యవసర సమయాలలో ఏ విధమైన చికిత్స అందించాలి,దగ్గర్లో ఉన్న హాస్పిటల్స్ కు తగు సమయంలో సూచనలు ఇవ్వడం జరిగినది. ఈరోజు 108 ప్రోగ్రాం మేనేజర్ పి శివకుమార్ జన్మదిన సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాల 108ఉద్యోగులందరూ బోకే శాలువాల తో మరియు కేక్ కట్ చేసి ఘనంగా శివకుమార్ కి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్లు శ్రీనివాస్, భరత్, రాజ్ కుమార్,రాజు నాయక్‌మరియు తెలంగాణ రాష్ట్ర 108 ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లకావత్ బాలాజీ నాయక్ ప్రధాన కార్యదర్శి బోయినపల్లి దేవేందర్ రావు వేణు చైతన్య సురేందర్ దస్తగిరి స్వాతి కిరణ్ కనుకుంట రాజేష్ తదితర ఉద్యోగులు పాల్గొనడం జరిగినది.

# సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి



సంగారెడ్డి ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగినది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను జిల్లా ఎస్పీ పరతుష్ పంకాజ్ అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత ఎస్సైలకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు తమ సమస్యల పై నేరుగా తన వద్దకు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని ఎస్పీ తెలిపారు.

# "వజ్జపల్లి తాండ అభివృద్ధికి కృషి చేస్తాను"

- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

సదాశివనగర్, ఫిబ్రవరి23(తెలంగాణ పత్రిక):

గ్రామాల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పేర్కొన్నారు.సోమవారం సదాశివనగర్ మండలం వజ్జేపల్లి తండా గ్రామ పంచాయతిని సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయతీ తండాలకు నూతనంగా పంచాయతీ భవనాలు ఏర్పాటు చేస్తానని అన్నారు. వజ్జేపల్లి తండాలో నీటి సమస్య, పంచాయతీ భవన నిర్మాణం,రోడ్డు పనులను పరిష్కరం చేయాలనీ సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్ పాలక వర్గం ఎమ్మెల్యేను వినతిపత్రం అందించారు. ఈ విషయం పై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో సమస్యను పరిష్కారం చేస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాండ నాయకులు పాల్గొన్నారు.



# బోధన్ మున్సిపల్ కమిషనర్ ను అభినందించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి..



తెలంగాణ పత్రిక. ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన మండలం ఫిబ్రవరి 23..

నిజాంబాద్ జిల్లా బోధన పట్టణంలోని మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో మున్సిపల్ కమిషనర్ కృష్ణ యాదవ్ తన వంతు బాధ్యతగా ఎన్నికలు సజావు గా నిర్వహించినందుకు మునిసిపల్ కమిషనర్ యాదవ్ కృష్ణకు నిజాంబాద్ జిల్లా కలెక్టర్ అభినందించారు ఎన్నికలను పారదర్శకంగా శాంతియుతంగా కమిషనర్ చేసిన కలెక్టర్ అభినందించారు ఎన్నికల్లో పాల్గొన్న అధికారుల సమన్వయం క్రమశిక్షణతో కూడిన చర్యలను ఎన్నికల్లో ప్రజల సహకారంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

## మహా శివరాత్రి ఉత్సవాల విజయానికి సహకరించిన అధికారుల సత్కారం



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక

బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించిన సందర్భంగా ఉత్సవాల విజయవంతానికి సహకరించిన అధికారులను దేవాలయం తరఫున మర్యాద పూర్వకంగా సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ రమేష్‌ను ప్రత్యేకంగా కలిసి ప్రసాదం అందించారు. అలాగే సైబరాబాద్ డీసీపీ శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ ఉదయ్ రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్ కుమార్, అమీన్‌పూర్ సీఐ నరేష్, జీహెచ్ఎంసీ అమీన్‌పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, పాలకమండలి సభ్యులు, దేవదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

## యస్&పిసి సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణా తరగతులు



ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక

సోమవారం నుండి 37 మంది సెక్యూరిటీ సిబ్బందికి వారం రోజులపాటు జరుగు 39వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ & ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులను యం. డి జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యస్&పి.సి. ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెం నందు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి యం.డి. జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి మాట్లాడుతూ, ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్&పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై బోధించడం జరుగుతుందని, అందుకోసం మెయిన్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, భద్రాద్రి కొత్తగూడెం ఫైర్ స్టేషన్ నుండి ఫ్యాకల్టీని తీసుకోవడం జరుగుతుందని, మనకు ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన ఉంటే మన తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ళే లోపు వారి ప్రాణాలను కాపాడవచ్చునని, మనం పని చేయు ప్రదేశాలలో అగ్ని ప్రమాదం సంభవించినపుడు వాటిని నివారించి సింగరేణి ఆస్తులను పరిరక్షించాలని, మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాటుపడాలని తెలిపారు. డి. నారాయణ రెడ్డి, ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ వందనసమర్పణ గావించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం త్వరగా అందజేయండి ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 23

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హైదరాబాద్ సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) విభాగాన్ని సందర్శించారు తమ నియోజకవర్గమైన అశ్వారావుపేట పరిధిలోని ఐదు మండలాలకు చెందిన అనారోగ్య బాధితులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బిల్లులను ఆర్థిక సహాయం కోసం సంబంధిత అధికారులకు అందజేశారు.మొత్తం 270 మందికి సంబంధించిన బిల్లులను అందజేసి బాధిత కుటుంబాలకు త్వరితగతిన ఆర్థిక సహాయం మంజూరు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు పేద మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేయటమే కాకుండా ఎల్వోసి రూపంలో అత్యవసర సమయంలో ఖరీదైన సర్జరీలు కూడ ఉచితంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు.

## ఖాజాపూర్ లో మహిళ సంఘం భవనానికి భూమి పూజ

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట. ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక)



చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్‌లో మహిళా సంఘం భవన నిర్మాణానికి సర్పంచ్.మన్నే బాలస్వామి. భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ భవనానికి 10 లక్షలు ఎన్ఆర్ ఈజీ ఎస్ కింద నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు భవన నిర్మాణానికి సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనశీపల్లి రోహిత్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్ద అక్బర్. దేవేందర్. శేఖర్ రెడ్డి. మహేష్. పకీరయ్య.అక్బర్. ప్రభాకర్. పోచయ్య. వార్డ్ మెంబర్లు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం కప్‌లో గీతం విద్యార్థిని ఆశ్రిత రాజుకు మూడు బంగారు పతకాలు







పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌కు చెందిన బీ.ఆర్క్ తొలి సంవత్సరం విద్యార్థిని ఆశ్రిత రాజు తెలంగాణ ముఖ్యమంత్రి కప్ 202526 పికిల్‌బాల్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి మూడు బంగారు పతకాలు సాధించింది. ఫిబ్రవరి 20, 21 తేదీలలో లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో నిర్వహించిన తుది దశ పోటీలలో ఉమెన్స్ సింగిల్స్, ఉమెన్స్ డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో విజయం సాధించి ఈ ఘనతను అందుకుంది. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జనవరి 8 నుంచి ఫిబ్రవరి 26 వరకు నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక సీఎం కప్‌లో హ్యాండ్‌బాల్, వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్, బిలియర్డ్స్, ఫెన్సింగ్, లాన్ టెన్నిస్, పికిల్‌బాల్ తదితర క్రీడలను బహుళ స్థాయిల్లో నిర్వహిస్తున్నారు. గ్రామపంచాయతీ స్థాయి నుంచి ప్రారంభమైన పోటీలు మండల, పట్టణ స్థానిక సంస్థల దశల ద్వారా రాష్ట్ర స్థాయి ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఆశ్రిత సాధించిన విజయానికి గీతం యాజమాన్యం అభినందనలు తెలిపింది. అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ ఆమె అంకితభావం, క్రమశిక్షణ, క్రీడా నైపుణ్యాలను ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గీతం కమ్యూనిటీ ఈ విజయంపై గర్వం వ్యక్తం చేసింది.

## మరణానంతరం శరీర దానండ ఆర్ఎంపీ వైద్యురాలు కొండూరి అనూష ఆదర్శ నిర్ణయం

కొత్తగూడెం ఆర్ సి , ఫిబ్రవరి 23:( తెలంగాణ పత్రిక)

మరణానంతరం తన శరీరాన్ని ప్రభుత్వ వైద్య కళాశాలకు దానం చేయాలని ఆర్ఎంపీ వైద్యురాలు కొండూరి అనూష ప్రకటించారు. కుటుంబ సభ్యుల సమక్షంలో లిఖితపూర్వకంగా అంగీకార పత్రంపై సంతకం చేసి తన సంకల్పాన్ని వెల్లడించారు. వైద్య విద్యార్థుల అభ్యాసానికి తన శరీరం ఉపయోగపడాలని ఆమె తీసుకున్న ఈ నిర్ణయం సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి నేత్ర, అవయవ ప్రోత్సహకుల సంఘం వ్యవస్థాపకురాలు కమల రాణి కొచ్చెర్ల మాట్లాడుతూ, అనూష చేసిన శరీర దానం నిర్ణయం సమాజానికి ఆదర్శప్రాయమని తెలిపారు. వైద్య విద్యార్థులు శరీర నిర్మాణ శాస్త్రాన్ని ప్రాక్టికల్‌గా అభ్యసించేందుకు శరీర దానం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులు మరెందరో ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడేలా జీవించాలని అనూష చూపిన సంకల్పాన్ని స్థానికులు అభినందించారు. నేత్ర, అవయవ దానం పై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. నేత్ర దానం, అవయవ దానం చేయదలచిన వారు సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 8919569524. సమాజ హితం కోసం ముందుకొచ్చే



ప్రతి ఒక్కరినీ సంఘం అభినందించింది.

## కుమ్మెర గ్రామంలో పసిపాప మృతికి కారణమైన ధోషులను వెంటనే శిక్షించాలి





- మంచిర్యాల రజక సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో
- కలెక్టర్ కు వినతి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23,(తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో చాకలి చంద్రకళ కుటుంబం పై దాడి చేసిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుని, న్యాయం చేయాలని మంచిర్యాల పట్టణ రజక సంఘం అధ్యక్షులు పరిపెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ పోశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మంచిర్యాల పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో రాస్తారోకో, కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరిగింది.అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అంటరానితనం అనేది కుకటి వేర్లతో పెకిలించి పారద్రోలాలనే దృఢసంకల్పంతో ఆనాడు డా. బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కఠిన శిక్షలు పొందుపర్చినప్పటికీ, నేటి ఆధునిక సమాజంలో కూడ కొందరు అగ్రవర్ణ పెత్తందార్ల దుశ్చర్యల వలన సామాన్యులు బలై పోతున్నరన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో శ్రీ ముల్లన స్వామి జాతర సందర్భంగా మా చాకలి (రజక) చంద్రకళ కుటుంబం కూడా స్వామి వారి దర్శనం కోసం వెళ్తే అ గ్రామంలోని అగ్రవర్ణకులములకు చెందిన గ్రామసర్పంచ్ మరియు ఆలయ నిర్వాహకులు మరియు కొంత మంది వీరిపై తీవ్రంగా మాకుమ్మడిగా దాడి చేసి, చంద్రకళ ఎత్తుకున్న చంటి బిడ్డను కాలితో తన్ని, లాక్కొని విసిరిపారేసారని ఆవేదన వ్యక్తం చేశారు.. దీంతో పాప అచేతన స్థితిలోకి వెళ్ళిపోవడంతో వెంటనే కుటుంబ సభ్యులు చికిత్సకోసం హస్పిటల్ కు తీసుకవెళ్లిన కూడా పాపను కాపాడుకోలేకపోయారని తెలిపారు.ఈ అగ్రవర్ణ కుటుంబాల దుశ్చర్య సభ్యసమాజం తలదించుకునేల అవమానకరమైన సంఘటన అయినందున తమరు ఈ సంఘటనను మానవీయకోణంలో కన్సీడర్ చేసి, ఈ సంఘటనకు బాధ్యులైన వారందరి పై చట్టపరమైన కఠినాతి కఠినమైన చర్యలు తీసుకుని, ఆ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. లేని యెడల జిల్లాలోని రజకులు వృత్తి బంద్ కు పిలుపునివ్వడం జరుగుతుందని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి నస్పూరి పోశం, ముఖ్య సలహాదారు నేరెళ్ల రమేష్, బీసీ సంఘాల నాయకులు నరెడ్ల శ్రీనివాస్,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్, సింగరేణి రిటైర్మెంట్ కార్మిక సంఘం అధ్యక్షులు గజేల్లి వెంకటయ్య, రజక సంఘం నాయకులు దొడ్డిపెల్లి రవీందర్, ఏదుళ్ల రాజాం, జంగపెల్లి సతీష్, తోటపెల్లి శ్రీనివాస్, ఒరగంటి సత్యనారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్బీ శాఖ పై సమీక్ష నిర్వహించినజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- అభివృద్ధి పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 23 ( తెలంగాణ పత్రిక )

ఆర్ అండ్ బి శాఖ ద్వారా జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆర్ &బీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆర్ అండ్ బి శాఖ కింద ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, నాన్ ప్లాన్ నిధులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద మంజూరైన నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి, మరమ్మత్తు పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మైనర్,మానసిక రోగి పై అత్యాచారం, వ్యక్తికి 20 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ( ఫోక్సో స్పెషల్ సెషన్స్ జడ్జి) ఎస్.సరిత సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామము కు చెందిన ఇడ్డీ రంగా తన ఫిర్యాదులో 2019 మార్చి 19 న బూర్గంపాడు పోలీసు వారికి ఇచ్చిన ఫిర్యాదులో తన తమ్ముడు ఇడి భాస్కర్ తన మరదలు అరుణలు మరణించిన కారణంగా వారి మైనర్ పిల్లలు కుమార్తె ,కుమారుడు తన వద్దనే ఉంచుకొని వారి మంచి చెడు చూసుకుంటూ ఉంటున్నారని, తన తమ్ముడి కూతురు మైనరు,మానసిక రోగి యని, తను 19/03/2019 తన ఇంటి నుండి నగదు,బంగారు ,తన సెల్ ఫోను తీసుకొని వెళ్ళినదని తన బంధువులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఆమె ఆచూకీ దొరకలేదు.తదుపరి తన తమ్ముడి కుమారుడు రాత్రి సమయంలో ఆటోలో మైనరు బాలిక వెళ్ళిపోయినదని చెప్పగా ఆమె ఆచూకీ తెలుపమని బూర్గంపాడు పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి హెడ్ కానిస్టేబుల్ నాగయ్య కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి పాల్వంచ డీఎస్పీ జి. మధుసూదన్ రావు దర్యాప్తులో తను మూడు వారాల గర్భవతి అని ఖమ్మం కోర్టు కు నివేదించగా అప్పటి మొదటి అదనపు జిల్లా జడ్జ్ (ఫోక్సో స్పెషల్ సెషన్స్ జడ్జి) వి .బాల భాస్కర్ 2019 జూన్ 11న ప్రెగ్నెన్సీని తీసివేయాలన్న అనుమతి ప్రకారము ఆ మైనర్ యొక్క ప్రెగ్నెన్సీను తీసివేశారు. దర్యాప్తులో సారపాక గాంధీనగర్ కు చెందిన నూనావత్ నవీన్ ఈ అత్యాచారానికి పాల్పడినాడని దర్యాప్తు ఆధారంగా అతనిపై అప్పటి పాల్వంచ డిఎస్పి కె.ఆర్.కె ప్రసాద్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 13 మంది సాక్షులను విచారించారు. కోర్టు లో వాదోపవాదాలు విన్న అనంతరం



నూనావత్ నవీన్ పై నేరం రుజువు అయినది. కోర్టు తీర్పు సెక్షన్ 6 ఫోక్స్ యాక్ట్ ప్రకారం 2ూ సం రాలు కఠిన కారాగార శిక్ష ,రు.5000/- జరిమానా,సెక్షన్ భారత శిక్షా స్మృతి 336 ప్రకారం 10 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష ,ఐదువేలు జరిమానా మొత్తం పదివేల రూపాయల జరిమాన చెల్లించని యెడల ఆరు నెలలు కఠినకారా గార శిక్షవిధిస్తూ, రెండు కటిన కారాగారా శిక్షలు ఏకకాలంలో అనుభవించాలని తీర్పు చెప్పారు.అప్పటి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి, ప్రాసిక్యూషన్ నిర్వహించారు.కోర్టు నోడల్ ఆఫీసర్ డి.రాఘవ య్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ వీరభద్రం, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి.ఎండి అక్రమ్ లు సహకరించారు.

## కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావానికి 100 సంవత్సరాల సందర్భంగా జరుగు బహిరంగ సభను జయప్రదం చేయండి

- ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ జక్కుల తిరుపతి

నర్సంపేట ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక

మన దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి నేటికీ 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఫిబ్రవరి 27న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగు సభను జయప్రదం చేయాలని అందుకు సంబంధించిన డోర్ పోస్టర్లను గిర్నిబావి సెంటర్లో ఈరోజు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు జక్కుల తిరుపతి, గుర్రం అజయ్ మాట్లాడుతూ, 1925లో కమ్యూనిస్టు పార్టీ తన మొదటి మహాసభను జరుపుకొని నేటికీ వందేళ్లు పూర్తి అయ్యాయి దేశాన్ని బ్రిటిష్ వలస పాలకుల చూడల ప్రభువును సంస్థానాధీశులు స్థానిక రాజులు వచ్చి నిరంకుశంగా పరిపాలన సాగిస్తున్నప్పుడు ఈ కమ్యూనిస్టు పార్టీ దేశ ప్రజలకు ఎర్రజన్నాగా పరిచయం అయింది దేశానికి బ్రిటిష్ పాలకుల నుండి స్వాతంత్రం స్వేచ్ఛ కావాలని నినదించింది తదనంతర కాలంలో పార్టీ దున్నేవానికి భూమి అనే విప్లవకరణ నినాదాలు ఇచ్చి సమాజా మౌలిక మార్పులో కీలక అంశంగా ఉన్నటువంటి భూమి సమస్యను తన పార్టీ ఏజెండాగా చేసుకొని ప్రజలను కోసం పోరాటాలలోకి దింపి అసంఖ్యాక విజయాలు సాధించడం జరిగింది. నూనుగు మీసాల వయసులోనే కాలంలోనే కమ్యూనిస్టు పార్టీ అనేక నిర్బంధాలకి గురి రావడం అనేక కుట్ర కేసులకు బలి కావడం జరిగింది బ్రిటిష్ వలస పాలకుల కాలంలోనే బొంబాయి నగరాలలో వెలిసిన పారిశ్రామిక కేంద్రాలలో పనిచేస్తున్న కార్మిక హక్కుల కోసం కమ్యూనిస్టులు తీవ్రంగా పోరాటాలు చేశారు యజమాన్యాల దోపిడి విధానాలపై కార్మికులు వీధుల్లోకి వచ్చారు కమ్యూనిస్టు పార్టీ కార్మిక వర్గాన్ని కూడా కట్టడంతో పాటు కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నది రైతులను సంఘటిత పరిచయం విద్యార్థులను చైతన్యపరిచేందుకు విద్యార్థి సంఘాన్ని ఏర్పాటు చేయటం జరిగింది ఈ క్రమంలోనే కమ్యూనిస్టు పార్టీ నాయకులను దేశబహిష్కరణకు కూడా గురి చేయడం జరిగింది తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ నిషేధానికి గురికావాల్సి వచ్చింది వామపక్షాలు కమ్యూనిస్టు విప్లవకారులు ప్రజాస్వామిక



వాదులు లౌకిక శక్తులు ప్రత్యేకించి ఆదివాసులు దళితులు బహుజనులు మహిళలు ఈ దేశంలో పందేళ్ల కాలంలో సాగించిన గొప్ప పోరాటాలను సాధించిన విజయాలను ఈనాడు కేంద్రాల్లోని ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం పూర్వపక్షం చేయు చూస్తున్నది దీనికిగాను మొత్తంగా చరిత్రనే వక్రీకరిస్తున్నది గాంధీని కాల్చిన చంపిన ఘాట్స్ అండ్ గొప్ప దేశభక్తిని కీర్తిస్తున్నది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశ వాణిజ్యంపై 18% సుంకం విధించడమే కాకుండా అమెరిక నుండి వచ్చే అనేక ఉత్పత్తులన్నింటికీ జీరో టాక్స్ వేసిన అది తప్పని మోది మాట్లాడడం లేదు పైగా దేశ ప్రధానిగా 140 కోట్ల ప్రజల తరపున దోపిడీదారుడైన హంతక దేశాధిపతి ట్రంప్ కు కృతజ్ఞతలు పంపించాడు దేశ సార్వభౌమధికారాన్ని మరోసారి అమెరికాకు తాకట్టు పెట్టి చరిత్ర హీనుడిగా మిగిలిపోతున్నాడు అమెరికా ముందు అతిపెద్ద దేశమైన మన భారత దేశాన్ని మోకరింపజేస్తున్న మోడీ దేశద్రోహక్కర విధానాలపై పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు విప్లవకర్ల పోరాటాలు సరైన మార్గమని ఆ పోరాటాలలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకుల సంఘం డివిజన్ నాయకులు దండు సారంగం,ఐ ఫ్ టీ యూ డివిజన్ నాయకులు గోల్లేన అశోక్,వెంకన్న, ప్రదీప్,రవి, సుశీల,కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లు పదవి బాధ్యతలు

- మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం, వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లీశ్వరి
- కోదాడ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ పదవులకు పన్నె తేవాలి
- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ : ఫిబ్రవరి 23 ( తెలంగాణ పత్రిక)

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని, చైర్మన్ వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులు కలిసికట్టుగా పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్గా కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ గా దేవరపల్లి మల్లీశ్వరి లు పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారిని అభినందించి మాట్లాడారు. పాలకవర్గ సభ్యుల సమన్వయంతో పట్టణాన్ని అభివృద్ధి చేయాల న్నారు. పట్టణాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ఆదర్శ మున్సిపాలిటీ గా కోదాడలో నిలపాలి అన్నారు. ఆదర్శవంతంగా పనిచేసి కోదాడ మున్సిపల్ చైర్




పర్సన్ వైస్ చైర్ పర్సన్ పదవులకు వన్నె తేవాలన్నారు. పట్టణ అభివృద్ధిలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తేవాలన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు ఉన్నారు.

## పిఎంజెజెబివై చెక్కు అందజేసిన రాయికల్ యూనియన్ బ్యాంకు మేనేజరు నరేష్

రాయికల్ ఫిబ్రవరి 23(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోనీ కొత్తపేట గ్రామానికి చెందిన టి.రాజేందర్ పిఎంజెజెబివై భీమా పథకం 436 రూపాయల ప్రీమియం ను ఆర్థిక అక్షరాస్యత కేంద్రం-మేడిపల్లి వారిచే పిఎంజెజెబివై పథకంలో చేరగా మరణించిన విషయాన్ని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ నాగేంద్రప్రసాద్ తెలుసుకొని సంబంధిత పత్రాలను యూనియన్ బ్యాంకు మేనేజర్ నరేష్ అందజేయగా ఆయన క్లెయిమ్ ప్రాసెస్ చేయించి అట్టి 2లక్షల రూపాయల భీమా క్లెయిమ్ చెక్కు డబ్బులను నామినిగా ఉన్న అతని భార్య లహరికి అందజేశారు. అనంతరం మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు పిఎం ఎస్ బి వై, పిఎంజెజెబివై ప్రభుత్వ భీమా పథకాలలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు సిబ్బంది,ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మేడిపల్లి కౌన్సిలర్లు నాగేంద్రప్రసాద్,నవీన్,మేఘమాల తదితరులు పాల్గొన్నారు.



## పాపన్నపేట గ్రామంలో ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్ పావని నరేంద్ర గౌడ్



పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 23:(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని పాపన్నపేట గ్రామ పంచాయతీలో సోమవారం ఉపాధి హామీ పనులను సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నరేందర్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కూలీలందరికీ ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని,అర్హులైన ప్రతి కూలీకి పని కల్పించి, ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, దోసని సంగమేశ్వర్, వార్డ్ మెంబర్లు ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, కాంగ్రెస్ నాయకులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## మాట నీలబెట్టుకున్న హుల్గెర సర్పంచ్



తెలంగాణ పత్రిక రైకోడ్ మండల్: ఫిబ్రవరి23

ఎన్నికలో ఇచ్చినా మాట మేరకు కచ్చ రోడ్డు మార్గానికి మట్టి వేసి బాగు చేయడం జరిగింది. తాను గెలిస్తే ప్రణీకులు ప్రయాణించే మార్గాన్ని సరి చేస్తానని గ్రామ ప్రజలకు మాట ఇవ్వడం జరిగింది. ఎన్నికల్లో చెప్పిన విధంగా మాట నిలబెట్టుకున్న హులగేరా సర్పంచ్ నరసింహ యాదవ్.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



ముధోల్:23ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

మండలంలోని అష్ట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసింది. దీంతో సోమవారం సర్పంచ్ రావుల లావణ్య-శ్రీనివాస్ లు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తేది ఏంటి సొంతింటి కళ సహకారం రాష్ట్ర ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. అర్హులైన కుటుంబాలకు గృహాలు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను ప్రజల్లోకి అందేలా చూస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్, కారోబారి బోజా రెడ్డి, హరిక పాల్గొన్నారు.

## మన వార్డు మన శుభ్రత అనే ధ్యేయంతో గ్రాడ్యుయేషన్ యువత.

- 28 వ వార్డును శుభ్రం చేస్తూ సమాజ సేవలో ముందున్న నిరుద్యోగులు
- డ్రైనేజీ కాలువలు తీస్తున్న తోట జ్యోతి శ్రీను మిత్ర మండలి



కోదాడ : ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణంలో గత వారం రోజుల నుంచి 28వ వార్డులో నిరుద్యోగ యువత మనవార్డు మనశుభ్రత అనే ధ్యేయంతో గత కొంత కాలంగా వార్డులో నిలిచిపోయిన సిసి రోడ్ల మరమ్మతులు మరియు కంపచెట్లు, పిచ్చి మొక్కలు తొలగించుట మురికి కాలువలో డ్రైనేజీ శుభ్రం చేయడం లాంటి సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టారు. 28వ వార్డు కౌన్సిలర్ తోటజ్యోతిశ్రీను పిలుపు మేరకు 28 వవార్డు అభివృద్ధి చేసే దిశగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు.

## సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ధర్నా



(తెలంగాణ పత్రిక) 23 ఫిబ్రవరి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించి నారు. వేతన బకాయిలు చెల్లించాలని కోరారు. అనంతరం డిపిఓ జానకి రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ కార్మికుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు రోజు పనిచేసిన వారికి తగ్గ ఫలితం ఇవ్వడం లేదని తెలిపారు అలాంటప్పుడు కార్మికుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేసి ఉద్యోగ భద్రత కల్పించుకొని ఉద్యోగాలు చేయాలని జిల్లా సంగారెడ్డి సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్ణయించడం జరిగినది.

## ప్రతి అంగన్వాడి కేంద్రాలలో ప్రతి ఆడబిడ్డకు జన్మదిన మహోత్సవాలను నిర్వహించాలి

- ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి



వెల్దుర్తిమండల ప్రతినిధి, ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక):

దేశ ప్రధానమంత్రి మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భేటీ బచావో బేటి పడావో అనే నినాదంలో భాగంగా ఐసిడిఎస్ రామయంపేట్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి అధ్యక్షతన మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాల్లో సోమవారం బేబీ జన్మదినోత్సవ వేడుకలను అంగన్వాడి టీచర్లు నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ మాధవి మాట్లాడారు గర్భంలోనే ఆడపిల్ల అని తెలిసిన వెంటనే బ్రున హత్యలు చేవద్దని ప్రధానమంత్రి మోడీ సంకల్పంతో పుట్టిన పిల్లలకు ఆడంబరంగా వైభవ్వేతం గా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు ఆడపిల్ల పుట్టిందని తల్లిదండ్రులకు బెంగ పడకుండా అంగన్వాడి కేంద్రాల్లో ఇలాంటి సంబరాలు జరుపుతుంటే మరికొంతమంది సంతోషంతో ఆడపిల్లలకు జన్మనివ్వడానికి సంతోషిస్తారని అన్నారు ఇకమీదట ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి ఆడబిడ్డకు జన్మదిన మహోత్సవాలను నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అంగన్వాడి దేవలత సావిత్రి గౌసియా మంగేశ్వరి లక్ష్మి దుర్గ నాగమణి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## మల్లూరు నరసింహుని ఆలయం అభివృద్ధి కి తోడ్పండి

- ఈవో రెవెల్లి మహేష్



మంగపేట,ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక)

తెలంగాణాలో యాదగిరి గుట్ట తర్వాత రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన మల్లూరు హేమచల గుట్ట శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల ఆలయానికి ప్రభుత్వం నుండి నిధులు ఇచ్చి అభివృద్ధి చేయండి అలాగే 2027 సంవత్సరం లో వచ్చే గోదావరి పుష్కరాలకు మల్లూరు గ్రామానికి పుష్కర ఘాట్ ఏర్పాటు చేసి అభివృద్ధి చెయ్యాలని తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దణసరి అనసూయ సీతక్క ను హైదరాబాద్ లో కలసి అశిర్వచనం చేసి వినతి పత్రం అందజేయగా మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి దేవాదాయ శాఖ అధికార్లతో మాట్లాడి మంత్రి సీతక్క మల్లూరు గ్రామానికి నిధులు ఇచ్చి పుష్కర ఘాట్ వచ్చేటట్లు చేసి అభివృద్ధి కి పాటు పడతానని హామీ ఇచ్చారు అని ఆలయ ఈఓ మహేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రెవెల్లి మహేష్ అర్చకులు ఈశ్వర్ చంద్ శర్మ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

- గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి
- మెదక్ కలెక్టరేట్ కార్యాలయం గెటు దగ్గర సిఐటియు అధ్వర్యంలో ధర్నా

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 23 ఫిబ్రవరి



గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న 4 నెలల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్రవ్యాప్త పిలుపు లో భాగంగా మెదక్ కలెక్టరేట్ కార్యాలయం గెటు దగ్గర సిఐటియు జిల్లా కోశాధికారి కే నర్సమ్మ, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేందర్, ఆసిఫ్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా జరుగుచున్నా సమయంలో జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారి యాదయ్య వినతిపత్రం స్వీకరించారు. ధర్నాకు ముందు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించడం జరిగింది .ఈ సందర్భం గా సిఐటియు జిల్లా నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గత మూడు, నాలుగు నెలలుగా వేతనాలు రాక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని వారు అన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామపంచాయతీ పనిలోనే ఉండి వచ్చిన జీతంతోనే జీవనాన్ని కొనసాగిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం సకాలంలో వేతనాలు చెల్లించకపోతే కుటుంబాలు గడవటం కష్టమవుతుందన్నారు. గ్రామాలలో ఎవరినైనా ఆర్థిక సహకారం కోసం అప్పులు అడిగిన ఎవరు ఇవ్వడం లేదన్నారు. ఈ జీతం మీదనే ఆధారపడి కుటుంబ జీవనాన్ని కొనసాగిస్తున్నారు.గతం నుంచి గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను గ్రామాలలో తొలగిస్తున్నారన్నారు. గత కరోనా కాలంలో తమ ప్రాణాలను సైతం అడ్డుపెట్టి గ్రామాలలో పారిశుధ్య పనులు నిర్వహించి ప్రజలకు సేవలు అందించిన గ్రామపంచాయతీ కార్మికులను తొలగించడం అన్యాయం అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో తొలగించిన గ్రామ పంచాయతీ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు కోరారు. గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ,ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని వారు కోరారు. గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల పేర్లు ఆన్లైన్లో లేకపోవడంతోని కొన్ని గ్రామాలలో 10 బి11 నెలల నుండి వేతనాలు రాకపోవడం ఇబ్బందులు అవుతున్నాయన్నారు. పని చేస్తున్న కార్మికులందరినీ ఆన్లైన్ లో పేర్లు నమోదు చేయాలని వారు కోరారు. గ్రామపంచాయతీ కార్మికులకు సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్, ప్రతి నెలా సబ్బులు,నూనెలు,బెల్లం ఇవ్వాలని , పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులకు అందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతినెల 5వ తేదీల్లోపు వేతనాలు చెల్లించాలన్నారు. గ్రామాలలో పారిశుద్ధ కార్మికులను తొలగించకుండా ప్రభుత్వమే సర్క్యులర్ జారీ చేయాలని వారు కోరారు.ట్రాక్టరు డ్రైవర్లకు లైసెన్స్ ఇప్పించాలని , జీఓ నంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, పంచాయతీ సిబ్బందిని రెండవ పియర్స్ లో గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి నెల చెల్లించే వేతనాలను ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని వారు కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని వారు కోరారు.సమస్యలు వివరించిన తర్వాత తమ పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తామని, మిగతా వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని జిల్లా పంచాయితీ రాజ్ అధికారి చెప్పడం తో ధర్నాను విరమించారు.ఈ కార్యక్రమంలో సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి సంతోష్ గ్రామపంచాయతీ జిల్లా యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

పెద్దపల్లి,ప్రతినిధి ఫిబ్రవరి 23 ( తెలంగాణ పత్రిక )



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఎలిగేడు మండలం బుర్హన్ మియాపేట్ గ్రామానికి చెందిన బి.సదయ్య తాను భూమి లేక కొంతమంది దగ్గర్నుంచి 185,187 సర్వర్ నెంబర్ లో గల 39 గుంటల అసైన్మెంట్ భూమి కొనుగోలు చేశానని, తనయందు దయ తలిచి తన పేరు మీద పట్టా చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎలిగేడు తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మంచిర్యాల జిల్లా మందమర్రి గ్రామానికి చెందిన నంది పుష్పలత శాంతినగర్ ఐటిఐ కాలనీ వీధి రోడ్డుపై ఇదివరకు ఫిర్యాదులు ఉన్నప్పటికీ చాటు మార్గంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఓదెల మండలం నాంసానిపల్లి గ్రామానికి చెందిన వి. పైడయ్య, తమ తండ్రి మరణించి మూడు సంవత్సరాలు అవుతుందని, వారి పేరు మీద ఉన్న పట్టా భూమి కి పట్టా పుస్తకం లేనందున జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ కుమ్మెర గ్రామంలోని జాతరలో జరిగిన ఘటన అత్యంత దుర్మార్గం





- దాడికి పాల్పడిన ఎనిమిది మంది పైన తక్షణమే మర్డర్ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించాలి.
- ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యనే

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)23/02/26

గద్వాల జిల్లా రజక సంఘం, మాజీ కౌన్సిలర్ రజక జయశ్రీ నరసింహులు ఆధ్వర్యంలో కలెక్టర్ రేట్ వరకు భారీగా చేపట్టిన నిరసన ర్యాలీకి మద్దతుగా జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ పక్షనా మద్దతు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య చాకలి కులానికి చెందిన వారిని గుడిలోకి వెళ్ళానియ్యకుండా దాడి చేసి పసిబిడ్డను కాలితో తన్ని చంపిన నిందితులపై ఎందుకు మర్డర్ కేసు నమోదు చేయలేదు అని డిమాండ్ చేసారు. ఈ ఘటన చాలా దురదృష్టకరం సమాజం తలదించుకునే ఘటన మరణించిన పచ్చిపాపకు నివాళులు అర్పిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కురువ పల్లయ్య మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో అకారణంగా చాకలి చంద్రకళ మహిళా కుటుంబం పైన దాడి చేసి పాప కారణానికి కారకులైన 8 మంది కాంగ్రెస్ గుండాల పైన మర్డర్ కేసు నమోదు చేసి తక్షణమే రిమాండ్ చేయాలని అని అన్నారు. అధికార బలం కులాహంకారంతో కాంగ్రెస్ సర్పంచ్ తో పాటు అతని వర్గీయలు దాడి చేయడం చాలా అత్యంత బాధాకరం అని అన్నారు. కాంగ్రెస్ పాలనఅంటే నే అరాచకం. బాధ్యుల పట్ల రక్షణ కల్పించాల్సిన పోలీసు వ్యవస్థనే ఇంతవరకు నిందితులను పై మర్డర్ కేసు నమోదు చేయకపోవడం అంటే కాంగ్రెస్ నాయకులకు వత్తాసు పలకడమే అని అన్నారు. పోలీస్ వ్యవస్థ పైన ప్రజలకు సామాన్యులకు ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యుల పట్ల న్యాయం చేయాలని అన్నారు. తక్షణమే మరణించిన పసిపాపకు కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని మరియు ఆ కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు పార్టీల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బేతిగల్‌లో ఘనంగా గ్రామ దేవతల బ్రహ్మోత్సవాలు..

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 23( తెలంగాణ పత్రిక)



వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో భూలక్ష్మి, మహాలక్ష్మి, పోచమ్మ దేవతల ప్రతిష్టాపన ప్రథమ వార్షికోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం నాటి రెండో రోజు వేడుకల్లో భాగంగా అర్చకులు నరసింహాచార్యుల ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యహవాచనం, రక్షాబంధనం, అంకురార్పణ మరియు మండప ఆరాధన వంటి ప్రత్యేక క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు.గ్రామ ఆడబిడ్డలు, మహిళలు మంగళహారతులతో తరలివచ్చి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మహా అన్నదాన ప్రసాదరణ నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

తెలంగాణ పత్రిక
మంగళవారం, ఫిబ్రవరి 24 2026 కరీంనగర్


# అల్లం స్వప్న బాలకిషన్ రెడ్డి సౌజన్యంతో ప్రభ బండి ఏర్పాట్లు

పరకాల గీసుకొండ ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక

కొమ్మాలగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు జాతర సందర్భంగా అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి సౌజన్యంతో ముమ్మరంగా ప్రభ బండి ఏర్పాట్లు ప్రారంభం గీసుగొండ మండలంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో శ్రీ విశ్వావసు నామ సంవత్సర బ్రహ్మోత్సవాలు, జాతర మహోత్సవాలు ఈ సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించబడనున్నాయి.గ్రామమంతా ఇప్పటికే ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయి, భక్తి శ్రద్ధలతో ఉత్సవాల కోసం సిద్ధమవుతోంది. 23-02- సోమవారం రాత్రి 8:00 గంటలకు ఆధ్యయనోత్సవంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. తేది 03-03-2026 మంగళవారం రోజున జాతర బండ్లు తిరుగుట ప్రధాన కార్యక్రమంగా నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు పాల్గొనేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.జాతర వైభవాన్ని మరింత ప్రతిష్టాత్మకంగా చాటిచెప్పేందుకు ప్రభ బండి ఏర్పాట్లను ఈరోజు నుంచి ముమ్మరంగా ప్రారంభించారు. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచే ఈ ప్రభ బండిని అత్యంత ఆకర్షణీయంగా, సుమారు 54 అడుగుల ఎత్తుతో నిర్మిస్తున్నారు. అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి సౌజన్యంతో సిద్ధమవుతున్న ఈ ప్రభ బండి జాతర మహోత్సవాలకు ప్రత్యేక శోభను చేకూర్చనుంది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందుతున్న ఈ ప్రభ బండి జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్, అల్లం మర్రెడ్డి, రడం భరత్, డోలె చిన్ని సమక్షంలో రూపుదిద్దుకుంటోంది. గ్రామ యువత, నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని పనులను వేగవంతం చేస్తున్నారు.కార్యక్రమంలో కొమ్మాల గ్రామ సర్పంచ్ యమున ప్రవీణ్, దస్రుతండా సర్పంచ్ అమృత బిక్షపతి,మనుగొండ



సర్పంచ్ పేర్ల శ్రవణ్,తుప్పరి వికాస్, మదాసి రాంబాబు,దస్రుతండామాజీ సర్పంచ్ రవి, మాజీ ఉపసర్పంచ్ ధోనికే కొమురయ్య, నంద నాయక్ తండ గ్రామ పార్టీ అధ్యక్షుడు నరేష్, వాంకుడోతూ తిరుపతి, గుగులోతు రాజు, బాదావత్ బాలాజీ, బోనగాని రాజ్ కుమార్, ఎడ్ల బాబు, బానోతు శ్రీనివాస్, వాంకుడోతు రాజు, కంద్రు మాధవ రావు, మండల రవి, దూల మహేందర్, ధరం సోత్ వీరన్న, బాదావత్ కృష్ణ, బాదావత్ నరసింహ,బానోతు రమేష్, వంకాడోతూ రాజు, పిన్నిట్టి మోహన్ రెడ్డి,అఖిల్ రెడ్డి, అక్రం, అలీఫ్ పాషా,తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జాతర ఏర్పాట్లలో భాగస్వాములయ్యారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కృపాకటాక్షాలతో ఈ బ్రహ్మోత్సవాలు,జాతర మహోత్సవాలు విజయవంతంగా, శాంతియుతంగా, భక్తి ప్రపత్తులతో కొనసాగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

- ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ
- ఇంటర్ పరీక్షల కోసం 22 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి
- పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి
- ఇంటర్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ,ప్రతినిధి ఫిబ్రవరి 23 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై అదనపు కలెక్టర్‌లు జె.అరుణ శ్రీ, డి.వేణులతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు . జిల్లాలో జనరల్, వోకేషనల్ కలిపి మొత్తం 10367 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారని, వీరి కోసం 22 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని, పరీక్ష కేంద్రాలలో కొంతమంది ముందస్తుగానే సెల్ ఫోన్లు, స్టడీ మెటీరియల్ పెట్టుకునే అవకాశం ఉంటుందని, పరీక్షల కంటే ముందే పూర్తి స్థాయిలో పరీక్ష కేంద్రాన్ని ఒకసారి చెక్ చేసుకోవాలని కలెక్టర్ చూపించారు.పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల వరకు ఎటువంటి పార్కింగ్ పెట్టవద్దని కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా



చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్‌లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్‌లలో స్పెషల్ బస్సులు నడపాలన్నారు. పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్న పత్రాల కవర్ సీళ్లు ఓపెన్ చేయాలని, ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కల్పన, పెద్దపల్లి ఆర్డిఓలు గంగయ్య, సురేష్,ఏసీపీ జి. కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్ ,రమేష్ సంబంధిత అధికారులు, చీఫ్ సూపరెండెంట్ లు,తదితరులు పాల్గొన్నారు.

# విజేత ' ప్రసంగి ' రాష్ట్ర స్థాయి నృత్య పోటీలలో విద్యార్థుల జయకేతనం

- జమ్మికుంట ప్రఖ్యాతి నిలబెడుతున్న స్టూడియో.

హుజురాబాద్ ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్‌లోని రెయిన్ స్టార్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి నృత్య పోటీలలో జమ్మికుంటకు చెందిన ప్రసంగి డాన్స్ స్టూడియో, ఫిట్‌నెస్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ చాటుతూ.. విశేష విజయాలు సాధించారు. జూనియర్ డ్యూయెట్ విభాగంలో ప్రకృతి, రసజ్ఞ ప్రథమ స్థానం పొందగా, జూనియర్ ఫోక్ సోలో విభాగంలో ప్రకృతి ప్రథమ స్థానం సాధించింది. జూనియర్ వెస్ట్రన్ సోలో విభాగంలో రసజ్ఞ తృతీయ బహుమతి అందుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ ,మేజిస్ట్రేట్ పమెలా సత్పతి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మహేశ్వర్ , అలాగే ప్రత్యేక అతిథిగా జబర్దస్త్ టీమ్‌కు చెందిన జీవన్ హాజరై విద్యార్థులను అభినందించారు.న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన సర్వేష్ , ఉమా మహేశ్వర్, నక్క అశోక్ మాట్లాడుతూ..“జమ్మికుంట పేరు ప్రతిష్టలను నిలబెట్టారు. మీరు ఎక్కడికి వెళ్లినా విజయాలు మీ సొంతం అవుతాయి” అని ప్రశంసించారు.ప్రసంగి డాన్స్ స్టూడియో, ఫిట్‌నెస్ సెంటర్ డైరెక్టర్ శ్రీలత మాట్లాడుతూ.. విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. జమ్మికుంటలో స్థాపించిన ఈ సంస్థ ద్వారా అనేక మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులను చేర్పించి, ఉన్నత స్థాయికి తీర్చిదిద్దేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.




ఈ సందర్భంగా మాస్టర్ ప్రసంగి, మాస్టర్ రాజు (రాజేష్)ని ఘనంగా సన్మానించారు. ఏప్రిల్ 1 నుంచి సమ్మర్ క్యాంప్ ఉంటుందని, జమ్మికుంట పట్టణ, పరిసర ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలను చదువుతో పాటు వారికి ఇష్టమైన నృత్యం, డ్యాన్స్ ఇతరాలలో ప్రోత్సహించాలని ప్రసంగి డ్యాన్స్ స్టూడియో ప్రొప్రైటర్ శ్రీలత తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక. వివో.భవనాలు

చేగుంట ఫిబ్రవరి 23 ( తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళలకోసం ప్రతి గ్రామానికి వివో మహిళ భవనాలు నిర్మించాలని తీసుకున్న నిర్ణయాన్ని పాటిస్తూ చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో 10 లక్షలతో మంజూరు చేసిన వివో మహిళ భవనం భూమి పూజ చేసిన మన ప్రియతమ నాయకులు దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు ఎన్నో రకాలుగా మేలు జరుగుతున్నాయని తెలియజేశారు ఇట్టి ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ కోమల జ్యోతి రాంరెడ్డి,ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్, ఎఎంసి డైరెక్టర్లు స్టాలిన్ నర్సింలు,ఫకీర్ నాయక్, అన్నం ఆంజనేయులు,మోజమిల్, బాల్ రెడ్డి, వడియారం సర్పంచ్ సాయి కుమార్ గౌడ్, వార్డు సభ్యులు.ఎగ్గడి నవీన్.బెస్త నవీన్.చాకలి శ్యామల. నీల మణెమ్మ. కుమ్మరి రమ్య, నెల్లూరి లక్ష్మి మరియు గ్రామ. సెక్రెటరీ చంద్రశేఖర్. సీసీ రామస్వామి.సి ఏలు ప్రభాకర్. నవీన్ వివోలు మహిళాలు గ్రామ కాంగ్రెస్ నాయకులు,మండల కాంగ్రెస్ నాయకులు రాంపూర్ మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్, సతీష్, సంద్రుగు శ్రీకాంత్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, మండల మైనారిటీ నాయకులు ఎండి నదీమ్ అలీ, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి

- స్వేరోస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మంద శ్యామ్



నర్సంపేట/దుగ్గొండి/ ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలంలోని విద్యార్థినిలు ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకు సాగాలని, ఒత్తిళ్లను అధిగమించాలని స్వేరోస్ రాష్ట్ర నాయకులు మంద శ్యామ్ అన్నారు. సోమవారం రోజు దుగ్గొండి మండలం లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్ లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు. స్వేరోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దూడల సిద్దు వరంగల్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ బందెల తేజస్విని, స్వేరోస్ వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీ అంబాల అఖిల్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిళ్లు ఆందోళనకు గురి కావద్దని విద్యార్థినిలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ మంజుల, సీ ఆర్ టి లు శ్రావణి స్పందన, సంధ్య, అనూష స్రవంతి,లావణ్య విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నూతన వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

- మొదటి విడత శిక్షణ తేది:23:02:2026 నుండి 27:02:2026 వరకు
- రెండవ విడత శిక్షణ తేది:02:03:2026 నుండి 06:03:2026 వరకు జరుగును



భిక్కనూరు ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండల కేంద్రంలో గల రైతు వేదికలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు మొదటి విడత శిక్షణ తరగతులను సోమవారం తేదీ 23 నుండి 27 వరకుజరుగు 5 రోజుల పాటు శిక్షణ తరగతులను ప్రారంభించారు, ఈ క్రమంలో మండల పరిషత్ అధికారి రాజ్ కిరణ్ రెడ్డి పాల్గొని వార్డు సభ్యుల విధివిధానాలను వారి విధులు అధికారాలు, గ్రామపంచాయతీ సమావేశంలో వారి పాత్ర గ్రామసభలో వారి యొక్క విధివిధానాలను తెలుపుతూ ఎన్నుకోబడిన వార్డులలో వారు నిర్వహించే బాధ్యతల గురించి క్లుప్తంగా తెలియపరిచారు,ఈ శిక్షణ తరగతులకు శిక్షణ పొందిన టి,ఓ,టి లు పాల్గొన్నారు, మండలంలోని 9 గ్రామాలు అంతంపల్లి, భిక్కనూరు,బస్వాపూర్, గుర్జకుంట,బాగిర్తిపల్లి, ఇస్సన్నపల్లి,జంగంపల్లి, కాచాపూర్, అయ్యవారిపల్లి గ్రామాల 96 వార్డు సభ్యులు/సభ్యురాలు పాల్గొన్నారు, వారికున్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ క్రమంలో మండల పరిషత్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి నూతన భవనం కోసం కంపచట్లను తొలగించిన మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు



వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23

ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో 9, 10వ వార్డులలో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీను వాసులు వార్డ్ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బందితో కలిసి అంగన్వాడి అస్పాపూర్ణంగా ఉన్న నూతన భవనాన్ని నిర్మించాలని కంపచెట్లను తొలగించి ఆవరణలో పరిశుభ్రంగా ఉండాలని చెత్తాచెదారాన్ని తొలగించి కంపచర్లను తొలగించే కార్యక్రమాన్ని నూతనగా ఎన్నికైన కౌన్సిలర్ల సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి రాజేష్ వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు మాట్లాడుతూ మన గ్రామంలో ప్రతి వార్డు మనము దగ్గర ఉండి పరిశుభ్రంగా ఉంచుకోవాలని వేసవి కాలంలో నీటి కొరత లేకుండా ప్రతి ఒక్క కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు ఆత్మకూరు అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సద్దల తులసి వెంకట్ రాములు జుబేదాబేగం రఘు జగదీష్ అనిల్ రాజు శివ శంకరు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం

# గుడుంబా స్థావరాల పై పోలీస్ దాడి

**- నిషేధితగుడుంబా స్వాధీనం, నిందితుడి అరెస్టు రిమాండ్ తరలింపు**



**ఆత్మకూర్ ఫిబ్రవరి 23, (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గుడుంబా తయారీ, విక్రయాలపై పోలీసులు దాడి నిర్వహించి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సిఐ సంతోష్ తెలిపారు. సోమవారం ఆత్మకూరు ఎస్ఐ పి. తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు అక్కంపేట గ్రామంలో దాడి చేపట్టారు. నందిగాం వాసి పోరిక మురళి ప్రస్తుతం అక్కంపేటలో అద్దె ఇంట్లో నివసిస్తూ గుడుంబా అక్రమంగా తయారు చేసి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. దాడి సమయంలో నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, తెలంగాణ ప్రభుత్వ నిషేధిత గుడుంబాను తయారు చేసి అమ్ముతున్నట్లు తెలిపారు. 10 లీటర్ల గుడుంబా ఉన్న ఒక ప్లాస్టిక్ క్యాన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ తరలించామని సిఐ సంతోష్ తెలిపారు. గతంలో మురళి మీద గతంలో రెండు గుడుంబా కేసులు కూడా నమోదైనట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ సంతోష్ మాట్లాడుతూ గుడుంబా తయారీ, విక్రయాలలో పాల్గొనే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు పోలీసులు హెచ్చరించారు. ఈ దాడుల్లో ఆత్మకూరు ఎస్.ఐ.లు తిరుపతి ,సతీష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక**

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ



ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 44 దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధించిన అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఆయా దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు జాప్యం చేయక తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారం లో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్యగౌడ్ నుబీసీసంఘం నేతలు శాలువాతో ఘన సన్మానం..!



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక:**

భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ గా ఇటీవల నియమితులైన బుర్ర కొమురయ్య గౌడ్ ను కలిసిన బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కమిటీ భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో జరిగిన ఎన్నికల్లో భాగంగా 2 వార్డు నుండి ఎన్నికై మున్సిపల్ చైర్మన్ గా నియమితులైన బుర్ర కొమురయ్య గౌడ్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు భీమనాథుని సత్యనారాయణ, ఖ్యాతరాజ్ సతీష్ కలిసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భీమనాథుని సత్యనారాయణ మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న 30 వార్డుల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం రానున్న వేసవికాలం దృష్ట్యా మంచినీటి సరఫరా మరియు పట్టణంలోని కోతుల కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించే విధంగా ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని ఆదర్శ భూపాలపల్లి మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కొమురయ్య గౌడ్ చొరవ తీసుకోవాలని కోరారు. 30 వార్డుల్లో పర్యటించి వార్డుల్లో పేరుకుపోయిన సమస్యలను తెలుసుకొని పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తారని ఆశాభాగం వ్యక్తం చేశారు.

# మేజర్ పంచాయతీ పరిధి మధ్యలో గల డంపింగ్ యార్డ్ తొలగించాలి

**- సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్.**

**చర్ల (తెలంగాణ పత్రిక) 23 ఫిబ్రవరి**



చర్ల 2011 సం నుండి సిపిఎం పార్టీ అధ్యర్యంలో చర్ల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో సాయి నగర్ కాలనీ రాజయ్య నగర్ విజయకాలనీ ల మధ్యలో గల అక్కడ డంపింగ్ యార్డ్ తీసివేయలి అని వినతి పత్రాలు ధర్నాలు చేయటం జరిగింది అప్పటినుండి అధికారులు మాటకారులు చేతతో కానీ 2026 సంవత్సరం నాటికి కూడా డంపింగ్ యార్డ్ ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు కావున 23/02/2026 న సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ తొలగించాలని ఆందోళన చేయటం ధర్నా చేయటం జరిగింది చర్ల మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ గారి వచ్చి ఈ డంపింగ్ యార్డ్ గురించి మేము అధికారం దృష్టికి తీసుకొని వెళ్తున్నామని చెప్పారు కానీ సిపిఎం పార్టీ మండల కమిటీ కార్యదర్శి మచ్చ రామారావు గారు మాట్లాడుతూ 2011 నుండి 2026 వచ్చినా కూడా డంపింగ్ యార్డ్ గురించి పెద్దగా పట్టించుకునే పరిస్థితి లేదు అధికారుల దగ్గర ప్రభుత్వం దగ్గర ఇట్టి విషయమై తీసుకొని వెళ్లే పరిస్థితి లేదు అని చాలా ఆవేదన చెందారు డంపింగ్ యార్డ్ పక్కనే వైకుంఠ శవయాత్ర గా వెళ్లిన వాళ్ళు గానీ ఇక్కడ చుట్టు ప్రక్కలా ఉన్న ప్రజలు డంపింగ్ యార్డ్ వచ్చే తీవ్రమైన స్మెల్ కి పొగకు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారు ఇక్కడ ఉన్నా చుట్టుపక్కన ఉన్న ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఎక్కడ ఉన్న తీవ్ర మైన డంపింగ్ యార్డ్ వచ్చే పొగకు ఇక్కడ ఉన్న ఇళ్లలో ఉన్న చిన్న పిల్లల గాని ముసలి వాళ్ళ గాని ఆ స్మెల్ కి ఆ వచ్చే వాసనకు పొగకు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా అక్కడ ప్రజల ఆరోగ్యం పరిస్థితి తీవ్రంగా ఉందని డంపింగ్ యార్డ్ తొలగించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేస్తుంది లేనియెడల డంపింగ్ యార్డ్ తీసి వెయ్యకపోతే అక్కడి నుంచి తొలగించకపోతే దశలవారీగా ఆందోళనలో ధర్నాలు చెయ్యడానికి సిద్ధంగా ఉందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అన్నారు అందుకు గాను అక్కడ ఉన్నటువంటి గ్రామస్తులు అందరూ సహకారం ఉందని కూడా అధికారులను హెచ్చరించారు అక్కడ ఉన్న ప్రజలు కూడా సహకరిస్తున్నారు అని అన్నారు. సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పొడుపు గంటి సమ్మక్క. పామలా బాలాజీ .దీ. నవీన్ గారు. నక్క అమ్మాజీ. గడ్డం సరిత గడ్డం రమాదేవి ఓంఓరాం సౌందర్య. ఓంఓ రాం సౌజన్య కాండీలా పోశలు చినిగిరి రమణ.

# 10 తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక :**




జిల్లాలో జరిగే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణకు పకడ్బందీ గా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో 10వ తరగతి పరీక్షలు నిర్వహణపై విద్యాశాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, వైద్య, సమాచార, పంచాయతి రాజ్, రవాణా, విద్యుత్తు, ఆర్టీసీ, ట్రెజరి, పోస్టల్, మున్సిపల్ అధికారులతోసమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 2026లో పరీక్షలు నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వ పరీక్షల నియంత్రణాధికారి, హైదరాబాద్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలు 14-03-2026 నుండి 16-04-2026 వరకు జరుగనున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షల నిర్వహణలో ఎటువంటి అంతరాయం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు.పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా చర్యలు, రవాణా సౌకర్యాలు, వైద్య సదుపాయాలు, విద్యుత్ సరఫరా, ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రత తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీస్ బందోబస్తు మధ్య ప్రశ్న, జవాబు పత్రాలు తరలించాలని సూచించారు. జిల్లాలో 21 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహణకు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పర్యవేక్షణకు ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలు మూసి వేయాలని,144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో అత్యవసర సేవలకు వైద్య కేంద్రాలు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని, అలాగే 108 వాహనాలు, ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వార్డులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి అనువుగా అదనపు బస్సులు నడపాలని తెలిపారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని పంచాయతి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఏఎస్పి నరేష్ కుమార్, డీఈఓ రాజేందర్, వైద్యాధికారి మధుసూదన్, ఆర్టిఓ సంధాని, ఆర్టీసీ డిఎం ఇందు, డిపిఓ శ్రీలత, విద్యుత్, పోస్టల్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రింగ్ బస్తీలో పంచముఖ హనుమాన్ ఆలయ విగ్రహ ప్రతిష్ఠ

**- పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23:**



ధైర్యం, సేవాభావానికి పంచముఖ హనుమాన్ నిదర్శనమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ రింగ్ బస్తీలో సోమవారం నూతనంగా నిర్మించిన పంచముఖి హనుమాన్ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆలయాన్ని సందర్శించి పంచముఖ హనుమాన్ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంచముఖి ఆంజనేయస్వామి ధైర్యానికి, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. కాలనీవాసులంతా ఐక్యతతో కలిసి దేవాలయ నిర్మాణం వంటి పవిత్ర కార్యక్రమాన్ని చేపట్టినందుకు దేవాలయ కమిటీ సభ్యులను, స్థానికులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, ఆదర్శ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాపులు గౌడ్, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు ఆది యాదగిరి, సంయుక్త కార్యదర్శి శ్రావణ్, అసోసియేషన్ సభ్యులు గని, శ్రీనివాస్, బాబు గౌడ్, మల్లేష్ గౌడ్, సాజిద్, బండ మహేందర్, మహమూద్, మెట్ల శీను, నాగరాజ్, అంజయ్య, విగ్నేష్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో తగ్గని ఉద్రిక్తత

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం ఆయన పోలీసుల బందోబస్తు నడుమ గృహ నిర్బంధంలో ఉండగా.. డాక్టర్లు ఆయన ఇంటికి వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షలు చేశారు. కామారెడ్డి నియోజకవర్గంలో భూ వివాదానికి సంబంధించి జరుగుతున్న గొడవ.. సవాళ్లు, ప్రతి సవాళ్లకు దారితీసింది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే ఆరోగ్యం పై బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు తెలిపారు. అయితే మరికొన్ని రోజుల పాటు ఆయనకు విశ్రాంతి అవసరమని సూచించారు. ఇదిలావుంటే కామారెడ్డిలో ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతోంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నేతల మధ్య సవాళ్ల నేపథ్యంలో స్థానికంగా హైటెన్షన్ వాతావారణం నెలకొంది. సోమవారం జిల్లా కలెక్టర్‌తో బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి భేటీ కావాలనుకున్నారు. తనపై చేసిన ఆరోపణల నేపథ్యంలో అందుకు సంబంధించిన సాక్ష్యాలు తీసుకురావాలంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన సవాల్ విసిరారు. ఈ సవాల్‌ను కాంగ్రెస్ నేతలు స్వీకరించారు. అందుకు సంబంధించిన సాక్ష్యాలను కలెక్టర్ వద్దకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. మరోవైపు డిగ్రీ కాలేజీ భూముల విషయంలో తాను అవినీతి చేసినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని వెంకట రమణారెడ్డి ప్రకటించిన విషయం విదితమే. రాజీనామాకు సిద్ధం కావాలంటూ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భూములపై స్పష్టత ఇవ్వాలంటూ అధికారులను బీజేపీ డిమాండ్ చేసింది. ఇలా ఇరు పార్టీనేతల విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకోవడంతో కామారెడ్డిలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నేపథ్యంలో పోలీసులు వెంటనే అలర్ట్ అయ్యారు. ఇరు పార్టీల నేతలను కలెక్టర్ కార్యాలయానికి పోలీసులు వెళ్లనిస్తారా? లేదా? అన్నదానిపై ఉత్కంఠ నెలకొంది. బీజేపీ ఎమ్మెల్యేకు మద్దతుగా కామారెడ్డి వెళ్లేందుకు యత్నించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావును పోలీసులు ఆదివారం హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం ఆయన్ను అదుపులోకి తీసుకుని బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదే విధంగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కామారెడ్డి వెళ్తుండగా.. ఆయన్నూ పెద్దశంకర్‌పేట వద్ద అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించిన విషయం విదితమే.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# జర్నలిస్టుల అభినందనలు స్వీకరించిన కౌన్సిలర్ ఉమా అంజన్ గౌడ్

**– భారీ మెజార్టీతో గెలుపొందిన 30వ వార్డు ప్రజాప్రతినిధికి శుభాకాంక్షలు**

**కోదాడ : ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక)**

కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో 30వ వార్డు కౌన్సిలర్‌గా భారీ మెజార్టీతో విజయం సాధించిన కారింగుల అంజన్ గౌడ్ సతీమణి ఉమా అంజన్ గౌడ్‌ను కోదాడ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసిఅభినందించారు. పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ, అంజన్ గౌడ్ జర్నలిస్టుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పోరాడిన వ్యక్తి అని ప్రశంసించారు. అదే స్ఫూర్తితో ఉమా అంజన్ గౌడ్ కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా జర్నలిస్టుల సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో రాజకీయాల్లో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని పారదర్శక పాలన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు నారప రాజు హరికిషన్, బంకా వెంకటరత్నం, వంగవీటి శ్రీనివాసరావు, కోట రాంబాబు, బాదే రాము, కొలిచలం నరేష్, పగడాలవాసు, బండి శ్రీను, జూలూరి బసవయ్య, తునగర్ సైదులు, శివ, చరణ్ తదితరులు



పాల్గొన్నారు.

# కామారం గ్రామములో పాత టైర్ల నుండి ఆయిల్, పౌడర్ తయారీ కంపెనీ స్థాపన అడ్డుకోవాలి

**– ప్రజావాణిలో శంకరంపేట (ఆర్)మండలం కామారం గ్రామస్థుల వినతి**

**వెల్దుర్తిమండల ప్రతినిధి, ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక)**

కామారం గ్రామములో పాత టైర్ల నుండి ఆయిల్, పౌడర్ తయారీ కంపెనీ స్థాపన అడ్డుకోవాలి అని మెదక్ జిల్లా శంకరంపేట (ఆర్)మండలం కామారం గ్రామ సర్పంచ్ గడ్డం సుజాత ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గం సభ్యులు మరియు గ్రామస్తులు కలిసి ఈరోజు మెదక్ కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకొని అదనపు కలెక్టర్ నగేష్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిధిలో సర్వే నెం. 103లో వాహనాల పాత టైర్లను కరిగించి ఆయిల్ మరియు పౌడర్ తయారు చేసే కంపెనీ స్థాపనకు భూమిని చదును చేసి పునాదులు వేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ స్థలం సమీపంలో రెండు చెరువులు ఉన్నాయని అన్నారు. ఈ కంపెనీ స్థాపన వల్ల పంట పొ లాలకు తీవ్ర నష్టం కలుగుతుంది అని చేపల చెరువు సంపదకు ప్రమాదం ఏర్పడుతుంది అని , పక్షులు , జీవజాతులు నష్టపోతాయి ,భూగర్భజలాలు కాలుష్యానికి గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని గతంలో ఇలాంటి ఒక కంపెనీ గ్రామ శివారులో ఉండి, దాని వల్ల ఆరోగ్యపరమైన మరియు పర్యావరణపరమైన సమస్యలు ఎదుర్కొన్నాము అని అన్నారు. ఈ కంపెనీ స్థాపనకు ఏకగ్రీవంగా గ్రామస్తుల అందరు వ్యతిరేకిస్తున్నాము



అని, సంబంధిత సంస్థకు అనుమతులు ఉన్నాయని చెప్పి మమ్మల్ని భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు అని తెలిపారు. అందువల్ల ఈ అంశం పై తక్షణ విచారణ జరిపించి, అనుమతులు ఉన్నట్లయితే వాటిని రద్దు చేయాలని , జరుగుతున్న నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని, గ్రామ ప్రజలకు న్యాయం చేయవలసిందిగా వినయ పూర్వకంగా కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో కామారం గ్రామ సర్పంచ్ గడ్డం సుజాత , గ్రామ పాలకవర్గ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చెత్త తరలింపులో జాప్యం తగదు ప్రసాద్ రాజు

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23:**

నిజాంపేట సర్కిల్ పరిధిలో చెత్త సేకరణ, తరలింపు వ్యవస్థలో పారదర్శకత లేకపోవడం వల్ల ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని బాచుపల్లి బీజేపీ అధ్యక్షులు ప్రసాద్ రాజు ఆందోళన వ్యక్తం చేశారు. నిజాంపేట సర్కిల్ పరిధిలో చెత్త సేకరణ, తరలింపులో స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం వల్ల షిఫ్టింగ్ యార్డ్ వద్ద చెత్త పేరుకుపోయి, పరిసర ప్రాంతాల్లో తీవ్ర అసౌకర్యాలు నెలకొంటు న్నాయని భారతీయ జనతా పార్టీ బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ ప్రాంతానికి ఇరువైపులా రోడ్ల పక్కన చెత్త నిల్వలు వేయడం వల్ల దోమల బెడద పెరిగి, ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడు తోందన్నారు. అలాగే ట్రాఫిక్ సమస్యలు కూడా తీవ్రంగా మారుతున్నాయని తెలిపారు. సాయి నగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల్లో ప్రజలు రోడ్లపైనే చెత్త వేయడం, చెత్తను సమయానికి తరలించక పోవడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారిందని అన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు నిజాంపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెత్త తరలింపు కాంట్రాక్టర్ల టెండర్ల గడువు ముగిసినా కొత్త టెండర్లు ఖరారు చేయకపోవడం వల్ల తీవ్ర జాప్యం జరుగుతోందని ఆరోపించారు. చెత్త సేకరణ, నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, ప్రజల నుంచి వసూలు చేసే చార్జీల్లో అసమానతలు ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ పక్కనే



కాలేజీ భవనం నిర్మాణం పూర్తవుతున్న నేపథ్యంలో, రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని షిఫ్టింగ్ యార్డ్‌ను వెంటనే అక్కడి నుంచి తరలించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం షిఫ్టింగ్ యార్డ్ వద్ద పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, రోడ్ల పక్కన చెత్త పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ తరఫున కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతినగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, బాచుపల్లి ప్రధాన కార్యదర్శులు నారాయణమూర్తి, గజ్జుల సంతోష్, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, కోశాధికారి ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా ప్రజల గొంతుకగా నిలవాలి డాక్టర్.వ్యాసభట్ శ్రీవాణి చౌదరి






**– తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరం ఫౌండర్, చైర్ పర్సన్**

**– ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఘన సన్మానం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక**

ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిక్ ఫోరం ఫౌండర్, చైర్ పర్సన్ డాక్టర్. వ్యాసభట్ శ్రీవాణి చౌదరి ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్.వ్యాసభట్ శ్రీవాణి చౌదరి మాట్లాడుతూ, “సమాజంలో ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకం. ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజల గొంతుకగా నిలబడాల్సిన బాధ్యత మీడియా పై ఉంది. ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీ సభ్యులు సామాజిక బాధ్యతతో ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల పై అవగాహన కల్పించడంలో మీడియా సహకారం చాలా అవసరం. ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించి మీడియా ప్రతినిధులు ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా సహకరించాలని కోరుకుంటున్నాను. ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ చేసే మంచి కార్యక్రమాలకు నా పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది”అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ కు ఘనంగా సన్మానం..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక :**

భూపాలపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఛాంబర్ లో సోమవారం అధికారంగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో పదవి బాధ్యత తీసుకున్న తదుపరి, కౌన్సిలర్ మరియు కాంగ్రెస్ పట్టణ యూత్ నాయకులు, మరియు డీసీబీ బ్యాంక్ ఆఫీసర్స్ మున్సిపాలిటీ నూతన వైస్ చైర్మన్అంబల శ్రీనివాసును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు. వైస్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ 30వార్డులకు ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకుని రాండి... వచ్చిన వెంటనే మన శాసనసభ్యులు తెలియజేసి వెంట పరిష్కరించేలా చేస్తానని ఆయన తెలిపారు.

# చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డలో సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక**

చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్లోని బీరప్ప గడ్డ లక్ష్మీ నరసింహ ఆలయం ఎదురుగా ఉన్న వీధులలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లోని అన్ని ప్రాంతాలలో సాంక్షన్ అయిన సిసి రోడ్డు పనులను దశల వారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, పెండింగ్ లో ఉన్న శాంక్షన్ కావలసిన మిగతా పనులను కూడా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని తెలుపుతూ, సిసి రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగమ అధికారులు కూడా నిర్మాణ సమయంలో తప్పకుండా సిసి రోడ్డు పనులను పర్యవేక్షించాలని అన్నారు కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల రెడ్డి ,కోకొండ జగన్,గోవు ఆనంద్, ఇంద్రసేనారెడ్డి, బాలు, బస్తీ వాసులు బాలరెడ్డి, భాస్కర్ రెడ్డి ,చంద్రమౌళి , లక్ష్మమ్మ, పార్వతమ్మ, రేణుక, సుజాత,వనజ, సరస్వతి, బాలు మొదలగువారు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ టాపర్లను అభినందించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.

**కోదాడ : ఫిబ్రవరి 23(తెలంగాణ పత్రిక)**



జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో 99. 56 పర్సంటైల్ సాధించిన రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ విద్యార్థులు ముక్కా చరణ్ సాయి గౌడ్, ఐ. కృష్ణ చరణ్, (95.63,) సిహెచ్ భాను శంకర్, (94.78) విజయ్ చరణ్ (92.52),, జె ప్రవీణ్ (92.16 ) లను సోమవారం క్యాంప్ ఆఫీసు నందు ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి ప్రత్యేకంగా అభినం దించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో కోదాడ లాంటి పట్టణం నుండి విద్యార్థులు మెరుగైన ర్యాంకులు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు ఈ కళాశాల నుండి పలువురు విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ పర్సంటైల్ సాధించి ఎన్ఐటీ , జేఈఈ అడ్వాన్స్ లో ప్రవేశానికి అర్హత సాధించడం గర్వకారణమని జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలకు కూడా ఇదే స్ఫూర్తితో సిద్ధమై మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో విద్యా సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, కె.శివశంకర్, గద్దెసతీష్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాదాపురం పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక



దేవరుప్పుల, ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక):

మండలంలోని మాదాపురం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి రిత్విక్ ప్రతిభాపాటవ పోటీలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. జనగామ జిల్లాలోని శామీర్ పేట ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రతిభాపాటవ పోటీలలో మాధాపురం ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి ధరావత్ రిత్విక్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఈ నేపద్యంలో రిత్విక్ రాష్ట్ర స్థాయి ప్రతిభాపాటవ పోటీలకు ఎంపికయ్యాడు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సైన్స్ అధికారి సి హెచ్ ఉపేందర్, జిసిడివో గౌసియాబేగం హాజరయ్యారు. ఈ సందర్భంగా టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు భౌతిక శాస్త్ర ఫోరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస చారి రిత్విక్‌కు జ్ఞాపికను బహుకరించారు. అనంతరం రాష్ట్ర స్థాయికి ఎంపికైన రిత్విక్‌ను, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు రాయబారపు అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరగోని రమేశ్ అభినందించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు పసునూరి సోమరాజు, గౌరిశెట్టి మాధవి, వంగ శివ లింగం, బైరి అశోక్, సలాది సత్తయ్య, దివిటి వెంకటేశ్వర్లు విద్యార్థి రిత్విక్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## సౌకర్యవంతంగా నీళ్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

– సర్పంచ్ కొలుగూరి సుజాత



నర్సంపేట/దుగ్గొండి/ ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక

రేకంపల్లి గ్రామ ప్రజలకు సౌకర్యవంతంగా నీళ్లు అందించేందుకు కృషి చేస్తున్న గ్రామ సర్పంచ్ కొలుగూరి సుజాత సుమంత్ గ్రామంలో నల్లాల బావి లో మోటర్లు రిపేర్ చేయించి అలాగే గ్రామ పరిధిలో ఉన్న అన్ని బోరింగులు రిపేర్ చేయించి ప్రజలకి తాగునీరు అవసరాలకు ఇబ్బంది కలవకుండా ఎండాకాలం కూడాగ్రామ ప్రజలకు సౌకర్యవంతంగా మీరు అందించేటట్టు ఎల్లవేళలకు చేస్తానని గ్రామ అవసరాలు సమస్యలు ప్రధానం మీరు కావున గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతానని తెలియజేశారు.

## గొర్ల వేడు కొంపల్లి గ్రామాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్యాడులు పెన్నులు పంపిణీ...!

– ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్

– నాగుల అరవింద్ యువజన విభాగం అధ్యక్షులు కొండ్ర సాయి తేజ





జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక :

ఆమ్ ఆద్మీ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొంపెల్లి, గొర్ల వేడు గ్రామాలలో 10వ తరగతి వార్షిక పరీక్షలు రాయ బోతున్న విద్యార్థులకు పెన్నులు , ప్యా డ్లు లు పంపిణీ చేయడం జరిగిందని ఆమ్ ఆద్మీ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ నాగుల అరవింద్ యువజన విభాగం అధ్యక్షులు కొండ్ర సాయి తేజ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ 10 తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు బాగా రాయాలని అనేకమైన ఉన్నతమైన మార్కులతో సాధించాలని కోరారు .చదువు మన జీవితాలను మారుస్తుందని విద్యార్థులతో అన్నారు.ఉన్నత చదువు వెళ్తున్న క్రమంలో పదవ తరగతి పునాది లాంటిదని అన్నారు.మీరు మంచి మార్కుల తో మీ అమ్మనాన్నలకు ఉపాధ్యాయులకు మీ ఊరికి మంచి పేరు తీసు కొస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 27 ఫిర్యాదులు స్వీకరణ

– జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23, తెలంగాణ పత్రిక



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# వన్ హెల్త్ పైలెట్ ప్రాజెక్టు అమలుకు సంగారెడ్డి జిల్లా ఎంపిక






– వన్ హెల్త్ విధానంతో జూనోటిక్ వ్యాధుల పై ముందస్తు నియంత్రణ

సంగారెడ్డి ఫిబ్రవరి 23(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

భారత ప్రభుత్వ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ డిసీస్ ఫర్ కంట్రోల్ ( ఎన్ సి డి సి ) మరియు యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం( యు ఎన్ డి పి ) సంయుక్తంగా వన్ హెల్త్ పైలట్ ప్రాజెక్ట్ ఫీల్డ్ అసెస్మెంట్ లో భాగంగా సోమవారం సంగారెడ్డి జిల్లాను సందర్శించాయి. ఈ సందర్భంగా ఉదయం ఎన్ సి డి సి బృందం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎం. వసంత్ రావు, ఎపిడెమియాలజిస్ట్, యుఎన్‌డిపి ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిసి వన్ హెల్త్ పైలట్ ప్రాజెక్ట్ లక్ష్యాలు, అమలు విధానం, ఆయా శాఖల సమన్వయం పై చర్చించారు. తదనంతరం బృందం జిల్లా ప్రయోగశాల అయిన T-Hub ను సందర్శించి, ప్రస్తుత పరీక్షా సదుపాయాలు, డిజిటల్ రిపోర్టింగ్ వ్యవస్థలు, వ్యాధి నిర్ధారణ సామర్థ్యాన్ని పరిశీలించారు. సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి సూపరింటెండెంట్, ప్రొఫెసర్‌లతో సమావేశమై జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధుల నిర్ధారణ, నివారణ చర్యలపై సమగ్రంగా చర్చించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో వెటర్నరీ & పశుసంవర్ధక శాఖ, అటవీ/వన్యప్రాణి శాఖ, వ్యవసాయ, పంచాయతీ రాజ్ , మున్సిపల్ , చేర్పు, విపత్తు నిర్వహణ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, ఆహార భద్రత తదితర శాఖల ప్రతినిధులు, (ఇక్రిసాట్) ప్రతినిధులతో సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. పిమ్మట మంజీరా వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. వివిధ శాఖలలో ప్రస్తుతం అమలులో ఉన్న డిజిటల్ వ్యవస్థలను అధ్యయనం చేయడం, ఆసుపత్రులు మరియు ప్రయోగశాలల సామర్థ్యాన్ని అంచనా వేయడం, వన్ హెల్త్ ప్రాజెక్ట్ సమర్థవంతమైన అమలుకు అవసరమైన మౌలికవసతులు,సదుపాయాలు, సమన్వయ వ్యవస్థలను పరిశీలించడం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. జిల్లాలో వన్ హెల్త్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులను ముందస్తుగా గుర్తించి నియంత్రించడం సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. ఎం. వసంతరావు (DM&HO), డా. అతుల్ ఆనంద్ (కన్సల్టెంట్, వన్ హెల్త్ UNDP), డా. సంజీవ్ సైని (సర్వైలెన్స్ ఎన్ సి డి సి ), డా. వెట్రివేల్ (కన్సల్టెంట్ ఎంటమాలజిస్ట్), డా. సయన్ రాయ్, డా. కార్డిలియా (ఎపిడెమియాలజిస్ట్), ప్రోగ్రాం ఆఫీసర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ హెచ్‌ఎండిఏ లేఔట్ లో పారిశుద్ధ్యం వీధిదీపాలు,రోడ్లు సమస్యలను పరిష్కరించండి

– జిహెచ్‌ఎంసి అదనపు కమిషనర్ (పారిశుద్ధ్యం& రవాణా) జనాబ్ సీ.ఎన్ రఘు ప్రసాద్ కు వినతి పత్రం

– భగయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక



ప్రతి సోమవారం కమీషనర్ ఆఫీసులో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న వినతులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తున్న అధికారుల సమక్షంలో నేడు ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు లేఔట్‌లో ఉన్నటువంటి సమస్యలు పారిశుధ్యం రోడ్లపై ఎక్కడికక్కడ చెత్త పేర్కొని తద్వారా విపరీతమైన దోమల బెడదతో నివాసతులు విపరీతమైన ఇబ్బందులు పడుతూ... డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధుల బారిన పడుతున్నారని అదేవిధంగా లేఔట్ లో వీధిదీపాలు లేక రాత్రి సమయంలో ప్రతిరోజ్లో మద్యం సేవిస్తూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, లేఔట్ లో ప్రతి రోడ్డు గుంతల మయంగా తయారై వాహనదారులు నరకయాతన అనుభవిస్తూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని తెలియజేస్తూ వినతి పత్రం అందిస్తూ..వినతి పత్రాల ద్వారా ఇలాంటి వినతులు సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలలో అనేకసార్లు విన్నవించుకున్న నిమ్మకు నీరెత్తినట్లువ్యవహరిస్తున్నారని.ఇకనైనా కనీస మౌలిక వసతులను కల్పించాలని కోరడం జరిగింది.అదేవిధంగా ఇటీవల కాలంలో ఉప్పల్ లో లక్ష్మారెడ్డి కాలనీ,సూర్య నగర్ కాలనీ,రాజ్ నగర్ కాలనీ, పలు కాలనీలలో కొత్తగా సీసీ రోడ్లు నిర్మించిన సమయంలో రోడ్లపై పెద్ద పెద్ద మట్టి కుప్పలు జమ చేసి వాటిని పట్టించుకోకుండా అలాగే వదిలేయటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి, గరికపాటి శివప్రసాద్ ,ముజకరి పవన్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలి

– సోమవారం కలెక్టరేట్ నుంచి టెలి కాన్ఫరెన్సో కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 23 ఫిబ్రవరి



ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలని సోమవారం కలెక్టరేట్ నుంచి టెలికాన్ఫరెన్సోకలెక్టర్ అధికారులను అదేషించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఈ నెల 25 వ తేదీ ఉదయం 9 నుంచి మధ్యనశీ 12 గంటల వరకు జరిగే ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలని, ఈ సంవత్సరం ఇంటర్ మొదటి సంవత్సరంలో 6309, రెండవ సంవత్సరంలో 6025 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా 28 కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇంటర్ బోర్డు నుంచి పర్యవేక్షణ జరుగుతుందన్నారు. ఏలాంటి పేపర్ లీకేజీ లేకుండా, విద్యార్థులు కింద కూర్చొని పరీక్షలు రాయకుండా, మాల్ ప్రాక్టీస్కు అవకాశం లేకుండా, పరీక్ష అనంతరం పరీక్ష పేపర్లను పోలీస్ ఎస్కార్ట్ వాహనంతో జాగ్రత్తగా పోస్టల్ డిపార్ట్మెంట్ కు తరలించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల హాల్ టికెట్ల మీద క్యూఆర్ కోడ్ ఉపయోగించుకుని పరీక్షా కేంద్రాల అడ్రస్‌ను సునాయాసంగా తెలుసు కోవచ్చు అన్నారు. పరీక్షా కేంద్రాల్లో ప్రతి హాలులో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, గోడ గడియారం తప్పనిసరిగా ఉండాలన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, మెడికల్ కిట్లు, అత్యవసర మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలనీ సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని తెలిపారు. టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ నగేష్, ఇంటర్ విద్యాధికారి మాధవి, ఇంటర్ పరీక్షల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంచార చేపల విక్రయ వాహనాన్ని అందజేసిన ఎమ్మెల్యే యశస్విని

దేవరుప్పుల ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండలం లోని దుబ్బా తండా గ్రామానికి చెందిన భూక్య వెన్నెలకు సోమవారం పాలకుర్తి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంచార చేపల విక్రయ వాహనాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలు గ్రామీణ మహిళలకు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడతాయన్నారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలను అభివృద్ధి పథంలో నడిపించగలరని ఆమె ధీమా వ్యక్తం చేశారు. విశిష్ట అతిథిగా హాజరైన పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువత, మహిళలు ఉపాధి పొందేందుకు ఇలాంటి పథకాలను అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆమె అన్నారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి నాయక్ వాడి వసంత, పలు శాఖల అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, కొడకండ్ల మండలాల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, ధారావత్ సురేష్ నాయక్, నియోజకవర్గ యూత్



అధ్యక్షుడు ధారావత్ రాజేష్ నాయక్, ప్రజాప్రతినిధులు, మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం 23వ వార్షికోత్సవం ప్రత్యేక పూజలు మహా అన్నదానం



- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి,
- నూతన మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్పర్సన్ దేవరపల్లి మల్లీశ్వరి

కోదాడ : ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక)

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజం లో శాంతి సామరస్యాలు, స్నేహ భావాలు పెంపొందుతాయని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మునిసిపల్ చైర్మన్ కుసుమ వెంకట రత్నం బాబు లు అన్నారు. సోమ వారం కోదాడ పట్టణ పరిధి లోని శ్రీరంగా పురం లో అభయ ఆంజనేయ స్వామి ఆలయం వార్షికోత్సవం లో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ధర్మ రక్షణ కు ఆధ్యాత్మిక



కార్యక్రమాలు దోహద పడుతాయన్నారు. దేవాలయాల అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆలయాల లకు నిధులు మంజూరు చేసి పునర్ వైభవం తెస్తామన్నారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. ఆధ్యాత్మిక కార్య క్రమాలకు సహాయ సహకారాలు అందిస్తాం అన్నారు. అనంతరం అన్న దానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి, వార్డు సభ్యులు, ఆలయ చైర్మన్ వైస్ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులకు రూ.26,000 కనీస వేతనం అమలు చేయాలి







- సిఐటియు ధర్నా

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23, తెలంగాణ పత్రిక

గ్రామ పంచాయతీ కార్మికులకు రూ.26,000 కనీస వేతనం అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పంచాయతీ కార్మికులకు పని భద్రత కల్పిస్తామని, కనీస వేతనం రూ.26,000 అమలు చేస్తామని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఈ అంశాలను పార్టీ మేనిఫెస్టోలో కూడా ప్రకటించిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కొనసాగిస్తోందని విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను కలెక్టర్ నుంచి ముఖ్యమంత్రి వరకు పలుమార్లు తీసుకెళ్లినా ప్రతి సారి హామీలు తప్ప ఆచరణలో చర్యలు కనిపించడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వం, గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం మూడు నాలుగు నెలల పాటు వేతనాలు పెండింగ్‌లో ఉంచడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న కార్మికులకు నెలల తరబడి జీతాలు రాకపోతే వారి కుటుంబాల పరిస్థితి ఏమవుతుందో ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. గ్రామ పంచాయతీల్లో పనిచేసే కార్మికులు అధికంగా అణగారిన వర్గాలకు చెందినవారే కావడంతో ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రూ.26,000 కనీస వేతనం అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, సర్పంచుల వేధింపులు నిలిపి వేయాలని, ఆన్‌లైన్‌లో పనిచేస్తున్న కార్మికుల పేర్లు నమోదు చేయాలని, రెండో పిఆర్సి అమలు చేసి రూ.20 లక్షల ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెకు దిగేందుకు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, సూరం పద్మ, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బూర శ్రీనివాస్, కార్యదర్శి మల్యాల నరసయ్య, సిఐటియు జిల్లా నాయకులు రాజశేఖర్, అరకోల్ మల్లయ్య, లోకన్, శ్రీనివాస్, అంజయ్య, మహేష్, నరసయ్య, వీర్నపల్లి నరసయ్య, టోక్ సీను, చీర్లవంచ రవి, ఎల్లారెడ్డిపేట శీను, మాట్లా, ఏళ్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ కుమ్మెర జాతరలో బహుజనుల పై దాడిచేసి పసికందును చిదిమేసిన అగ్రకుల నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

- వైనాల వీరస్వామి మండల కన్వీనర్ బీసీ హక్కుల సాధన సమితి.

నల్లబెల్లి ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో బహుజనులపై దాడిచేసి తీవ్రంగా హింసించి రెండు నెలల పసికందును చిదిమేసిన అగ్రకుల పెత్తందార్లపై హత్యానేరం నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలనీ వైనాల వీరస్వామి అన్నారు .మండల కేంద్రమైన నల్లబెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వీరాస్వామి మాట్లాడుతూ బహుజన మల్లన్న జాతరలో అగ్రకుల పెత్తందార్ల పెత్తనం ఏమిటన్నారు. లక్షల భక్తులు దర్శించుకొనే బహుజన జాతరలో ప్రతీ భక్తుని దగ్గర వంద రూపాయలు వసూలు చేస్తూ రశీదు ఇవ్వకుండా, దందా చేస్తుంటే పోలీసుల్, ప్రభుత్వం ఏం చేస్తుందన్నారు. డబ్బులు వసూలు చేస్తూ రశీదు అడిగినందుకు కీర్తి అనే మహిళపై ఆమె తల్లి చంద్రకళ పై దాడిచేసి దర్శనం చేయకుండా బయటకు పంపించటమే కాకుండా, ప్రశ్నించిన కీర్తి సోదరుడైన గణేష్ ను కొబ్బరికాయల గదిలో బంధించి మూడు గంటలపాటు కొందరు రెడ్లు సామూహికంగా దెబ్బలు కొడుతుండగా తప్పెందనీ వేడుకొన్నా వదలకుండా కొడుతుంటే తన రెండు నెలల పసికందును శ్రీనివాస్ రెడ్డి కాళ్ళపై వేసినా కనికరించకుండా పసిపాపను కాళ్ళతో తొక్కి తన్ని బయటకు విసిరేయగా ఆ పసిపాప చనిపోయిందనీ బాధితులు చెప్పుతుంటే



అగ్రకుల రాక్షసత్వం ఎంత భయానకంగా ఉందో బహుజనులు ఆలోచించాలన్నారు. వెంటనే కీర్తి కూతురు హంతకులపై హత్యానేరం నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు. లేకపోతే ఎస్సీ ఎస్టీ బీసీలందరం ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు, అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నెలు, రోజుకు సంఘం మండల అధ్యక్షుడు దర్మారపు సాంబయ్య, సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్, సిపిఎం మండల నాయకులు బొడిగె సమ్మయ్య, బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు మాటూరి హారీష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం, వరి పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

-జీవన ఎరువుల వాడకం పై వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన
-మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ




వెల్దుర్తిమండల ప్రతినిధి,ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో సోమవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం, వరి పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జీవన ఎరువుల వాడకం పై వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరించారు. రాబోవు తరాలకు స్వచ్ఛమైన ఆహారం అందించాలంటే భూమిని కాపాడుకోవాలని, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## బాల శ్రీనివాస్ నాయుడు మాతృమూర్తి మృతి పట్ల సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే



మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి23: (తెలంగాణ పత్రిక): -

తాళ్లవీరప్పగూడెం బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ బాల శ్రీనివాస్ నాయుడు మాతృమూర్తి ఇటీవల మరణించిన విషయం తెలిసి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఈరోజు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మరణించిన మాతృమూర్తి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సమయంలో కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, శోకతప్త హృదయంతో ఉన్న వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేతో పాటు స్థానిక పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామాల రూపకల్పనలో వార్డ్ సభ్యుల పాత్ర కీలకం

- పసరగొండ రవి
- నల్లబెల్లి మండల పంచాయతీ అధికారి





నల్లబెల్లి ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండల పరిషత్ కార్యాలయంలో వార్డు సభ్యుల మరియు ఉపసర్పంచుల శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ శిబిరంలో నల్లబెల్లి మండల పంచాయతీ అధికారి పసర గొండ రవి పాల్గొని మాట్లాడుతూ గ్రామాలను ఆదర్శం గా తీర్చుదిద్దుటలో మీ పాత్ర కీలకంగా ఉంటుంది అని తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టము 2018 గురించి సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యుల విధులు బాధ్యతలు తెలియజేశారు. గ్రామపంచాయతీ మీటింగ్స్ మరియు గ్రామ సభల గురించి, గ్రామానికి వచ్చే ఆర్థిక వనరుల గురించి పారిశుధ్యం, పచ్చదనం, వీధి లైట్ల నిర్వహణ, ప్రజా పనుల గురించి గ్రామములో ఉన్న వనరులను ఏవిదంగా ఉపయోగించాలో గ్రామాలను ఏవిదంగా అభివృద్ధి సాధించాలో వివరించారు. ఈ కార్యక్రమం లో సూపర్ డెంట్ అభిధ్ అలీ సుధాకర్ రమేష్ రాజు నరేష్ వివిధ గ్రామాల ఉప సర్పంచులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ముధోల్ లో కురిసిన అకాల వర్షం

- నేలకొరిగిన భారీ వృక్షం
- ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు



ముధోల్: 23ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం సాయంత్రం అకాల వర్షం బీభత్సం సృష్టించింది. దీంతో చేతికి వచ్చిన శనగ పంట కోత దశలో రైతులు బిజీ బిజీగా నిమగ్నమయ్యారు. ఒకేసారి గాలివాన తో కూడిన వర్షం రావడంతో శనిగ పంట కోత చేసే రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కొందరు రైతులు పంట పొలాల్లో శ నగ పంట కల్లాలను వేయడంతో వాన ఒకేసారి రావడంతో ఇబ్బందులు తలెత్తాయి. అదేవిధంగా మండలంలోని పిప్రి గ్రామంలో రోడ్డుపై భారీ వృక్షం నేలకొరకడంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. కురిసిన అకాల వర్షానికి రైతులు,ప్రజలు అతలాకుతలం అయ్యారు. ద

# మానకొండూర్ నూతన సభ్యులకు మొదటి విడత శిక్షణ కార్యక్రమం




కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి 23(తెలంగాణ పత్రిక)

నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు జనరల్ ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా మానకొండూర్ మండలంలోని నూతన సభ్యులకు మొదటి విడత శిక్షణ కార్యక్రమం స్థానిక రైతు వేదికలో ఎంపీవో శ వి.వి. వరలక్ష్మి , ఎంపి సతీష్ రావు ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో అన్నారం, రాఘవాపూర్,లలితపూరు, దేవంపల్లి, కల్లెడ, పోచంపల్లి, లింగాపూర్,శ్రీనివాస్ నగర్, జగ్గయ్యపల్లి, మాన కొండూర్ గ్రామాల వార్డ్ సభ్యులు 94 మంది హాజరయ్యారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలో పేతం, అవగాహన కల్పించి పారదర్శక, జవాబుదారితనం తో పాటు ప్రజల స్వామ్యం కల్పించే ఉద్దేశంతో పాటు కార్య క్రమం నిర్వహింణరు. ఈ సందర్భంగా ఎంపీడియా, ఎంపీడివో మాట్లాడుతూ సభ్యులందరు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలిని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్సగా గంగిపల్లి పంచాయతి, కార్యదర్శి కిరణ్ కుమార్, రంగపేట పంచాయతి కార్యదర్శి బాంతల తిరుపతి, శంకరపట్నం మండలం నుంచి ధర్మారం, కాజాపూర్ పంచాయలు కార్యదర్శులు దాసరి వీరప్రతాప్, సోల్లెటి సంపత్ వ్యవహరించారు. ఈ శిక్షణ కార్యక్రమలు సోమవారం నుండి శుక్రవారం వరకు జరగనుంది.

# గోమాత సేవే మహాపుణ్యం

- శ్రీ గోపాల్ గోశాలలో గోవులకు దాన తినిపించిన సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు



సదాశివపేట, ఫిబ్రవరి 23, (తెలంగాణ పత్రిక)

సోమవారం నాడు సదాశివపేట పట్టణ శివారులోని వెంకటాపురం గ్రామ సమీపంలో ఉన్న శ్రీ గోపాల్ గోశాలను మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు సందర్శించారు. ఈ సందర్భంగా గోవులకు దాన తినిపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గోవులకు దాన వేయడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. గోమాత మూడు కోట్ల దేవతలతో సమానమని, గోమాతను పూజించినట్లయితే మూడు కోట్ల దేవతలకు పూజ చేసినట్లేనని పేర్కొన్నారు. తదుపరి గోశాల నిర్వాహకులతో కలిసి గోవుల ఆరోగ్యం, శుభ్రత తదితర పరిస్థితులను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడారు. గోశాల నిర్వహణ మరింత మెరుగుపడేలా అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సద్దాం, మనీ, లాజర్, దిలీప్, నాని, నితిన్, నవీన్, హర్ష, అంజన్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు





- మతమార్పిడిలను మూఢనమ్మకాలను తీవ్రంగా వ్యతిరేకించిన వ్యక్తి సేవాలాల్ మహారాజ్ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 23:(తెలంగాణ పత్రిక):-

అల్ ఇండియా బంజారా సేవా సంఘం మిర్యాలగూడ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలు, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, గిరిజన నాయకులు కమిటీ సభ్యులు మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయం నుండి మొదలై బంజారా భవన్ వరకు సేవాలాల్ మహారాజ్ స్వామి ఉత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బంజారా భవన్ నందు గిరిజన సంప్రదాయ బద్ధంగా భోగ్ బండార్ నిర్వహించి ప్రత్యేక పూజల అనంతరం మినీ రవీంద్ర భారతి నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ గోర్ బంజారా సమాజానికి నిజమైన దైవం, ఆధ్యాత్మిక మార్గదర్శకుడు సంత్ సేవాలాల్ మహారాజ్ 18వ శతాబ్దంలోనే బంజారాల సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడేందుకు ఆయన ఎనలేని కృషి చేసారన్నారు. కర్ణాటకలో జన్మించిన సేవాలాల్, అహింస, శాకాహారం, ధర్మం, మరియు క్రమశిక్షణను పాటించాలని బోధించారు. మతమార్పిడులను, మూఢనమ్మకాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. సేవాలాల్ మహారాజ్ కేవలం ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదు, ఒక గొప్ప దార్శనికుడు భవిష్యత్తులో వాహనాల వాడకం ఎద్దు లేని బండ్ల నీటి ఎద్దడి గురించి ఆయన ఆనాడే చెప్పారు. అంత ముందు చూపు కలిగిన మహా జ్ఞానీ వారు అని అన్నారు. సేవాలాల్ మహారాజ్ మనకు ఆత్మగౌరవాన్ని ప్రసాదించారు. ఆయన తండాల అభివృద్ధికి, విద్యకు, స్త్రీల గౌరవానికి ఎంతో ప్రాధాన్యతనిచ్చారు అని అన్నారు. సేవాలాల్ మహారాజ్ చూపిన అహింసా మార్గంలో నడుస్తూ, బంజారా సమాజం విద్యావంతంగా, ఆరోగ్యంగా, ఐకమత్యంతో ముందడుగు వేయాలి. ఆయన ఆశయాలను సాధించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా మీ అందరికీ తెలియజేస్తున్నాను అని అన్నారు. నేను గిరిజన జాతికి చెందిన బిడ్డను కాకపోయినా మిర్యాలగూడ గిరిజన సోదర సోదరిమణులు అందరూ నన్ను వారి సొంత కుటుంబ సభ్యుడిలా చూసుకుంటూ నాతో పాటు నడిచి ఈరోజు నన్ను శాసనసభ్యుడిగా మీ ముందు నిలబెట్టారు. వారి ఋణం నేను ఇప్పటికి మరచిపోను వారికి వారి కుటుంబాలకు, నా ఊపిరి ఉన్నంతవరకు అండగా ఉంటానాని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అని అన్నారు. ప్రజా ప్రభుత్వం లో గిరిజనులకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. మన గిరిజన నాయకుడు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో పాటు, కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్మన్ పదవిని కూడా ఇచ్చి గిరిజనులను గౌరవించింది అని అన్నారు. ఈరోజు మీ ఆరాధ్య దైవం మాత్రమే కాదు నాకు కూడా ఆరాధ్య దైవం ఐనటువంటి సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు మీ అందరితో కలిసి జరుపుకుంటునందుకు నేను అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. అనంతరం గిరిజన నాయకులు, కార్యకర్తలతో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గం గిరిజన నాయకులు, గిరిజన ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర 4th పోలీస్ స్పోర్ట్స్-మీట్‌లో జిల్లా పోలీసుల ఉత్తమ ప్రదర్శన

- 19 పతకాలతో (06-గోల్డ్, -06 రజతం,07-కాంస్యం) సత్తా చాటిన జిల్లా పోలీస్ క్రీడాకారులు
- క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23



గత వారం రోజులుగా సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసు క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి మొత్తం 19 పతకాలు (06-బంగారు, 06-రజత, 07-కాంస్య) సాధించి జిల్లాను ముందు వరుసలో నిలిపారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజేతలకు పతకాలు అందజేసిన ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.గెలుపోటములు సహజమని,విజేతలు జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలని,ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించారు. జిల్లాకు పతకాలు తీసుకువచ్చిన క్రీడాకారులందరిని ప్రత్యేకంగా అభినందించారు. టేబుల్ టెన్నిస్ ఓపెన్ సింగిల్స్ విభాగంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ రజత పతకాన్ని సాధించారు. 45 సంవత్సరాల పైన బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ రజత పతకాన్ని సాధించారు. స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఇ.శ్రీనివాస్ నాయక్ బాడ్మింటన్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించారు. పాల్వంచ సిఐ కే.సతీష్ టెన్నిస్ టీం విభాగంలో రజత పతకాన్ని సాధించారు. వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు టెన్నిస్ డబుల్స్ విభాగంలో రజత పతకాన్ని సాదించారు. కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిసున్న బి.రత్నకుమారి నాలుగు పతకాలను సాధించినది.మహిళల బాక్సింగ్ విభాగంలో బంగారు పతకం,ట్రేడిషనల్ యోగా విభాగంలో బంగారు పతకం, జిమ్నాస్టిక్స్ విభాగంలో రజతం,కళాత్మక యోగా విభాగంలో ఒక కాంస్య పతకం సాధించారు. ఏఆర్ విభాగంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ ప్రవీణ్ బ్యాడ్మింటన్ సింగిల్స్ లో బంగారు పతకం,మిక్సడ్ డబుల్స్ విభాగంలో రజత పతకాన్ని సాధించారు. జిల్లా ఏఆర్ విభాగంలో విధులు నిర్వర్తిసున్న మహిళా పోలీసు కానిస్టేబుల్ డి.సుష్మ 100 మీటర్లు,200 మీటర్లు పరుగు పందెం విభాగాలలో బంగారు పతకాలు సాధించారు. చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న బి.రజని ఖోఖో,రిథమిక్ యోగా విభాగాలలో 02 కాంస్య పతకాలు సాధించారు. ఏఆర్ విభాగంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ వి.వంశీ 100 మీటర్లు,200 మీటర్ల పరుగు పందెం విభాగాలలో 02 కాంస్య పతకాలను సాధించారు. అశ్వాపురం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా కానిస్టేబుల్ నాగస్వరూప బ్యాడ్మింటన్ మిక్సడ్ డబుల్స్ విభాగంలో బంగారు పతకం,విమెన్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించారు.

# పసికందు మరణానికి కారణమైన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

- బాధితులకు ప్రభుత్వ పరంగా యాభై లక్షల ఆర్థిక సాయం అందించాలి
- బీసీ కమిషన్ కార్యాలయంలో బీసీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులను కలిసి విజ్ఞప్తి చేసిన లింగంగౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 23:(తెలంగాణ పత్రిక):-



అగ్రకుల దురహంకారంతో బీసీ కుటుంబానికి చెందిన వారిపై అమానుషంగా దాడి చేసి పసికందు మరణానికి కారణమైన వాళ్ళ పై హత్యకేసుతో పాటు నిందితులను అందరినీ వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో బీసీ కమిషన్ కార్యాలయంలో బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ మరియు రాపోలు జయప్రకాష్‌ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ఐదు రోజుల క్రితం టికెట్ లేకుండా కుమ్మెర గ్రామంలోని మల్లన్న గుడిలోకి ప్రవేశించిన కారణంగా చాకలి కులస్తులైన గణేష్ చంద్రకళ మౌనికల పై ఆ గ్రామ సర్పంచ్ తుకారం రెడ్డి మరియు సతీష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డిలు ఇంకా కొంతమంది రాయలేని భాషలో దురాహంకారంతో అతి కిరాతకంగా భయంకరంగా వారిపై దాడి చేసి మరియు రెండు నెలల పసి పాప ప్రాణాలు తీసుకున్న హంతకులను కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా యాభై లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ బిసి యువజన సంఘం కార్యాలయం అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీ మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి ను సన్మానించిన మాజీ జెడ్పిటిసి

కామారెడ్డి ,ఫిబ్రవరి 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించి ప్రమాణ స్వీకారం చేసినందుకు ముదిరాజ్ బిసి ముద్దుబిడ్డకు పదవి ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి కామారెడ్డి సత్య గార్డెన్ లో శాలువాతో ఘనంగా సన్మానించిన దోమకొండ మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్. కార్యక్రమంలో దోమకొండ మండల అధ్యక్షులు అనంతరెడ్డి పట్టణ టౌన్ అధ్యక్షులు సీతారాం మధు, గోపాల్ రెడ్డి నల్లపు శ్రీనివాస్, శంకర్ రెడ్డి నర్సారెడ్డి మద్రి శేఖర్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో ఆర్థిక చేరికకు బిర్లా ఓపస్ పెయింట్స్ 'ప్రాజెక్ట్ సమర్థ్' విజయవంతం

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 23,( తెలంగాణ పత్రిక )

హైదరాబాద్, ఫిబ్రవరి 23: ఆన్-గ్రౌండ్ కార్మికుల ఆర్థిక అవగాహనను పెంపొందించడంతో పాటు సామాజిక భద్రతా పథకాల ప్రాప్యతను సులభతరం చేయడానికి బిర్లా ఓపస్ పెయింట్స్, చేపట్టిన 'ప్రాజెక్ట్ సమర్థ్' కార్యక్రమం హైద్రాబాద్‌లో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం గ్రాసీం ఇండస్ట్రీస్ ద్వారా నిర్వహించబడుతూ, ఆదిత్య బిర్లా గ్రూప్ ఆధ్వర్యంలో అమలు అవుతోంది. ఫిబ్రవరి 18న నిర్వహించిన ఈ ఆర్థిక అవగాహన మరియు నమోదు శిబిరంలో పెయింటర్‌లు, కాంట్రాక్టర్లు సహా 90 మందికి పైగా పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హత, అవసరమైన పత్రాలు, నమోదు విధానం వంటి అంశాలపై వారికి ప్రత్యక్ష మార్గదర్శనం అందించారు. సాధారణంగా క్లిష్టంగా అనిపించే నమోదు ప్రక్రియను సులభతరం చేయడమే ఈ శిబిరం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.

## పథకాల నమోదు ప్రత్యక్ష సహాయం

శిబిరంలో పాల్గొన్న వారికి వివిధ సామాజిక భద్రత, బీమా మరియు సంక్షేమ పథకాల కోసం దశలవారీ నమోదు సౌకర్యం కల్పించారు. ఆన్‌సైట్ సహాయక కౌంటర్లు, శిక్షణ పొందిన ప్రతినిధులు పాల్గొనేవారికి ఫారమ్‌లు పూర్తి చేయడంలో ప్రత్యక్ష సహాయం అందించారు. యోజన కార్డులు డిజిటల్ ట్రాకింగ్ సౌకర్యం కొత్తగా నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక క్యూఆర్ కోడ్‌తో యోజన కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్డుల ద్వారా లబ్ధిదారులు తమకు సంబంధించిన అన్ని పథకాల స్థితిని ఒకే డిజిటల్ డ్యాష్‌బోర్డ్‌లో పరిశీలించుకోవచ్చు. అలాగే కొత్త పథకాల అర్హతను తెలుసుకోవడం, స్వయంగా నమోదు ప్రక్రియ ప్రారంభించడం కూడా వీలవుతుంది.

## పాల్గొనే వారి స్పందన

కాంట్రాక్టర్లు ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రయోజనకరంగా అభివర్ణించారు. ప్రభుత్వ పథకాలపై స్పష్టమైన అవగాహన కలగడమే కాకుండా, బీమా మరియు ఇతర ప్రయోజనాలు పొందడంలో ప్రత్యక్ష మద్దతు లభించడం భద్రతా భావాన్ని పెంచిందని తెలిపారు. సంస్థ అభిప్రాయం బిర్లా ఓపస్ పెయింట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ, పెయింటర్లు మరియు కాంట్రాక్టర్లతో తమ సంబంధం ఉత్పత్తులకే పరిమితం కాకుండా వారి కుటుంబాల ఆర్థిక భద్రత, సామాజిక శ్రేయస్సుకు కూడా విస్తరించిందని తెలిపారు. ముందుగా జైపూర్ జైపూర్ లో విజయవంతమైన



శిబిరం అనంతరం హైదరాబాద్‌లో కూడా సానుకూల స్పందన లభించిందని పేర్కొన్నారు.

## విస్తృత స్థాయిలో నమోదు

సంస్థ కాంటాక్ట్ సెంటర్ మరియు భాగస్వామ్య బృందాల మద్దతుతో దేశవ్యాప్తంగా వేలాది పెయింటర్‌లు, కాంట్రాక్టర్లను సామాజిక భద్రతా వ్యవస్థలో నమోదు చేయడం సాధ్యమైందని వెల్లడించింది.

## దీర్ఘకాలిక లక్ష్యం

ప్రాజెక్ట్ సమర్థ్ వంటి కార్యక్రమాల ద్వారా కార్మికులకు ఆర్థిక భద్రత, పని గౌరవం, సమాచారం ఆధారిత అవకాశాలను అందించడం ద్వారా నిజమైన బ్రాండ్ విశ్వాసాన్ని నిర్మించడమే లక్ష్యమని సంస్థ తెలిపింది.

## సంస్థ గురించి:

2024లో ప్రారంభమైన బిర్లా ఓపస్ పెయింట్స్, అలంకార పెయింటింగ్ పరిష్కారాల్లో విస్తృత ఉత్పత్తి శ్రేణిని అందిస్తోంది. ఇంటీరియర్స్, ఎక్స్‌టీరియర్స్, వాటర్ ప్రూఫింగ్, ఎనామెల్ పెయింట్స్, వుడ్ ఫినిష్‌లు, ఏరోసోల్స్, వాల్‌కవరింగ్స్ వంటి విభాగాల్లో ఉత్పత్తులు అందిస్తూ, దేశవ్యాప్తంగా ఆరు తయారీ యూనిట్లతో మార్కెట్‌లో కీలక స్థానం సంపాదించేందుకు సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. మీకు కావాలంటే దీనిని పూర్తి పేజీ పేపర్ లేఔట్, ఫైర్ హెడ్‌లైన్, లేదా చిన్న బ్రేకింగ్ న్యూస్ వెర్షన్ గా కూడా తయారు చేసి ఇస్తాను.

# జనసేన పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జిగా లింగనవాయి మహేష్ నాయుడు ఎంపిక

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)23/02/26

జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి జనసేన పార్టీ అలంపూర్ నియోజకవర్గ ఇన్చార్జిగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించిన లింగనవాయి మహేష్ నాయుడును నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జిగా ఎంపిక చేస్తూ మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయం నుండి లేఖ జారీ అయింది. ఈ సందర్భంగా ఆయనను అలంపూర్ పట్టణంలోని హరిత హోటల్ లో పార్టీ నాయకులు తుమ్మల రవి కుమార్, బాలు, భాస్కర్, సత్యనాగేష్ లు ఘనంగా సన్మానించారు. అనంతరం మహేష్ నాయుడు మాట్లాడుతూ.. ఈరోజు నా జీవితంలో ఎన్నో రోజుల్లో అతి సంతోషకరమైన రోజు... జనసేన జాతీయ పార్టీ కార్యాలయం నుంచి నాకు పవిత్రమైన బాధ్యతను అప్పగించారు... నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గం జనసేన పార్లమెంట్ ఇంచార్జీగా నన్ను నియమించినందుకు మా అధినేత, జనసేనాని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి శతకోటి కృతజ్ఞతలు. మీరు నమ్మి ఈ బాధ్యత అప్పగించారు. ఈ నమ్మకాన్ని ఎప్పటికీ కాపాడుకుంటాను సార్. రెండవది... తెలంగాణ రాష్ట్ర జనసేన ఇంచార్జీ నేమురి శంకర్ గౌడ్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు... మా తోటి నాయకులందరికీ, జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.. మా పవన్ అన్న అభిమానులారా, జనసేన కార్యకర్తలారా, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్ లోని



ప్రజలారా మీ అందరి ప్రేమ, మద్దతు, ప్రోత్సాహమే నన్ను ఇక్కడికి తీసుకొచ్చింది. మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు ఈ బాధ్యతను నేను ఒక సేవా భావంతో, కులాలకు అతీతంగా, అందరికీ సమాన న్యాయం కోసం నిర్వర్తిస్తానని సవినయంగా తల వంచి తెలియజేస్తున్నాను. నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లోని 7నియోజకవర్గాల ప్రజల సమస్యలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని మనవి...

# యూరియా యాప్ తొలగించి నేరుగా సరిపడా యూరియా రైతులకు అందించలి

**- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రైతుబంధు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 23:(తెలంగాణ పత్రిక):-

యూరియా కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన యాప్ ని తొలగించి రైతులకు నేరుగా సరిపడ యూరియా అందజేయాలని మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రైతుబంధు సమితి నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యాప్ ను తొలగించిని పక్షంలో రైతుల శ్రేయస్సుకోసం ఒక రైతుగా న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. వ్యవసాయానికి యాసంగి సీజన్లో ప్రతి ఎకరాకు మూడు బస్తాల యూరియా తప్పనిసరి అని అన్నారు. యూరియా నమోదు యాప్ దరఖాస్తు చేయు సమయంలో సెకండ్స్‌లో యాప్ తొలగిపోతు ందన్నారు. సుమారు 90% మంది రైతులు స్మార్ట్ ఫోన్ లేని వారు ఉన్నారని అక్షరాస్యత లేని సాంకేతిక పరిజ్ఞానం తెలియని వారు ఉన్నారని ఆయన అన్నారు. యాప్ ద్వారా యూరియా కొనుగోలు కంటే ట్రాన్స్పోర్ట్ చార్జీల ధర ఎక్కువైతుంద



న్నారు. చిన్న రైతులకు కౌలు రైతులకు యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొందన్నారు.

# మన ఇసుక వాహనం యాప్‌లో పోతంగల్ క్వారీ చేర్చాలి

**- ట్రాక్టర్ యజమానులు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత**

పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23.

పోతంగల్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ట్రాక్టర్ యజమానులు పోతంగల్ ఇసుక క్వారీని మన ఇసుక వాహనం ఆన్లైన్ యాప్‌లో పొందు పరచాలని ట్రాక్టర్ యజమానులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ యజమానులు మాట్లాడుతూ సుంకిని హంగార్గ కారేగాం క్వారీలు నుండి ఆ గ్రామాల ట్రాక్టర్ యజమానులు నాలుగైదు రోజుల నుండి ఇసుకను తరలిస్తూ ఉపాధిని పొందుతున్నారని తాసిల్దార్ గంగాధర్ తో తెలిపారు. మన ఇసుక వాహనంలో పోతంగల్ గ్రామం పేరు లేకపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన పోతంగల్ క్యారీ యాప్ లో లేకపోవడంతో ట్రాక్టర్ యజమానులు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసిల్దార్ గంగాధర్ కు మన ఇసుక వాహనం ఆన్ లైన్ యాప్‌లో పొందుపరచాలని వినతి పత్రం అందజేశారు. ట్రాక్టర్ యజమానులు మాట్లాడుతూ... మేము ట్రాక్టర్ నెలవారి రుసుము కట్టవలసి ఉంటుంది పోతంగల్ ట్రాక్టర్ యజమానులకు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. మాకు పోతంగల్ క్వారీ నుండి ఇసుకను ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వ కాంట్రాక్ట్ పనులకు ఇసుక ఎగుమతి చేసుకొనుటకు అనుమతించాల్సిందిగా వినతి పత్రంలో వారు పేర్కొన్నారు.



తహసిల్దార్ కాంబ్లె గంగాధర్ వివరణ...పొతంగల్ కోడిచర్ల క్వారీలను జిల్లా భూగర్భ శాఖ అధికారులతో సర్వే చేయించడం జరిగిందన్నారు.వారు జిల్లా కమిటీ అధికారితో మాట్లాడి కోడిచెర్ల పోతంగల్ క్వారీలను "మన ఇసుక వాహనం యాప్‌లో" అనుమతి పొందుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్ని ట్రాక్టర్ యజమానులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యజమానులు సుదాం నరేందర్ గంగాధర్ రాజు యాదుల్ సుదర్శన్ గ్రామ యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధునితో నా ప్రయాణం నాటక పోస్టర్ని ఆవిష్కరణ

**- మినా కళాశాల చైర్మన్ మహమూద్ అలీ :**



మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 23:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడలోని కళాభారతిలో మార్చి మూడవ తేదీన బుద్ధునితో నా ప్రయాణం నాటకం డాక్టర్ మువ్వా రామారావు డాక్టర్ జాడి రాజు నిర్వహణ లో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు నాటకాన్ని ప్రదర్శించడం జరుగుతుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు సోమవారం మినా కళాశాల చైర్మన్ మహమ్మద్ అలీ పోస్టర్ ఆవిష్కరించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ తన చివరి దశలో బుద్ధుని సిద్ధాంతాలకు ఆకర్షితుడై బౌద్ధిజాన్ని స్వీకరించడం జరిగిందని బుద్ధునితో తనకున్న అనుభవాన్ని వివరించడమే ఈ నాటక ఉద్దేశమని అన్నారు. కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్, తాళ్లపల్లి రవి, కందుకూరి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మకు హాజరైన కుంజా సూర్య



మంగపేట,ఫిబ్రవరి23(తెలంగాణ పత్రిక)

మండలంలో చేరుపెల్లి (కొత్తపేట)గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ చిన్నాన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తినేని వసంతరావు (సత్యనారాయణ) అనారోగ్య కారణం వల్లనా ప్రయివేట్ ఆసుపత్రిలో మృతి చెందాగా సోమవారం దశదిన కర్మకు తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క తనయుడు కాంగ్రెస్ పార్టీ యువ నేత కుంజా సూర్య హాజరై ముత్తినేని వసంతరావు(సత్యనారాయణ)చిత్ర పటానికి పూల దండ వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రగాఢ సంతాపం తెలియజేసి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని యువ నాయకుడు కుంజా సూర్య భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో మైల జయరాంరెడ్డి వసంత శ్రీనివాస్ యాదవ్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, అయ్యోరి యాణయ్య, బరపాటి నరసింహారావు, పూజారి భాస్కర్, బండ జగన్మోహన్ రెడ్డి, పూజారి సురేందర్, మురుకుట్ల నరేందర్, చిలకమర్రి శ్రీనివాస్, చాద మల్లయ్య, బసరికాని నాగార్జున, పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం త్వరగా అందజేయండి ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 23



ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హైదరాబాద్ సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) విభాగాన్ని సందర్శించారు తమ నియోజక వర్గమైన అశ్వారావుపేట పరిధిలోని ఐదు మండలాలకు చెందిన అనారోగ్య బాధితులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బిల్లులను ఆర్థిక సహాయం కోసం సంబంధిత అధికారులకు అందజేశారు. మొత్తం 270 మందికి సంబంధించిన బిల్లులను అందజేసి బాధిత కుటుంబాలకు త్వరితగతిన ఆర్థిక సహాయం మంజూరు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు పేద మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేయటమే కాకుండా ఎల్వోసి రూపంలో అత్యవసర సమయంలో ఖరీదైన సర్జరీలు కూడ ఉచితంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు.

# మద్యం మత్తులో న్యూసెన్స్.. మూడు రోజుల జైలు శిక్ష

నంగునూరు, ఫిబ్రవరి 23(తెలంగాణ పత్రిక):




అక్కెనపల్లిలో మద్యం మత్తులో తన తండ్రిని తిట్టి, కొట్టడమే కాక పబ్లిక్ లో న్యూసెన్స్ చేసిన దోనే ప్రవీణ్ కు మూడు రోజుల జైలు శిక్ష పడింది. ఈ నెల 12 వ తేదీన అక్కెనపల్లి గ్రామానికి చెందిన దోనె ప్రవీణ్ మద్యం మత్తులో తన తండ్రి నర్సయ్యను తిట్టి కొట్టడమే కాక పబ్లిక్ లో న్యూసెన్సు చేశాడని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. దోనే ప్రవీణ్ పైన పబ్లిక్ న్యూసెన్స్ ఈ పెట్టీ కేసు నమోదు చేసి సోమవారం కోర్టులో హాజరు పరిచినట్లు రాజగోపాలపేట ఎస్సై వివేక్ తెలిపారు. విచారించిన న్యాయమూర్తి ధోని ప్రవీణ్ కు మూడు రోజుల జైలు శిక్ష విధించారని చెప్పారు.

## పదవి బాధ్యతలు చేపట్టిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి శ్రీనివాస్



కామారెడ్డి , ఫిబ్రవరి 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మునిసిపల్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఇప్ప ఉమారాణి శ్రీనివాస్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ శెట్కార్ ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, అడిషనల్ కలెక్టర్ మధు మోహన్ , కమీషనర్, కౌన్సిలర్లు, నాయకులు, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## ఉప్పల్ జోన్‌లో ఉప్పల్ జోనల్ కమిషనర్ జిహెచ్ఎంసి సమీక్ష సమావేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక

జోనల్ కమిషనర్, ఉప్పల్ జోన్ ఎం ఎం సి ,ఉప్పల్ జోన్‌లోని అన్ని డిప్యూటీ కమిషనర్లు (డీసీ లు), అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు ( ఏఎంసి లు), టాక్స్ ఇన్‌స్పెక్టర్లు (టీ ఐ లు) బిల్ కలెక్టర్లు (బీసీ లు)తో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో, జోనల్ కమిషనర్ ఈ క్రింది ఆదేశాలను జారీ చేశారు. ఆస్తి పన్ను (పీటీ) ప్రభావవంతమైన వసూలును సులభతరం చేయ డానికి అన్ని టీ ఐ లు/బీసీ లు వారి సంబంధిత అధికార పరిధిలోని కాలనీ సంక్షేమ సంఘాలతో సంభాషించాలి. ప్రతి ఏఎంసి , టీ ఐ , బీసీ ప్రతిరోజూ కనీసం 25 ఆస్తులను సందర్శించాలి.వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓ టీ ఎస్ ) పథకం గురించి పౌరులలో విస్తృత అవగాహన కల్పించాలి, అర్హులైన ఆస్తి యజమానులు ఈ పథకాన్ని ఉపయోగించుకునేలా పెండింగ్ బకాయిలను చెల్లించేలా ప్రోత్సహించాలి.

## ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- 25 మంది సర్వేయర్లకు లైసెన్స్ పత్రాల పంపిణీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23, తెలంగాణ పత్రిక

లైసెన్సుడు సర్వేయర్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో సోమవారం 25 మంది సర్వేయర్లకు లైసెన్స్ పత్రాలు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకొని, పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన జిల్లాకు చెందిన 66 మంది సర్వేయర్లకు లైసెన్సులు గతంలో అందజేసిందని గుర్తు చేశారు. గత ఏడాది జిల్లాకు చెందిన సివిల్ విభాగంలో ఉత్తీర్ణత సాధించిన వారికి 50 రోజుల పాటు శిక్షణ ప్రభుత్వం అందించిందని, వారిలో శిక్షణ పూర్తి చేసుకొని పరీక్షలో పాస్ అయిన 25 మందికి లైసెన్స్ పత్రాలను అందించామని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.లైసెన్స్ పొందిన వారు అందరూ వారికి కేటాయించిన మండలాల్లో అందుబాటులో ఉండాలని, ఉత్తమ సేవలు అందించాలని సూచించారు.కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్, నటరాజ్ సిబ్బంది ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ ఆకస్మిక తనిఖీ

- చిన్నారుల ఆరోగ్యం, పరిశుభ్రత గర్భిణీలు, బాలింతలకు అందే సేవలపై సమీక్ష.
- ఆహార నాణ్యతపై మెనూ అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.
- మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఆదేశాలు.
- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

హుజురాబాద్ ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వంట విధానం, పరిశుభ్రత, పోషకాహార పట్టిక అమలు విధానం తదితర అంశాలను స్వయంగా పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించిన చైర్మన్ వారి ఆరోగ్య స్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వస్తున్న పసిపిల్లలకు సమయానికి, నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం సరైన మోతాదులో, పరిశుభ్ర వాతావరణంలో వండి అందించాలని, పిల్లల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్ మరియు ఆయమ్మలతో సమావేశమై చిన్నారుల బరువు, ఎత్తు కొలతలు, ఆరోగ్య రికార్డులు సక్రమంగా నమోదు చేస్తున్నారా అనే విషయాన్ని తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందించే పోషకాహారం కూడా నాణ్యతతో ఉండాలని, కేంద్రానికి వచ్చే ప్రతి లబ్ధిదారునికి పూర్తి స్థాయిలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీ భవనం పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, శౌచాలయాల నిర్వహణ, వంటగది పరిస్థితి తదితర అంశాలను పరిశీలించి అవసరమైన మరమ్మతులు ఉంటే వెంటనే నివేదించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు ఆరోగ్యవంతంగా ఉండాలంటే బాల్యంలోనే సరైన పోషకాహారం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ చుంచు రమ చింతల శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ తదితర ప్రజాప్రతి నిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. పిల్లల ఆరోగ్యం, పోషణ, శ్రేయస్సు పట్ల మున్సిపల్ యంత్రాంగం కట్టుబడి ఉందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తామని చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ స్పష్టం చేశారు.

# గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్ల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్

ఏటూరునాగారం, ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:





గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్లకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గోదావరి నది తీరం గల జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో గోదావరి పుష్కర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ రాష్ట్రంలో గోదావరి నది తీరంలో జరగనున్న పుష్కరాల సంబంధిత ఏర్పాట్లపై పూర్తి స్థాయిలో నివేదికలు తయారు చేసి సమర్పించాలని తెలిపారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు, వైద్య శిబిరాల ఏర్పాటు, గజ ఈతగాళ్ల ఏర్పాటు, బందోబస్తు ఇతర పూర్తి స్థాయి సదుపాయాలు కల్పించే దిశగా ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో గోదావరి పుష్కరాలు నిర్వహించడానికి చేయవలసిన ఏర్పాట్లను, సంబంధించిన అంశాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గోదావరి పుష్కరాలు ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో మొత్తం నాలుగు పుష్కర ఘాట్లలను మంగపేట, ముళ్ళ కట్ట, రామన్నగూడెం, అంకన్నగూడెం పుష్కర ఘాట్ లను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని,ప్రతి పుష్కర ఘాట్ వద్ద భక్తులకు త్రాగునీరు మరుగుదొడ్లు పార్కింగ్ విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- 16 కేంద్రాల్లో పరీక్షలు
- హాజరుకానున్న 8,106 మంది ఫస్ట్, సెకండియర్ విద్యార్థులు
- సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23, తెలంగాణ పత్రిక



ఈ నెల 25 వ తేదీ నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పకడ్బందీగా చేశారు. జిల్లాలోని 16 పరీక్షా కేంద్రాల్లో సర్వం సిద్ధం చేశారు. పరీక్ష సమయానికంటే విద్యార్థులు గంట ముందే చేరుకోవాలి. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం. ఈ ఏడాది పరీక్ష కేంద్రాల్లోకి నిమిషం ఆలస్యమైన అనుమతించకపోవడం నిబంధనను ప్రభుత్వం ఎత్తివేసింది. నిర్ణీత సమయం 09.00 గంటల తరువాత ఐదు నిముషాల లోపు చేరుకోవాలి.

**ఉదయం 9 గంటల నుంచి..**

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4046, సెకండ్ ఇయర్ విద్యార్థులు 4060 పరీక్షకు హాజరు కానున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల (మార్చి 16వ తేదీ) దాకా నిర్వహించనున్నారు. పరీక్షలు ఉదయం 9 గంటలకు మొదలై మధ్యాహ్నం 12 గంటల వరకు చేపట్టనున్నారు. జిల్లాలో మొత్తం 16 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.గవర్నమెంట్ జూనియర్ కాలేజీ బాయ్స్ సిరిసిల్ల, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గర్ల్స్ సిరిసిల్ల, సహస్ర జూనియర్ కాలేజీ సిరిసిల్ల, సాయిశ్రీ జూనియర్ కాలేజీ సిరిసిల్ల, టీజీఎస్ డబ్ల్యూఆర్జేసీ బద్దెనపల్లి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ బాయ్స్ వేములవాడ, వివేకానంద జూనియర్ కాలేజీ వేములవాడ, సుమిత్ర శ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజీ వేములవాడ, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ కోనరావుపేట, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఇల్లంతకుంట, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ చందుర్తి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ రుద్రంగి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గంభీరావుపేట్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ముస్తాబాద్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఎల్లారెడ్డిపేట్, రాచర్ల జూనియర్ కాలేజీ గొల్లపల్లిలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేశారు. మూడు సెట్ల ప్రశ్నాపత్రాలు పోలీస్ స్టేషన్లకు చేర వేశారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 8333916289 అందుబాటులో ఉంటుంది.

**144 సెక్షన్ అమలు..**

ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు. హాల్ టికెట్లు TGBIE వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలి. విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్లు వెంట తీసుకురావాలని తెలిపారు.

**పర్యవేక్షణకు బృందాలు..**

పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించారు. 350 నుంచి 400 మంది ఇన్విజిలెటర్లను నియమించారు.

**ప్రశాంతంగా పరీక్షలు రాయాలి**

పరీక్షలు రాసే విద్యార్థులు కేంద్రాలకు గంట ముందే అనుమతిస్తారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశాం. విద్యార్థులు ఒత్తిడిలోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి.

# జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో 2026 డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ





- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 తెలంగాణ ప త్రిక :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రూపొందించిన 2026 సంవత్సరానికి సంబంధించిన డైరీ మరియు క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం కలెక్టర్ చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా వైద్య శాఖ అధికారి ఆధ్వర్యంలో సీపీఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించేందుకు సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండడం ఎంత ముఖ్యమో వివరించారు. అదేవిధంగా, ఉద్యోగులు ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో ఎస్బిఐ ద్వారా లభించే బెనిఫిట్స్ గురించి ఎల్డీఎం సమగ్రంగా వివరించారు. సంబంధిత ఆర్థిక సదుపాయాలు, బీమా ప్రయోజనాలు మరియు ఇతర సహాయక పథకాలపై సమగ్రం గా వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 2026 డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ టీజీఓలు రూపొందించిన ఈ డైరీ ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యోగులకు అవసరమైన ముఖ్యమైన జి.ఓలు, జిల్లా స్థాయి అధికారుల సంప్రదింపుల వివరాలు వంటి సమాచారాన్ని డైరిలోసమగ్రంగాపొందుపరచడం అభినందనీయమని అన్నారు. ఉద్యోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర సమాచారం అందుబాటులో ఉంచినందుకు సంఘసభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, టిజిఓ జిల్లా అధ్యక్షులు విజయలక్ష్మి, కార్యదర్శి సునీల్ కుమార్, సహ అధ్యక్షులు మహమ్మద్ సంధాని, కోశాధికారి అజహర్ షరీఫ్, వైస్ ప్రెసిడెంట్స్ శ్రీనివాస్, సంతోష్ కుమార్,మల్లీశ్వరి,మధుసూదన్, శ్రీనివాస్,డాక్టర్ వెంకన్న, సమ్మయ్య, జాయింట్ సెక్రటరీలు రామచందర్, ఫణిభూషణ్, స్వాతి, బాపూరావు, రాధికారెడ్డి, సురేందర్, పబ్లిసిటీ సిటీ సెక్రటరీ గోపాలకృష్ణ మూర్తి, కల్చరల్ సెక్రటరీ ఎం. రాజేందర్, స్పోర్ట్స్ సెక్రటరీ భరత్ ఆనంద్, ఈసీ మెంబర్లు ఇందిర, మల్లయ్య, జీవన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 2007గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై ఉన్నత స్థాయి సమీక్ష

- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక:



2027 గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఉన్నత స్థాయి సమీక్ష జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం. రాబోయే గోదావరి పుష్కరాలు 2027 నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన సమగ్ర ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ హైదరాబాద్ నుండి సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులకు ఆదేశించారు. ఘాట్‌ల అభివృద్ధి, మౌలిక వసతుల బలోపేతం వి.ఐ.పి ఘాట్‌లు, పుష్కర ఘాట్‌ల అభివృద్ధి తాత్కాలిక స్నాన ఘాట్‌ల ఏర్పాటు, తాగునీటి సదుపాయాలు పారిశుద్ధ్య నిర్వహణ వైద్య శిబిరాల ఏర్పాటు జిల్లా వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి, నిర్దిష్ట గడువుల్లో పనులు పూర్తి చేయాలని సూచించారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పుష్కరాలకు లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు కాళేశ్వరం వస్తారని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు సమగ్ర ప్రణాళికలు, పార్కింగ్ స్థలాల గుర్తింపు, సీసీ కెమెరాల ఏర్పాటు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. దేవాలయాల దర్శన వ్యవస్థ, క్యూలైన్ నిర్వహణ, ప్రత్యేక పూజలు వంటి అంశాలను ముందస్తుగా ప్రణాళికలో చేర్చాలని సూచించారు. భక్తులకు అవసరమైన సమాచారం ప్రచార కార్యక్రమాల ద్వారా అందుబాటులో ఉంచాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతలో భాగంగా ప్లాస్టిక్ నిషేధం, ఘాట్‌ల వద్ద పరిశుభ్రత, పర్యావరణ హిత చర్యలు అమలు చేయాలని సూచించారు. ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టనున్న ఏర్పాట్లు వివరాలను వివరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ప్రణాళికలు తయారు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్, వైద్య, సమాచార, మిషన్ భగీరథ, దేవాదాయ, పంచాయతి రాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ పై ఉక్కుపాదం 20 రోజుల్లో 364 కేసులు

- అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక డ్రైవ్
- డ్రైవింగ్ లైసెన్సుల స్వాధీనం.. రద్దు
- డీఎస్పీ నాగేంద్రచారి హెచ్చరిక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతి రోజు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోందన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన తనిఖీల్లో డీఎస్పీ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడ గడిచిన 20 రోజులలో సబ్ డివిజన్ పరిధిలో మొత్తం 364 మంది పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమయ్యే వారి పై కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టుబడిన వారి డ్రైవింగ్ లైసెన్సులను స్వాధీనం చేసుకొని రద్దు కోసం సంబంధిత రవాణా శాఖ అధికారులకు పంపిస్తున్నామని చెప్పారు. జిల్లావ్యాప్తంగా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతోపాటు, మద్యం సేవించి పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ శ్రీకాంత్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పిఆర్ డిఈ చారి ఏఈ మహేష్‌ల పై చర్య తీసుకోవాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సర్పంచ్ చింత రవి

దేవరుప్పుల, ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక):



పంచాయతీ రాజ్ డి ఈ చారి, ఏఈ మహేష్ లపై చర్య తీసుకోవాలని కామారెడ్డి గూడెం సర్పంచ్ చింత రవి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం గ్రామపంచాయితీ కి సంబంధించిన ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ కు సంబంధిన ఫార్మేషన్ మెటల్ రోడ్డులతో పాటు ఇతర ఉపాధి హామీ పనులకు సంబంధించిన పనులను సర్పంచ్ చేయించాలని చట్టప్రకారం ఉన్నప్పటికీ ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఈజీఎస్ అధికారులకు కూడా సమాచారం ఇవ్వకుండా పంచాయతీ రాజ్ శాఖ పాలకుర్తి డి ఈ ఈ చారి, దేవరుప్పుల మండల ఏ ఈ మహేష్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. వారి వ్యక్తిగత కమిషన్లకు ఆశపడి ప్రైవేటు వ్యక్తులకు పనులను అప్పగిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ కు ఫిర్యాదు చేసినట్టు ఆయన వెల్లడించారు. ఇట్టి విషయంలో సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన శాలువాతో ఘనంగా సన్మానం

- జాతీయ యువజన అవార్డు గ్రహీత వేణుగోపాల్
- జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి భువన సుందర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక:

నూతనంగా భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన బుర్ర కొమురయ్య గౌడ్‌ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ యువజన అవార్డు గ్రహీత వేణుగోపాల్, జిల్లాకాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్, స్థానికులు వెంకటస్వామి,లింగారావు తదితరులు కలిసి తెలియ చేసినట్లు. ఒక ప్రకటనలో తెలియజేశారు.

## రాజకీయ లబ్ధి కోసమే తెర పైకి కళాశాల ఆస్తుల నాటకం

- వాస్తవాలను నిగ్గు తేల్చాలని కలెక్టర్‌ను కోరాను
- కామారెడ్డి ఎమ్మెల్యే కె వెంకట రమణారెడ్డి

కామారెడ్డి, ఫిబ్రవరి 23,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాజకీయ లబ్ధి కోసమే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తుల అంశాన్ని తెరపైకి తెచ్చారని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. కలెక్టరేట్లో సోమవారం ఆయన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ రెవెన్యూ అధికారుల ను కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల విషయంలో నిజాలు బయట పెట్టాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడారు. డిగ్రీ కళాశాల ఆస్తుల విషయంలో తాను, తన తండ్రి ఏ తప్పు చేయలేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత తనపై ఉందని ఎమ్మెల్యే కేవీఆర్అన్నారు. నిజాయితీగా ఉన్నవాళ్లకు భయం ఉండదని పేర్కొన్నారు.

## చండ్రుగొండలో గ్రంథాలయం ఏర్పాటు దిశగా చర్యలు స్థల సేకరణకు అధికారులుకు వినతి

అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 23, తెలంగాణ పత్రిక.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని చండ్రుగొండ మండలంలో ప్రజలకు విద్యా సౌకర్యాలు మెరుగుపర్చే లక్ష్యంతో గ్రామ గ్రంథాలయం ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చారు. గ్రంథాలయం నిర్మాణం కోసం స్థల సేకరణ చేపట్టాలని కోరుతూ చండ్రుగొండ గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి స్థానిక ఎమ్మార్వోను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ యువత, విద్యార్థులు మరియు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు గ్రంథాలయం ఎంతో ఉపయోగ పడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు కేశ బోయిన నరసింహారావు, ఉప సర్పంచ్ అంతటి రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్నం శెట్టి మహేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అన్వర్ హుస్సేన్, మండల నాయకులు పారుపల్లి భాస్కరరావు, కడియాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయం ఏర్పాటుతో గ్రామంలో విద్యా వాతావరణం మెరుగుపడి విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, అధ్యయన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులు త్వరితగతిన స్థలం గుర్తించి చర్యలు చేపట్టాలని వారు కోరారు.

## ' పాఠశాల 61వ వార్షికోత్సవ లోగో ఆవిష్కరణ'

సదాశివనగర్, ఫిబ్రవరి23(తెలంగాణ పత్రిక)




సదాశివనగర్ మండలం కల్వరాల్ గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, ఉన్నత పాఠశాల 61వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భం గా, దాని చారిత్రక ప్రస్థానం, సాధించిన విజయాలు మరియు భవిష్యత్తు లక్ష్యాలను ప్రతిబింబించేలా రూపొందించిన ప్రత్యేక లోగోను ప్రధాన ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, సుజాత ఆవిష్కరించారు.ఈ లోగో పాఠశాల పాత,కొత్త విద్యార్థుల కు, ఉపాధ్యాయులకు ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు.ఇది విద్య,క్రమశిక్షణ మరియు సాంస్కృతిక విలువల కలయికను సూచిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ క్యామ నరేందర్,ఉప సర్పంచ్ కుంట గంగారెడ్డి,విడిసి అధ్యక్షులు రాజిరెడ్డి,కోశాధికారి రాజులు,కుంట రాజిరెడ్డి,ఆపాక్ చైర్మన్ సలీమా,వార్డ్ సభ్యులు కుంట బాల్ రెడ్డి, రాజశేఖర్,అశోక్,రాజు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



## మల్లయోధుల ప్రతిభతో అలరించిన కుస్తీ పోటీలు



జుక్కల్ ఆర్సీ / తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23

నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామ శివారులోని బీడీల మైసమ్మ ఆలయం ప్రాంగణంలో కుస్తీ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల కు మహారాష్ట్ర, కర్ణాటక, రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి మల్లయోధులు విచ్చేసి తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలు ఉత్కంఠభరితం గా సాగి ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో దుర్గారెడ్డి, దుర్గయ్య, శ్రీకాంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు భారీగా హాజరై పోటీలను వీక్షించి క్రీడాకారులను ప్రోత్సహించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న సాంబయ్య కి కనక మామిడి నరేందర్ గౌడ్ ఆర్థిక సాయం



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,ఫిబ్రవరి 23, ( తెలంగాణ పత్రిక )

శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ కు చెందిన సాంబయ్య ఆరోగ్యం బాగా లేక కూకట్ పల్లి రామ్ దేవ్ రావు హాస్పిటల్‌లో ఉన్నాడని తెలుసుకొని కనక మామిడి నరేందర్ పరామర్శించారు అనంతరం డాక్టర్‌తో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం సుహృత్ ట్రస్ట్ ద్వారా 20000/- రూపాయల చెక్ ను ఇచ్చారు. ఈ సందర్భంగా కనకమామిడి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ సాంబయ్య కుటుంబానికి ఇంకా ఏమైనా అవసరం ఉన్న ఆదుకుంటామని, నేనున్నానని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. సాంబయ్య కుటుంబ సభ్యులు నరేందర్ గౌడ్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు..

## ఎలక్ట్రిక్ కారు షోరూం ప్రారంభించిన షబ్బీర్




కామారెడ్డి , ఫిబ్రవరి 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిలోని నెక్స షోరూంలో మారుతీ కంపెనీ మొట్టమొదటి ఎలక్ట్రిక్ కార్ కారును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు షోరూమ్ ప్రతినిధులు పాల్గొన్నారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి

కామారెడ్డి,ఫిబ్రవరి 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన కంది బాలమణి విజయలక్ష్మి భూపాల్ రెడ్డిల కుమారుడు సాయి రెడ్డి -గౌతమి ల వివాహ విందుకు రెడ్డి ఫంక్షన్ హాల్ లో హాజరై నూతన వధువులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మాజీ కో-ఆపరేటర్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ గోపాల్ రెడ్డి, ఆబ్రబోయిన స్వామి కే శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏడూళ్ల బయ్యారం జెడ్పీ హైస్కూల్‌లో నేడు మెగా వైద్య శిబిరం.




పినపాక, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 23.

మౌరిటెక్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేడు ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధి లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ నాగయ్య తెలిపారు. ఈ శిబిరంలో వివిధ విభాగాల నిపుణ వైద్యులు పాల్గొని సాధారణ ఆరోగ్య పరీక్షలు, నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచిత వైద్య సలహాలు, మందులు అందజేస్తారని చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ నాగయ్య పిలుపునిచ్చారు. వైద్య శిబిరం ఉదయం నుంచి ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగుతుందని, పాల్గొనే వారు ముందుగానే హాజరై వివరాలు నమోదు చేసుకోవాలని వారు సూచించారు.

# పసిపాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

- రజక కుటుంబం పై దాడి హేయమైన చర్య...
- బీసీ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ...

హుజురాబాద్ ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక)



రజక కుటుంబం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జమ్మికుంటలో రజక సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన తెలపడంతోపాటు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర మల్లన్న జాతరలో రజక కుటుంబంపై అమానుషంగా దాడి చేసి, రెండు నెలల పసికందు మృతికి కారణమైన అగ్రకుల అహంకారులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రజక సంఘం నాయకులు రవీందర్ డిమాండ్ చేశారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద రజక సంఘ నాయకులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.

**అమానుష దాడిని ఖండించారు.**

ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ, మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకోవడం సభ్య సమాజం తలదించుకోవాల్సిన విషయమని మండిపడ్డారు. కులం పేరుతో దూషిస్తూ, ఆలయంలోకి ప్రవేశం లేకుండా అడ్డుకోవడమే కాకుండా, ఎదురు తిరిగినందుకు కుటుంబ సభ్యులపై విచక్షణారహితంగా దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ దాడిలోనే రెండు నెలల పసికందు మరణించడం అత్యంత విషాదకరమని, దీనికి బాధ్యులైన వారిపై హత్య కేసు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.బాధిత కుటుంబం ఫిర్యాదు చేయడానికి వెళ్తే, కనీసం కేసు నమోదు చేయకుండా వారిని వేధించిన పోలీసుల తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించి, నిందితులకు కొమ్ముకాసిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు మరియు నిందితులు జైలుకు వెళ్లే వరకు రజక సమాజం పోరాటాన్ని ఆపదని ఆయన హెచ్చరించారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా యావత్తు రజక లోకం ఏకమై బాధిత కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొలిపాక సారయ్య, నాయకులు వరగంటి సదానందం వాసాల రామస్వామి, బుడిగే శ్రీకాంత్ కోడిగూటి మొగిలి, తిరుపతి ,శ్రీను శంకర్ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై ఐడిఓసిలో సమావేశం

- డీఈఓ యం రాజేందర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 తెలంగాణ పత్రిక:




జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఐడిఓసి కార్యాలయంలో డీఈఓ రాజేందర్ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, సి సెంటర్ల కస్టోడియన్లు, రూట్ అది కారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 3,544 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. 20 కేంద్రాల్లో పరీక్షలు పకడ్బందీ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. విధులు నిర్వహించే సిబ్బంది పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు అనుమతి లేదని తెలిపారు. మార్చి 14వ తేది నుండి ప్రారంభం కానున్న పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో మొత్తం 3,544 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. అందులో బాలురు 1,701 మంది, బాలికలు 1,843 మంది ఉన్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 20 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటె ండెంట్‌ను నియమించగా, మొత్తం 20 మంది చీఫ్ సూపరింటెండెంట్లు విధులు నిర్వర్తించనున్నారని అన్నారు. అలాగే 20 మంది డిపార్ట్ మెంటల్ అధికారులతో పాటు అదనంగా ప్రశ్నపత్రాల భద్రత కోసం 3 'సి' సెంటర్ కస్టోడియన్లు నియమించినట్లు వివరించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకం గా, ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని డీఈఓ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, సీసీ కెమెరాలు, భద్రతా ఏర్పాట్లు, మెడికల్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని డీఈఓ రాజేందర్ పిలుపునిచ్చారు. అంతకు ముందు పరీక్షల సహాయకులు కుసుమ కృష్ణ మోహన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగహన కల్పించారు.ఈ సమావేశంలో పరీక్షల నియంత్రణ అధికారి రమేష్, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదిక నందు వార్డు సభ్యులకు శిక్షణ సమావేశం

పినపాక, తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 23.



గ్రామాల అభివృద్ధి, పారదర్శక పరిపాలన లక్ష్యంగా గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ప్రత్యేక శిక్షణ సమావేశం నిర్వహించారు. సోమవారం పినపాక మండలంలోని రైతు వేదిక భవనంలో, పినపాక ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలు, గ్రామసభల నిర్వహణ, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, పన్నుల వసూళ్లు వంటి అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించారు.గ్రామాల్లో ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధి పనుల్లో పారదర్శకత, బాధ్యతాయుతమైన వ్యవహారం అవసరమని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ లు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాప్రజావాణి కి 83 దరఖాస్తులు

- కామారెడ్డిజిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ,ఫిబ్రవరి 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో 83 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన భూ సమస్యలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు కొరకు , ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల పేమెంట్ రాలేదని, పంచాయితీ, తదితర వాటి దరఖాస్తులను స్వీకరించి అర్జీదారు ని సమస్యను క్లుప్తంగా పరిశీలించి, పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ గ్రీవెన్స్ లో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, సీఈఓ చందర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టి.ఆర్.నగర్‌లో విషాదం చోటుచేసుకుంది

- యువజన కాంగ్రెస్ నాయకుడు అనుదీప్ రోడ్డు ప్రమాదంలో మృతి



జగిత్యాల పట్టణం, ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల టి.ఆర్.నగర్‌లో విషాదం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీ నాయకుడు జెల్ల రవి కుమారుడు, యువజన కాంగ్రెస్ నాయకుడు అనుదీప్ రోడ్డు ప్రమాదం లో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అనుదీప్ పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ ఘటనతో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు మరియు ప్రాంతీయ ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారు. అనుదీప్ యువజన కాంగ్రెస్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీకి సేవలు అందిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఆయన అకాల మరణం పార్టీకి, కుటుంబానికి తీరని లోటుగా మారిందని సంతాపం వ్యక్తం చేశారు.